

# రామగుండం ఆర్ఎఫ్‌సీఎల్‌కు గ్యాస్

## పైప్‌లైన్ లీకేజీతో యూరియా ఉత్పత్తి బంద్

## పది రోజుల వరకు ఉత్పత్తి నిలిచే అవకాశం

## రైతులకు కొరత రాకుండా కేంద్రం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి

## ఇతర రాష్ట్రాలకూ ప్రభావం..

## పీసీబీ ఆదేశాలతో మరింత ఉత్కంఠ

2లో

**గోదావరిఖని,ప్రభాతవార్త:**

రామగుండం ఎరువుల కర్మాగారం (ఆర్ఎఫ్‌సీఎల్) లో గ్యాస్ పైప్‌లైన్ లీకేజీ కలకలం రేపుతోంది. లీకేజీ కారణంగా యూరియా ఉత్పత్తిని పూర్తిగా నిలిపివేశారు. లోపాన్ని గుర్తించి మరమ్మతులు చేపట్టినా.. కర్మాగారం తిరిగి సాధారణ స్థాయిలో ఉత్పత్తి ప్రారంభించడానికి సుమారు పది రోజుల సమయం పట్టే అవకాశముందని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. కీలక వ్యవసాయ సీజన్‌లో ఉత్పత్తి నిలిచిపోవడంతో తెలంగాణలో యూరియా సరఫరాపై ప్రభావం పడే పరిస్థితి నెలకొంది.


# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 23, ఆగస్టు 2026 — 16 పేజీలు




# బాధితులకు త్వరితగతిన న్యాయం అందడమే లక్ష్యం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: నేరం జరిగిన తర్వాత బాధితుడికి న్యాయం అందే వరకు పోలీసు వ్యవస్థ బాధ్యత ముగిసినట్లు కాదని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం స్పష్టం చేశారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసు యంత్రాంగం ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని ఆయన ఆదేశించారు. కేసుల దర్యాప్తులోనే కాకుండా కోర్టు విచారణ దశలోనూ అధికారులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న కోర్టు డ్యూటీ అధికారులతో శనివారం పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు, సమన్లు, వారెంట్ల అమలు, ట్రయల్ కేసుల పురోగతి, ఈపెట్టీ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు తదితర అంశాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి కేసు పురోగతిపై సంబంధిత అధికారులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, కోర్టు వ్యవహారాల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వొద్దని స్పష్టం చేశారు.




- కోర్టు వ్యవహారాల్లో జాప్యానికి తావివ్వొద్దు
- పెండింగ్ కేసులు, వారెంట్లపై ప్రత్యేక నిఘా
- నాట్‌గ్రిడ్ సాంకేతికతతో వారెంట్ల అమలు వేగవంతం
- రాబోయే లోక్ అదాలత్‌లో అధిక కేసుల పరిష్కారానికి కార్యాచరణ
- కోర్టు డ్యూటీ అధికారులతో కరీంనగర్ సీపీ గౌష్ ఆలం సమీక్ష

2లో

## ప్రకృతి పరిరక్షణతోనే

# గనుల ప్రాంతాల అభివృద్ధి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:గనుల ప్రభావిత ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానిక ప్రజలకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గనుల మూసివేత అనంతరం ఆయా ప్రాంతాలను నిరుపయోగంగా వదిలేయకుండా, ప్రకృతి పునరుద్ధరణతో పాటు ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

### ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యం

### ఎకో టూరిజం, నీటి వనరుల అభివృద్ధిపై దృష్టి

### మైన్ క్లోజర్ నిధుల వినియోగంపై కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష

2లో

# సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ప్రారంభానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



### కమ్యూనిటీ కిచెన్‌లో పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మంథని ప్రభాతవార్త : మంథనిలో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ప్రారంభానికి పకడ్బందీ ఏర్పాట్లుచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.. తెలిపారు. మంథని పట్టణంలోని గంగాపూర్ ప్రాంతంలో ఇస్కాన్ సంస్థ, హరే రామ హరే కృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గంగాపూర్ ప్రాంతం లో ఇస్కాన్ సంస్థ, హరే రామ హరే కృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

2లో

## బాధితులకు త్వరితగతిన
# న్యాయం అందడమే లక్ష్యం

### కోర్టు వ్యవహారాల్లో జాప్యానికి తావివ్వొద్దు
### పెండింగ్ కేసులు, వారెంట్లపై ప్రత్యేక నిఘా
### నాట్‌గ్రిడ్ సాంకేతికతతో వారెంట్ల అమలు వేగవంతం
### రాబోయే లోక్ అదాలత్‌లో అధిక కేసుల పరిష్కారానికి కార్యాచరణ
### కోర్టు డ్యూటీ అధికారులతో కరీంనగర్ సీపీ గౌష్ ఆలం సమీక్ష

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** నేరం జరిగిన తర్వాత బాధితుడికి న్యాయం అందే వరకు పోలీసు వ్యవస్థ బాధ్యత ముగిసినట్లు కాదని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం స్పష్టం చేశారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసు యంత్రాంగం ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని ఆయన ఆదేశించారు. కేసుల దర్యాప్తులోనే కాకుండా కోర్టు విచారణ దశలోనూ అధికారులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న కోర్టు డ్యూటీ అధికారులతో శనివారం పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు, సమన్లు, వారెంట్ల అమలు, ట్రయల్ కేసుల పురోగతి, ఈపెట్టీ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు తదితర అంశాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి కేసు పురోగతిపై సంబంధిత అధికారులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, కోర్టు వ్యవహారాల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వొద్దని స్పష్టం చేశారు.



#### పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి

కోర్టుల్లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సీపీ సూచించారు. కేసు ఏ దశలో ఉంది? తదుపరి విచారణ ఎప్పుడు? సాక్షుల హాజరు పరిస్థితి ఏమిటి? అవసరమైన పత్రాలు కోర్టుకు చేరాయా లేదా? వంటి అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న ప్రతి కేసు వెనుక ఒక బాధితుడు, ఒక కుటుంబం న్యాయం కోసం ఎదురుచూస్తున్న విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. చిన్న నిర్లక్ష్యం సమాచార లోపం లేదా సమన్వయ కొరత కారణంగా కేసుల విచారణ ఆలస్యం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దర్యాప్తు అధికారులు, కోర్టు డ్యూటీ సిబ్బంది పరస్పరం నిరంతరం సంప్రదింపులు జరుపుతూ కేసుల పురోగతిని వేగవంతం చేయాలని తెలిపారు.

#### సమర్థతతోనే కోర్టు విధులు

కోర్టు డ్యూటీ అధికారులు కేవలం విధులకు హాజరు కావడానికే పరిమితం కాకుండా తమకు కేటాయించిన ప్రతి కేసుపై పూర్తి స్థాయి బాధ్యత తీసుకోవాలని గౌష్ ఆలం సూచించారు. విధి నిర్వహణలో సమర్థత, ఖచ్చితత్వం, సమయపాలన మూడు ప్రధాన అంశాలుగా ఉండాలని చెప్పారు.కోర్టు నుంచి వచ్చే సమన్లు, వారెంట్లు, ఇతర ఆదేశాలపై వెంటనే స్పందించాలని తెలిపారు. సంబంధిత రికార్డులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, కేసుల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఒక కేసుకు సంబంధించిన సమాచారం కోసం చివరి నిమిషంలో వెతికే పరిస్థితి ఉండకూడదని, ప్రతి వివరమూ ఆన్‌లైన్ వ్యవస్థల్లో ఎప్పటికప్పుడు నవీకరించి అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు.

#### వారెంట్ల అమలులో సాంకేతికత అండ

వారెంట్ల అమలులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ముఖ్యంగా నేషనల్ ఇంటెలిజెన్స్ గ్రిడ్ (నాట్‌గ్రిడ్) ద్వారా చట్టబద్ధంగా అందుబాటులో ఉన్న సమాచారాన్ని అవసరమైన సందర్భాల్లో వినియోగించుకుని వారెంట్ల అమలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.పాత పద్ధతులకే పరిమితం కాకుండా, అందుబాటులో ఉన్న సాంకేతిక వ్యవస్థలను ఉపయోగించుకోవడం ద్వారా నిందితులు, వారెంటుదారుల ఆచూకీని గుర్తించే అవకాశాలను మరింత మెరుగుపరుచుకోవాలని తెలిపారు. వారెంట్ల అమలులో జాప్యం చోటుచేసుకోకుండా సంబంధిత అధికారుల మధ్య సమన్వయం పెంచాలని ఆదేశించారు.

#### ఆన్‌లైన్ నమోదుల్లో పొరపాట్లకు చోటు లేదు

ఈపెట్టీ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ట్రయల్ కేసులు తదితర వివరాలను సంబంధిత ఆన్‌లైన్ వ్యవస్థల్లో సకాలంలో నమోదు చేయాలని సీపీ స్పష్టం చేశారు. నమోదుల్లో జాప్యం లేదా తప్పిదాలు జరిగితే కేసుల విచారణపై ప్రభావం పడే అవకాశం ఉందని గుర్తుచేశారు.ప్రతి కేసుకు సంబంధించిన తాజా సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, నమోదైన వివరాలు కచ్చితంగా ఉండేలా అధికారులు స్వయంగా పరిశీలించాలని సూచించారు. డిజిటల్ రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని, సమాచార నిర్వహణ కూడా కోర్టు విధుల్లో కీలక భాగమేనని తెలిపారు.

#### లోక్ అదాలత్‌కు ముందస్తు కార్యాచరణ

త్వరలో నిర్వహించనున్న లోక్ అదాలత్‌ను దృష్టిలో ఉంచుకుని పరిష్కారానికి అనువైన కేసులను ముందుగానే గుర్తించాలని గౌష్ ఆలం సూచించారు. రాజీకి అవకాశం ఉన్న కేసులు, త్వరగా పరిష్కరించదగిన అంశాలను వర్గీకరించి అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.లోక్ అదాల త్ ద్వారా అధిక సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా కోర్టు డ్యూటీ అధికారులు, దర్యాప్తు అధికారులు, సంబంధిత పోలీసు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కేసుల వివరాలను ముందుగానే సిద్ధం చేసుకోవడంతో పాటు అవసరమైన పత్రాలు, సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని సూచించారు.

#### సమన్వయంతోనే సత్వర న్యాయం

పోలీసుల దర్యాప్తు, కోర్టు విధులు, న్యాయ ప్రక్రియలోని వివిధ దశల మధ్య సమన్వయం బలంగా ఉన్నప్పుడే బాధితులకు సత్వర న్యాయం అందుతుందని సీపీ పేర్కొన్నారు. ఒక విభాగం చేసిన పని వద్దే బాధ్యత ముగిసిందనే భావన లేకుండా, కేసు తుది పరిష్కారం వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.దర్యాప్తు అధికారులు, కోర్టు డ్యూటీ సిబ్బంది పరస్పరం సమాచారాన్ని పంచుకోవాలని, అవసరమైన సమయంలో వెంటనే స్పందించాలని ఆదేశించారు. ముఖ్యమైన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, విచారణలో అనవసర జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.బాధితుడి న్యాయం కోసం ఎదురుచూపులకు వీలైనంత త్వరగా ముగింపు పలకడమే పోలీసు వ్యవస్థ ధ్యేయంగా ఉండాలని, ప్రతి అధికారి తన విధులను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం స్పష్టం చేశారు. కోర్టు వ్యవహారాల్లో సమర్థవంతమైన నిర్వహణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, అధికారుల మధ్య సమన్వయం ద్వారా కేసుల పరిష్కార వేగాన్ని మరింత పెంచాలని ఆయన ఆదేశించారు.

# రామగుండం ఆర్ఎఫ్‌సీఎల్‌కు గ్యాస్ సెగ

### మొదటిపేజీ తరువాయి
### కేంద్రానికి తుమ్మల లేఖ.....

ఆర్ఎఫ్‌సీఎల్ మూతపడటంతో రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడకుండా కేంద్ర ప్రభుత్వం అత్యవసర చర్యలు చేపట్టాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. కర్మాగారంలో సాంకేతిక సమస్యను త్వరితగతిన పరిష్కరించి ఉత్పత్తిని పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరుతూ లేఖ రాశారు. రైతులకు అవసరమైన సమయంలో ఎరువుల లభ్యతపై ప్రతికూల ప్రభావం పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

#### ఇతర ప్లాంట్ల నుంచి కోటా .....



ఆర్ఎఫ్‌సీఎల్‌లో ఉత్పత్తి నిలిచిపోయిన రోజుల్లో రాష్ట్రానికి కేటాయించే యూరియా కోటాలో లోటు రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని మంత్రి కోరారు. దేశంలోని ఇతర ఎరువుల కర్మాగారాల నుంచి అదనపు యూరియా కేటాయించడంతోపాటు అవసరమైతే దిగుమతుల ద్వారా కొరతను భర్తీ చేయాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు. రైతులు ఎరువుల కోసం ఇబ్బందులు పడకుండా సరఫరా వ్యవస్థను ముందుగానే బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆయన లేఖలో ప్రస్తావించారు.

#### ఆరు రాష్ట్రాలపై ప్రభావం?

రామగుండం ఆర్ఎఫ్‌సీఎల్ ఉత్పత్తి తెలంగాణ అవసరాలకే పరిమితం కాదు. ఇక్కడి నుంచి యూరియా సరఫరా పొందే మరో ఐదు రాష్ట్రాలపైనా ప్లాంట్ షట్‌డౌన్ ప్రభావం చూపే అవకాశం ఉంది. పది రోజుల పాటు ఉత్పత్తి నిలిచిపోతే దేశీయ ఎరువుల సరఫరా వ్యవస్థపై అదనపు ఒత్తిడి ఏర్పడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

#### పీసీబీ ఆదేశాలతో మరో అంశం

ఇదిలా ఉండగా.. పర్యావరణ నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి ఆర్ఎఫ్‌సీఎల్‌పై కాలుష్య నియంత్రణ మండలి నుంచి కొన్ని ఆదేశాలు వెలువడినట్లు సమాచారం. ఒకవైపు గ్యాస్ పైప్‌లైన్ లీకేజీతో ఉత్పత్తి నిలిచిపోగా.. మరోవైపు పర్యావరణ అంశాలపై పీసీబీ చర్యలు చర్చనీయాంశంగా మారాయి. మరమ్మతులు పూర్తయిన తర్వాత కర్మాగారాన్ని పునఃప్రారంభించే ముందు భద్రత, పర్యావరణ ప్రమాణాల అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది.

#### రైతులపై భారం పడకుండా..

ఆర్ఎఫ్‌సీఎల్‌లో ఉత్పత్తి పునఃప్రారంభానికి పట్టే సమయాన్ని దృష్టిలో పెట్టుకుని తెలంగాణకు ప్రత్యామ్నాయ మార్గాల్లో యూరియా సరఫరా చేయడమే ఇప్పుడు కీలకం. కేంద్రం నుంచి అదనపు కోటా లేదా దిగుమతి యూరియా అందుబాటులోకి వస్తేనే ఉత్పత్తి నిలిచిన ప్రభావాన్ని కొంతమేర తగ్గించే అవకాశం ఉంది.



# సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ప్రారంభానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### కమ్యూనిటీ కిచెన్‌లో పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి : కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**మంథని ప్రభాతవార్త :** మంథనిలో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ప్రారంభానికి పకడ్బందీ ఏర్పాట్లుచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.. తెలిపారు. మంథని పట్టణంలోని గంగాపూర్ ప్రాంతంలో ఇస్కాన్ సంస్థ, హరే రామ హరే కృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గంగాపూర్ ప్రాంతంలో ఇస్కాన్ సంస్థ, హరే రామ హరే కృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమ్యూనిటీ కిచెన్‌ను రాష్ట్ర ఐటీ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇతర అతిథులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. కమ్యూనిటీ కిచెన్‌లో వంటశాల, ఆహార తయారీ, నిల్వ, తాగునీరు, విద్యుత్, పరిశుభ్రత తదితర సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. కిచెన్‌లో పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, నాణ్యమైన ఆహారాన్ని పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేసేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి పార్కింగ్, భద్రత, విద్యుత్, తాగునీరు తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అయన వెంట మంథని ఆర్డీవో సురేష్, మంథని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి,మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసిల్దార్ ఆరిపోద్దిన్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి పరిరక్షణతోనే
# గనుల ప్రాంతాల అభివృద్ధి

### ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యం
### ఎకో టూరిజం, నీటి వనరుల అభివృద్ధిపై దృష్టి
### మైన్ క్లోజర్ నిధుల వినియోగంపై కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:గనుల ప్రభావిత ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానిక ప్రజలకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గనుల మూసివేత అనంతరం ఆయా ప్రాంతాలను నిరుపయోగంగా వదిలేయకుండా, ప్రకృతి పునరుద్ధరణతో పాటు ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.శనివారం ఐడీఓసీలో మైన్ క్లోజర్ నిధుల వినియోగం, గనుల ప్రభావిత ప్రాంతాల అభివృద్ధిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎకో టూరిజం అభివృద్ధి, జంతుజాల సంరక్షణ, పచ్చదనం పెంపు, నీటి వనరుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.మైన్ క్లోజర్ నిధులను క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పారిశుధ్య కార్యక్రమాలు, పర్యావరణ పునరుద్ధరణతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమాలకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి పనికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత పాటించాలని ఆదేశించారు.శాఖల మధ్య సమన్వయం పెంచుకుని చేపట్టే పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గనుల ప్రభావిత ప్రాంతాల అభివృద్ధిలో పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ఈ సమావేశంలో ఇన్‌చార్జి డీపీఓ శ్రీమాల, సింగరేణి ఆర్‌జీ1, ఆర్‌జీ2, ఆర్‌జీ3 ప్రతినిధులు, జిల్లా ఉపాధి అధికారి రాజశేఖర్, సూపరింటెండెంట్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



### జమ్మికుంటలో దారుణం..

# మైనర్ బాలికపై.అత్యాచారం.. ఫోక్సో కేసు నమోదు..

**-ఎసిపి మాధవి**

**జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:** అబం శుభం తెలియని 15ఏళ్ల మైనర్ బాలికపై కన్నేసిన కామంధుడు మాయమాటలు చెప్పి ఇంటికి రప్పించుకుని అత్యాచారం చేయడంతో బాలిక అరుపులు, పెడబొబ్బలు పెట్టడంతో ఇరుగుపొరుగు వారు వచ్చి బాలికను ఓదార్చి పోలీసులకు అప్పగించిన సంఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని మారుతినగర్‌లో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. పోలీసుల కథనం మేరకు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మారుతినగర్‌లో మాచనపల్లి గ్రామానికి చెందిన బోలవేన తిరుపతి అనే వ్యక్తి అక్కడ నివాసాన్ని నిర్మించుకుని చాలాకాలంగా నివసిస్తున్నాడు. అదే కాలనీలో నివాసం ఉంటున్న నిరుపేద దళిత కుటుంబానికి చెందిన 15 ఏళ్ల మైనర్ బాలికపై కన్నేసిన కామంధుడు తన ఇంటికి రప్పించుకుని మాయమాటలు చెప్పి అత్యాచారం చేయడంతో బాలిక ఇంటి నుండి బయటకు వచ్చి ఎడుపులు, పెడబొబ్బలు పెట్టడంతో కాలనీలోని పలువురు ఆమె తల్లిదండ్రులతో కలిసి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. జరిగిన సంఘటనపై ఆ వెనువెంటనే స్పందించిన హుజురాబాద్ సబ్ డివిజనల్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ వాసంశెట్టి మాధవి, జమ్మికుంట సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎస్ రామకృష్ణలు స్పందించి హుటాహుటిన సంఘటన జరిగిన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. మైనర్ బాలికను హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి స్త్రీ వైద్య నిపుణుల వద్దకు వైద్య పరీక్షల నిమిత్తం పంపించారు. వైద్య పరీక్షల్లో అత్యాచారం జరిగినట్లు వైద్యులు దృవీకరించడంతో నిందితుడు తిరుపతిపై ఫోక్సో కేసు నమోదు చేసారు. సంఘటన జరిగిన 24గంటలలోపే జమ్మికుంట పోలీసులు నిందితుని కోసం గాలింపు చర్యలు చేపట్టి శనివారం ఉదయం మారుతినగర్‌లోని ఒక ఇంటిలో నిందితున్ని అరెస్టు చేసి, సాయంత్రం హుజురాబాద్ కోర్టు హాజరుపర్చారు. నిందితున్ని హుజురాబాద్ జైలుకు తరలించారు. ఈ సంఘటన జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో తీవ్ర సంచలనం సృష్టించింది. సంఘటన జరిగినప్పటికి మారుతినగర్‌లోని కొందరు వ్యక్తులు సంఘటనను బయటకు పొక్కకుండా ప్రయత్నాలు చేయడంపై పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్త చేస్తున్నారు. ఎసిపి మాధవి, సిఐ రామకృష్ణగౌడ్, స్పందించిన తీరుపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది.

## చెంజర్లలో టాస్క్ ఫోర్స్
# పోలీసుల దాడులు

**-169 జిలేటెన్ స్టిక్స్, 15 డిటోనేటర్ స్వాధీనం**

**-టాస్క్ ఫోర్స్ ఏసీపీ సతీష్**

మానకొండూర్,ప్రభాతవార్త :



మండలంలోని చెంజర్ల గ్రామంలో గొల్లన అనిల్ ఇంటిలో టాస్క్ ఫోర్స్ పోలీసులు శనివారం దాడులు చేపట్టారు. పోలీసుల సమాచారం మేరకు... చెంజర్ల గ్రామానికి చెందిన గొల్లన అనిల్ ఇంట్లో పోలీసులు తనిఖీ చేపట్టగా 169 జిలెటిన్ స్టిక్స్,15 డీటోనేటర్స్ లభించిన్న ట్లు తెలిపారు. సంపంగి శ్రీనివాస్ అనే వ్యక్తి మెటీరియల్ సప్లై చేస్తున్నట్లు విచారణలో తేలినట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. అనుమతి లేకుండా అక్రమంగా నిల్వచేసిన, రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని టాస్క్ ఫోర్స్ ఏసిపి సతీష్ హెచ్చరించారు. అనిల్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో సబ్ ఇన్స్పెక్టర్ మామిడాల సురేందర్, హెడ్ కానిస్టేబుల్ కృష్ణారెడ్డి, కానిస్టేబుల్ వెంకట్, పోలీసులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో
# భారీ దొంగతనం

**54 గ్రాముల బంగారం అపహరణ**

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :**కరీంనగర్ ॥ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పద్మానగర్, మానైర్‌నగర్‌లో అర్ధరాత్రి దొంగలు పడి భారీగా బంగారు ఆభరణాలు, వస్తువులను దోచుకెళ్లిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది.బాధితురాలు కాసర్ల భాగ్యలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం... ఆగస్టు 21న రాత్రి 10:30 గంటలకు కుటుంబ సభ్యులందరూ భోజనం చేసి నిద్రపోయారు. మరుసటి రోజు (ఆగస్టు 22) ఉదయం 5:00 గంటలకు లేచి చూడగా, ఇంటి ఉత్తరం వైపు ఉన్న తలుపులు పగలగొట్టి ఉన్నాయి. మాస్టర్ బెడ్‌రూమ్‌లోని అల్మారాలను తెరిచి చూసేసరికి, అందులోని దాదాపు 54 గ్రాముల బంగారు ఆభరణాలు (25 గ్రాముల గోల్డ్ బ్రాస్‌లెట్, 15 గ్రాముల రింగ్, 10 గ్రాముల బిస్కట్, 2 గ్రాములు, 1 గ్రామ్ చొప్పున ఉన్న గోల్డ్ కాయిన్స్) మాయమయ్యాయి. వీటి విలువ సుమారు ..2,57,500/ వరకు ఉంటుందని పేర్కొన్నారు.అంతేకాకుండా, దొంగతనానికి పాల్పడిన నిందితులు ఆధారాలు దొరక్కుండా ఉండేందుకు ఇంటి బయట ఉన్న మూడు సిసి కెమెరాల దిశలను మార్చి, ఒక కెమెరాను పూర్తిగా ధ్వంసం చేశారు. ఇంట్లోని ఇంటర్నెట్ రూటర్‌ను కూడా ఎత్తుకెళ్లారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు కరీంనగర్ ॥ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి నట్లు తెలిపారు

## రైతులకు నానో ఎరువులు,
## సాగు మెలకువలపై అవగాహన

**మండల వ్యవసాయ అధికారి జె. అనూష**

**ఖమ్మంపల్లి రైతు వేదికలో ఆత్మ ఆధ్వర్యంలో రైతు శిక్షణ కార్యక్రమం**



**ముత్తారం, ప్రభాతవార్త:** నానో ఎరువుల వాడకం, పంటలలో పాటించాల్సిన సస్య సంరక్షణ పద్ధతులపై రైతులు పూర్తి అవగాహన పెంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి జె. అనూష తెలిపారు. శనివారం ముత్తారం మండలం ఖమ్మంపల్లి రైతు వేదికలో ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జె. అనూష, కేవికే రామగిరి సైంటిస్ట్ డాక్టర్ వినోద్ మాట్లాడుతూ నానో ఫెర్టిలైజర్ ఆవశ్యకతను రైతులకు వివరించారు. నూనెగింజల సాగు చేయడం వల్ల రైతులకు కలిగే లాభాలను తెలియజేశారు. వరి, పత్తి పంటల్లో తీసుకోవాల్సిన సస్య సంరక్షణ చర్యలు, వ్యవసాయంలో అధునాతన సాగు మెలకువలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేశ్వరి, ఉప సర్పంచ్ సతీష్, వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్.శ్రీలేఖ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఆదివారహ స్వామిని దర్శించుకున్న
## పెద్దపల్లి ఐటిఐ ప్రిన్సిపాల్

**రామగిరి ప్రభాతవార్త**



కమాన్పూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ ఆది వరహాస్వామిని పెద్దపెల్లి ఐటిఐ ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మరియు, ట్రేనార్ సుధాకర్ రెడ్డి స్వామివారి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు రామానుజం ప్రత్యేక పూజ మరియు అర్చన చేయించి తీర్థ ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ముస్యాల దామోదర్, ఆలయ ఈవో కాంత రెడ్డి, స్వామివారి శాలువాతో వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మల్యాల మల్లేష్, చాట్ల రాయమల్లు, సదయ్య తో పాటు కల్వల సంతు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



**త్రాగే పాలల్లో పురుగుల మందు కలుపుకొని..**

**రంగ పేటలో విషాదం...**

**మానకొండూర్ ప్రభాతవార్త:** మానకొండూర్ మండలంలోని రంగపేట గ్రామంలో అగ్గి స్ఫూర్తి (16) ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థిని త్రాగే పాలల్లో పురుగుల మందు కలుపుకొని ఆత్మ హత్య యత్నానికి పాల్పడగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రంగపేట గ్రామానికి చెందిన అగ్గి విజయ తిరుపతి దంపతులకు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. పెద్ద కూతురు బీటెక్ హైదరాబాదులో చదువుతుంది. రెండవ కూతురు అగ్గి స్ఫూర్తి హైదరాబాదులో ఇంటర్ మొదటి సంవత్సరం కోసం తల్లిదండ్రులు హాస్టల్లో చేర్పించారు. ఆమెకు హాస్టల్లో ఉండడం ఇష్టం లేదని తల్లిదండ్రు లకు తెలపడంతో, హైదరాబాద్ హాస్టల్లో నుండి తీసుకువచ్చి కరీంనగర్లో మరో హాస్టల్లో చేర్పించారు. మూడు రోజుల క్రితం ఇంటికి వచ్చిన విద్యార్థిని స్ఫూర్తి ఇంటిలో త్రాగే పాలల్లో గడ్డి మందు కలుపుకొని సేవించింది. మరుసటి రోజు విద్యార్థి స్ఫూర్తికి జ్వరం రావడంతో తల్లిదండ్రులు కరీంనగర్ హాస్పిటల్లో వైద్య పరీక్షలు చేపట్టి ఇంటికి తీసుక వచ్చారు. మళ్లీ మరొకటి రోజు ఆమె ఆరోగ్యం మరింత క్షీణించడంతో కరీంనగర్ లోని అపెక్స్ ప్రవేట్ హాస్పిటల్ లో చేర్పించారు. హాస్పిటల్లో చికిత్స పొందుతూ స్ఫూర్తి శుక్రవారం మృతి చెందింది. తన కూతురు హాస్టల్లో ఉండడం ఇష్టం లేక, మనస్థాపంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు మృతురాలి కుటుంబ సభ్యులు పోలీసుల కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇద్దరి కూతుర్ల భవిష్యత్తు కోసం విజయ తిరుపతి వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. కూతురు మృతితో కుటుంబ సభ్యులు బంధువులు, గ్రామస్తులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు

## కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రెలకు పరిహారం

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

కుక్కల దాడిలో గొర్రెలను కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం అందజేశారు. మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన మిరిపాల పర్వతాలు, వల్లెం లచ్చవ్వలకు చెందిన గొర్రెలు ఇటీవల కుక్కల దాడిలో మృతి చెందాయి. దీంతో వారు ఆర్థికంగా నష్టపోయారు. ఇట్టి విషయం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి వెళ్లడంతో వెంటనే స్పందించి బాధితులకు ప్రభుత్వం ద్వారా తగిన పరిహారం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు శనివారం కోనాపూర్ గ్రామంలో బాధితులు పర్వతాలు కు 30వేల రూపాయలు, లచ్చవ్వకు 15వేల రూపాయల నష్టపరిహారం చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. పశువుల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్న గొర్రెల కాపరులకు అండగా నిలవడంతో పాటు, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారిణి స్వరూప, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోగూరి నాగభూషణ్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మల్లేశం, కొడిమ్యాల సర్పంచ్ జీవన్‌రెడ్డి, కొడిమ్యాల ప్యాక్స్ చైర్మన్ రాజ నరసింగరావు, కోనాపూర్ సర్పంచ్ ఏనుగు తిరుపతి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్‌గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గాజుల అజయ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.


వార్త CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, BANDLA NARSIMLU, S/O LIMBAIAH residing at H.No.2-51, Chippalapally Village, Mustabad Mandal, Rajannasircilla District, have changed my name to GADICHERLA NARSIMLU vide affidavit dated 20-08-2026 at Sircilla. (Ro.No.21043)

★ I, BANDLA NARSIMLU, S/O LIMBAIAH residing at H.No.2-51, Chippalapally Village, Mustabad Mandal, Rajannasircilla District, have changed my name to GADICHERLA NARSIMLU vide affidavit dated 20-08-2026 at Sircilla. (Ro.No.21044)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# ధర్మారం గ్రామ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన జువ్వాడి నర్సింగరావు

- విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న జువ్వాడి
- ఇటీవల మృతి చెందిన రైతు కుటుంబానికి రూ.5 లక్షల రైతు బీమా చెక్కు అందజేత

కోరుట్ల రూరల్,ప్రభాతవార్త :





గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు రైతు కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర వెలమకార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్‌రావు అన్నారు. కోరుట్ల మండలంలోని ధర్మారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను శనివారం సందర్శించారు. పాఠశాలలోని తరగతి గదులు,విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు,తాగునీరు, పారిశుద్ధం తదితర అంశాలను పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి చదువు,పాఠశాలలో ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరమైన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన జువ్వాడి నర్సింగ్ రావు ప్రభుత్వం అందిస్తున్న విద్యా సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలు మరింత అభివృద్ధి చెందితేనే పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు మెరుగైన విద్య అందుతుందని పేర్కొన్నారు.అనంతరం ధర్మారం గ్రామంలో ఇటీవల మరణించిన రైతు కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి నర్సింగ్ రావు, కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షల రైతు బీమా చెక్కును అందజేశారు. కుటుంబానికి జరిగిన నష్టంపై విచారం వ్యక్తం చేస్తూ,క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం రైతు కుటుంబాలకు అండగా నిలుస్తుందని అన్నారు. రైతు కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు రైతు బీమా పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి ఈ పథకం ప్రయోజనం అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.గ్రామాల్లో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని,వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు చేపట్టేందుకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల మాజీ అధ్యక్షులు,వార్డ్ సభ్యులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# ఎల్ఎఫ్ఎస్ లో హెచ్పివి వ్యాక్సిన్ పై అవగాహన

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని స్థానిక లిటిల్‌ఫ్లవర్ స్కూల్ లో కోరుట్ల గవర్నమెంట్ హాస్పిటల్ ఆధ్వర్యంలో హ్యూమన్ పాపిలోమా వైరస్ టీకా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ వ్యవస్థాపకులు తుమ్మనపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యంగా మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుంది. అందువల్ల సరైన వయస్సులో హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా ఈ వైరస్‌కు సంబంధించిన క్యాన్సర్ల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చన్నారు.విద్యార్థులు, తల్లిదండ్రులు హెచ్‌పీవీ వ్యాక్సిన్ గురించి అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని, వ్యాక్సిన్ భద్రత, సరైన వయస్సు, డోసుల వివరాల కోసం తల్లిదండ్రులు వైద్యులను సంప్రదించి, వైద్యుల సూచనల మేరకు టీకా తీసుకోవాలన్నారు. నివారణే ఉత్తమ మార్గం –అవగాహనతో ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేద్దాం” అనే సందేశంతో విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ తుమ్మనపల్లి మనోజ్ కుమార్,ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు యూనిఫాంల పంపిణీ

కోరుట్ల,ప్రభాతవార్త:

కోరుట్ల పట్టణ 13వ వార్డు అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు యూనిఫాం పంపిణీ కార్యక్రమం స్థానిక వార్డు కౌన్సిలర్ మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లు చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లతో కలిసి చిన్నారులకు యూనిఫామ్ లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ప్రభుత్వం అన్ని వస్తువులు కల్పించిందని, అందులో భాగంగానే నేడు ఉచిత యూనిఫాంల పంపిణీ చేపట్టడం జరిగిందన్నారు.విద్యార్థులకు పౌష్టికాహారం తో పాటు ఉచితంగా యూనిఫాంల అందిస్తుందని కావున ఇట్టి సదపకాశాన్ని ప్రతి ఒక్క చిన్నారులు ఉపయోగించు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో



అంగన్వాడి కేంద్ర నిర్వాహకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్, పోస్ట్ ఆఫీస్ లను సందర్శించిన విద్యార్థులు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యూసఫ్ నగర్ విద్యార్థులు నాలుగవ శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా కోరుట్ల పోలీస్ స్టేషన్, పోస్ట్ ఆఫీస్ సందర్శించారు. కోరుట్ల సీఐ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని అవసరాన్ని బట్టి మాత్రమే సెల్ఫోన్ ఉపయోగించాలని, అమ్మాయిలు ఏ అవసరం ఉన్న పోలీసుల సహాయం తీసుకోవచ్చన్నారు. చదువుకునే వయసులో విద్యార్థులు చదువు పైన దృష్టి కేంద్రీకరించి ఎలాంటి చెడు వ్యసనాలకు లోను కావద్దని, సైబర్ క్రైమ్ పైన అవగాహన కల్పించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి, పోలీస్ స్టేషన్ నిర్వహణ తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శ్యామ్ రాజ్, గంగాధర్, మండల విద్యాధికారి గంగుల నరేశం, పోస్టుమాస్టర్ గంగాధర్, ఉపాధ్యాయులు చాంద్ ఖాన్, వెంకటరత్నం,



భాస్కర్, రాజగోపాల్, గంగారెడ్డి ,రజని, మమత,శైలజ, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



# మున్సిపల్ కార్మికులకు సిడిఎంపి ఆదేశాలు అమలు చేయాలి

కోరుట్ల టౌన్,ప్రభాతవార్త:



తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎండి ఉస్మాన్,ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు సుతారి రాములు కోరుట్ల మున్సిపల్ కమిషనర్ వి.రాఘవేంద్ర ను కలిసి సి డి ఎం ఏ కమిషనర్ కార్యాలయం నుంచి విడుదల చేసిన మేమో ను అమలు చేయాలని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల కార్మికుల వేతనం నుండి ఈపీఎఫ్, ఈఎస్ఐ కాంట్రిబ్యూషన్ (యాజమాని ఉద్యోగి)ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్,ఇన్సూరెన్స్ ఆఫీస్ కు చెల్లించాలి.ఈపీఎఫ్ వైబ్ సెట్ లో ఎటువంటి విస్మృతి లేకుండా అప్డేట్ చేయాలని, కార్మికులకు పిఎఫ్ స్లిప్పులను కూడా అందజేయాలన్నారు. డిఏ ఏరియాస్ మొత్తాన్ని రెగ్యులర్ కార్మికులు,ఉద్యోగుల సంబంధిత పీఎఫ్ ఖాతాలో జమ చేయాలని, యూఎల్ బిలలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులందరికీ మాస్కులు,గ్లౌజులు,ఆయిల్,సోపులు,చెప్పులు వంటి అవసరమైన భద్రత పరికరాలు,సంక్షేమ వస్తువులను మున్సిపల్ కమిషనర్లు తప్పకుండా మరి తగిన మోతాదులో అందేలా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రాగుట్ల సాయి,తెడ్డు సాయిలు,బోలుమల్ల గంగారం, చిట్యాల ప్రవీణ్,తెడ్డు గంగనరసయ్య, జంపయ్య, మారుతి, కోటేష్, శ్రీధర్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# అర్హులందరికి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి

మేడిపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్మార్ట్ ఫుడ్ సెక్యూరిటీ కార్డులను మండలంలోని కొండాపూర్ గ్రామంలో శనివారం సర్పంచ్ యాగండ్ల సంజన శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా అందజేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం రేషన్ సరుకులను సక్రమంగా అందించడంతో పాటు వివిధ సంక్షేమ పథకాలను పొందేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి కార్డులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.కార్డులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనుమల్ల లక్ష్మి శంకర్ జీపీవో సువర్ణ, వార్డ్ సభ్యులు, కారోబర్ ప్రసాద్ నాయకులు జంగిలి నరేష్, శ్రీగాదె రత్నాకర్ చారి, కమలాకర్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సామూహిక సప్త శనివార వ్రతాలు



కోరుట్ల, ప్రభాతవార్త: కోరుట్ల పట్టణంలోని రుక్మిణి సత్యభామ సహిత శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో సప్త శనివార వ్రతాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగాఆలయ అర్చకులు ఆచార్య సేనాపతి ప్రవీణ్, కృష్ణ చెంద్ర, ల ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి విగ్రహానికి పంచ అమృత అభిషేకలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల చేత ముడుపులు కట్టించారు.

# ప్రశ్నించే గొంతులను అణచివేయడం ప్రజాస్వామ్య విరుద్ధం

జగిత్యాలటౌన్,ప్రభాత వార్త



ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అవకతవకలు, మంత్రి పొంగులేటి పర్యటనలో జనసేన నిరసనప్రశ్నించే గొంతులను అణచివేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి చల్లా శివారెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అవకతవకలు, ప్రజా సమస్యలపై ప్రశ్నించిన జనసేన నాయకులను పోలీసులు అరెస్టు చేయడాన్ని పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జగిత్యాల పర్యటన సందర్భంగా జిల్లా నాయకుడు బెక్కం జనార్దన్ ఆధ్వర్యంలో శుక్రవారం జనసేన నాయకులు, కార్యకర్తలు నిరసన చేపట్టారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి చల్లా శివారెడ్డి పాల్గొన్నారు.చల్లా శివారెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై ప్రశ్నించే నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను హరించడమేనన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో పూర్తి పారదర్శకత పాటించి, అర్హులైన పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇళ్ల నిర్మాణ ప్రాంతానికి సమీపంలో ఉన్న డంపింగ్ యార్డు కారణంగా పేద కుటుంబాల ఆరోగ్యం, పారిశుధ్యానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.బెక్కం జనార్దన్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను ప్రశ్నించడం తమ బాధ్యత అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంపై సమగ్ర విచారణ జరిపించాలని, డంపింగ్ యార్డు, రోడ్లు, మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టులతో తమ పోరాటాన్ని అడ్డుకోలేరని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బొల్లి రాము, బొల్లి లక్ష్మణ్, గట్ల శ్రీకర్, గాజుల సంకీర్తన్, ఠాకూర్ కిరణ్‌సింగ్, బెక్కం ప్రవీణ్, ఎడమల జైపాల్‌రెడ్డి, బత్తిని బాబు, కనికుట్ల నరేష్, తీట్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.ప్రజా సమస్యలపై ప్రశ్నించిన జనసేన నాయకులను పోలీసులు అరెస్టు చేయడాన్ని పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జగిత్యాల పర్యటన సందర్భంగా జిల్లా నాయకుడు బెక్కం జనార్దన్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు, కార్యకర్తలు నిరసన చేపట్టారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి చల్లా శివారెడ్డి పాల్గొన్నారు.

# సురవరం సుధాకర్‌రెడ్డి ఆశయ సాధనే నిజమైన నివాళి

**ఎర్రజెండా పార్టీల ఐక్యత కోసం జీవితాంతం కృషి**

**ప్రజా ఉద్యమాలకు పునాది వేసిన కమ్యూనిస్టు మేధావి**

**నిరుపేదల భూ హక్కుల కోసం అలుపెరగని పోరాటం**

**చివరి శ్వాస వరకు ఉద్యమానికే అంకితం**

గోదావరిఖని, ప్రభాతవార్త:

కమ్యూనిస్టు ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మలిచి, ఎర్రజెండా పార్టీల ఐక్యత కోసం జీవితాంతం కృషి చేసిన మహానేత సురవరం సుధాకర్‌రెడ్డి అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యుడు, కమ్యూనిస్టు మేధావి సురవరం సుధాకర్‌రెడ్డి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో నివాళి కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యలపై పోరాటాల బాట పట్టిన సుధాకర్‌రెడ్డి.. జీవితాంతం కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేశారని సీతారామయ్య, రాజ్‌కుమార్ తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో పార్టీ కార్యదర్శిగా పనిచేసిన సమయంలో పేదల భూ సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి, వేలాది నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలాలు సాధించడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను తనదైన వాగ్ధాటితో ప్రజల్లోకి తీసుకెళ్లి, అనేకమందిని ఉద్యమాల్లోకి తీసుకొచ్చారని తెలిపారు.తెలంగాణ నుంచి సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై జాతీయ స్థాయిలో పార్టీకి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. నల్గొండ పార్లమెంట్ సభ్యుడిగా ప్రజా సమస్యలను



పార్లమెంట్‌లో బలంగా వినిపించడంతో పాటు ప్రాంత అభివృద్ధికి కృషి చేశారని చెప్పారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో జాతీయ ఉపాధి హామీ పథకం రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉద్యమానికి అండగా నిలిచారని పేర్కొన్నారు.అనారోగ్యం వెంటాడుతున్నా చివరి వరకు పార్టీ కార్యక్రమాలకు దూరం కాలేదని నాయకులు తెలిపారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో వీల్‌చైర్‌లో పాల్గొని, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉన్నప్పటికీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించడం ఆయనకు ఉద్యమంపై ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. తన చివరి శ్వాస వరకు పార్టీని, ప్రజా ఉద్యమాన్ని వీడని సుధాకర్‌రెడ్డి జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు.ఎర్రజెండా పార్టీలన్నీ ఐక్యంగా పనిచేయాలన్నది సుధాకర్‌రెడ్డి బలమైన ఆకాంక్ష అని తెలిపారు. ఆయన ఆశయాల సాధనకు పార్టీ శ్రేణులు ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. సుధాకర్‌రెడ్డి చూపిన మార్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు.సీపీఐ నగర కార్యదర్శి కనకరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ సూర్యతో పాటు సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిరంజీవితో నా అనుబంధం ప్రత్యేకం

ప్రజారాజ్యంలో కలిసి పనిచేశాం

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:**మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను కరీంనగర్‌లో ఘనంగా నిర్వహించారు. చిరంజీవి యువత తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల వెంకటేష్ ఆధ్వర్యంలో శనివారం మైత్రి హోటల్‌లో జరిగిన వేడుకలకు కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజ కవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేక్ కట్ చేసి అభిమానులకు స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా రాజేందర్‌రావు మాట్లాడుతూ.. మెగాస్టార్ చిరంజీవితో తనకు ఎంతో ఆత్మీయ అనుబంధం ఉందన్నారు. ప్రజారాజ్యం పార్టీలో చిరంజీవితో కలిసి పనిచేశామని, ఆ సమయంలో తమ మధ్య మంచి సాన్నిహిత్యం ఏర్పడిందని గుర్తుచేశారు.



చిరంజీవితో తమ కుటుంబానికి కూడా మంచి అనుబంధం ఉందన్నారు. చిరంజీవి సినీ రంగంలో మరింతగా రాణించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వేడుకల్లో అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, కాంగ్రెస్ కార్పొరేటర్లు గుమ్మడి రాజకుమార్, భాస్కర్ నాయక్, ఆకుల నందిని ఉదయ్ పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికంగా ఎదగాలి

మద్దికుంట సర్పంచ్ బుర్ర శ్రీధర్ గౌడ్

**మానకొండూర్, ప్రభాతవార్త:** స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికంగా ఎదగాలని మద్దికుంట గ్రామ సర్పంచ్, సర్పంచుల మండల ఫోరం ఉపాధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్ అన్నారు. శనివారం మానకొండూరు మండలం మద్దికుంట గ్రామంలో మహిళా సంఘం భవనంలో ఆరాధ్య ఇంటిగ్రేటెడ్ ఫౌండేషన్ (విబివీ) ఆధ్వర్యంలో గ్రామ మహిళలకు 45 రోజులు గా ఉచిత కుట్టు శిక్షణ తరగతులను నిర్వహించారు. శిక్షణ తరగతులు పూర్తి చేసుకున్న మహిళలకు శిక్షణ ధ్రువీకరణ పత్రాలను గ్రామ సర్పంచ్ బుర్ర శ్రీధర్ గౌడ్ చేతుల మీదుగా మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలోని మహిళలకు కుట్టు శిక్షణ ద్వారా ఉపాధిని కల్పించిన ఎన్జీవో సంస్థకు, నిర్వాహకులకు గ్రామ ప్రజలందరి ప్రక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ సంగీత,మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## పేదింటి ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం అందించిన మన్నెంపల్లి సర్పంచ్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు, మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత అనిల్‌గౌడ్ మాట తప్పని.. మడమ తిప్పని సర్పంచ్‌గా కీర్తి గడించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆడపిల్ల పెళ్లికి మేనమామ కట్నం కార్యక్రమం ప్రారంభించారు. ఇప్పటికే గ్రామంలో ఇటీవల ఇద్దరు ఆడబిడ్డల పెళ్లికి తాజాగా మరొకరికి రూ. 5,016 కట్నంగా అదించారు. తాజాగా గ్రామానికి చెందిన మచ్చ శారద – కొమురయ్య దంపతుల కూతురు మచ్చ రవళి వివాహం శుక్రవారం జరిగింది. ఈ పెళ్లికి హాజరైన సునీత అనిల్‌గౌడ్ పొన్నం కానుకగా రూ. 5,016 నగదు అందించారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట నిలుపుకున్న తీరును గ్రామస్తులు, పెళ్లికి వచ్చిన బంధువులు ప్రశంసించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు బొజ్జ శ్రీనివాస్, దరిపల్లి రమేష్, బొతు గంగాధర్, అక్కపల్లి కొమురయ్య, కామెర సంపత్,దుర్గం జంపయ్య, తాళ్లపల్లి భూమలింగు,తదితరులు పాల్గొన్నారు.

## తేలుకుంటలో ఘనంగా వన మహోత్సవం

మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత

సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్



**జూలపల్లి,ప్రభాతవార్త:** సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికి మొక్కల పంపిణీ వన మహోత్సవంలో భాగంగా,జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు శనివారం గ్రామ ప్రజలకు సర్పంచ్ మొక్కలను అందజేసి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.మొక్కలు నాటడం వల్ల స్వచ్ఛమైన గాలి,ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని,భవిష్యత్ తరాలకు పచ్చని ప్రకృతిని అందించేందుకు ప్రతి కుటుంబం మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.వన మహోత్సవంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటికీ మొక్కలను పంపిణీ చేసి,వాటిని ఇంటి పరిసరాల్లో నాటాలని సూచించారు.మొక్కలు నాటడంతో పాటు వాటికి క్రమం తప్పకుండా నీరు అందిస్తూ సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని గ్రామస్థులకు తెలిపారు.గ్రామంలో పచ్చదనం పెంచేందుకు భవిష్యత్‌లో కూడా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమానికి గ్రామస్థుల నుంచి మంచి స్పందన లభించింది.మహిళలు, యువత,చిన్నారులు,గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని మొక్కలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్,వార్డు సభ్యులు గొడిసెల కిట్టు,చొప్పరి శేఖర్,కోడూరి నారాయణ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హరిపురంలో త్వరలో రేషన్ కార్డుల పునఃపంపిణీ

**విప్‌కు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు**

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండలం హరిపురం గ్రామంలో రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా గ్రామం పేరును 'హరిపురం'కు బదులుగా 'ఓదెల'గా తప్పుగా నమోదు చేయడంతో రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ నిలిచిపోయింది. ఈ విషయాన్ని హరిపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు దృష్టికి తీసుకురాగా వెంటనేస్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి, పొరపాటును వెంటనే సరిచేసి అర్హులైన హరిపురం గ్రామస్థులకు రేషన్ కార్డులను పునఃపంపిణీ చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు త్వరలోనే గ్రామంలో రేషన్ కార్డుల పునఃపంపిణీ చేపట్టనున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు గ్రామస్థుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

# హరిత ఇందన ఉత్పత్తిలో రైతులు భాగస్వామ్యం కావాలి

-1మెగావాట్ పీఎంకుసుమ్ సోలార్ ప్లాంట్ ప్రారంభం
-చౌలమద్ది సబ్ స్టేషన్ లో గ్రిడ్ కు అనుసంధానం.
- జిల్లా ఎన్పిడిసిఎల్ ఎస్ఈ సుదర్శనం.

మెట్పల్లి రూరల్,ప్రభాతవార్త:





హరిత(సోలార్)ఇందన ఉత్పత్తిలో రైతులు సైతం భాగస్వామ్యం కావాలని, సోలార్ విద్యుత్ ఉత్పత్తి వల్ల రైతులకు లాభదాయకమని జిల్లా ఎన్ పి డి సి ఎల్ ఎస్.ఈ బొంకూరి సుదర్శనం అన్నారు.మండలంలోని చౌలమద్ది గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ కు ఆరపేట లో నిర్మించిన 1మెఘావాట్ పిఎంకుసుమ్ సోలార్ ప్లాంట్ నుండి విద్యుత్ అనుసంధానం చేయగా.. జగిత్యాల ఎన్పీడీసీఎల్ ఎస్ఈ బొంకూరి సుదర్శనం గ్రిడ్ కు శనివారం విజయవంతంగా అనుసంధానం చేసి సాంకేతిక పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఈ సుదర్శనం మాట్లాడుతూ..రైతులు తమ పంట పొలాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడానికి పీఎంకుసుమ్ పథకం ఎంతో లాభదాయకమని,ఇందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పుష్కలమైన అవకాశాలు కల్పిస్తున్నాయని,వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అలాగే తెలంగాణ రాష్ట్రంలో నేటి వరకు అన్నదాతగా ఉన్న రైతన్న విద్యుత్ ప్రదాతగా మారి హరితఇంధన ఉత్పత్తిలో భాగస్వామ్యం కావడం సంతోషకర మైన విషయం అని, జగిత్యాల జిల్లాలో మొత్తం 23 దరఖాస్తుదారుల్లో నేటి వరకు మొత్తం ఐదు పీఎం కుసుమ్ సోలార్ ప్రాజెక్టులు గ్రిడ్ కు అనుసంధానం జరిగాయని,వీటి సామర్థం 5 మెగావాట్లు అని పేర్కొన్నారు.రెడ్కో జిల్లా మేనేజర్ దురిశెట్టి మనోహర్ మాట్లాడుతూ.. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మొత్తం 95 మంది రైతులు ఈ పథకం కింద నమోదు చేసుకొని 125.9 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఎన్పీడీసీఎల్ సంస్థతో 25 ఏండ్ల కొరకు పీపీఏ అగ్రిమెంట్లు చేసుకున్నారని,వారు ఉత్పత్తి చేసిన ప్రతీ యూనిట్ కు రూ.3.13 చొప్పున డిస్కం చెల్లిస్తుందని తెలిపారు.ఇప్పటివరకు 11 ప్లాంట్లు 15 మెగావాట్ల సామర్థంతో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించాయని పేర్కొన్నారు.ఒక మెగావాట్ సోలార్ ప్లాంట్



నుండి రోజుకు సుమారు 4500 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని, ఏటా 16 లక్షల యూనిట్లకు పైగా జరిగే ఉత్పత్తి పై మొత్తం రూ.56 లక్షల ఆదాయం సమకూరుతుందని,ఒక మెగావాట్ ప్లాంటుకు రూ.3.5 కోట్లు ఖర్చు అవుతుందని,బ్యాంకర్లు 85 శాతం పెట్టుబడి సమకూరుస్తున్నారని, తమ పెట్టుబడి పదేళ్లలో వాపసు వస్తుందని,అగ్రిమెంట్లు చేసుకున్న రైతులు త్వరితగతిన పనులు పూర్తి చేసి సెప్టెంబర్ నెలాఖరులోపు ఉత్పత్తి ప్రారంభించాలని రెడ్కో మేనేజర్ మనోహర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డిస్కం డీఈలు మధుసూదన్, గంగారాం, శ్రీనివాస్ గౌడ్, ఏడీఈ లు రవి, శ్రీధర్, జీటి వెంకటేశ్వర్లు,ఏఈలు బండారి రమేష్,శ్రీనివాస్,జ్యోతి, ప్లాంట్ యజమాని పుదుకరం నరసింహారెడ్డి, ఏలేటి నరేందర్ రెడ్డి, హర్షిత్ ఇన్ఫ్రా సురేందర్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

❑ కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్

మెట్పల్లి డివిజన్, ప్రభాతవార్త:





మెట్పల్లి ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆస్పత్రి వైద్యులను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కోరారు.శనివారం మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రిని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలో రోగులకు అందు తున్న వైద్యసేవలు, మందుల లభ్యత,వైద్య సిబ్బంది పనితీరు, పారిశుద్ధం, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులతో ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడి, వైద్య సేవలు ఎలా అందు తున్నాయి,ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, అవసరమైన మందులు,వైద్యపరీక్షలు అందుతున్నాయా... అని రోగులను అడిగి తెలుసు కున్నారు.ఆసుపత్రిలో రక్త పరీక్షలు, ఎక్స్ రే సేవలు సక్రమంగా అందడం లేదని పలువురు రోగులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎమ్మెల్యే సంజయ్ వెంటనే డీఎంహెచ్ఓతో ఫోన్లో మాట్లాడి సమస్యను వివరించారు. ఆసుపత్రిలో అవసరమైన అన్ని వైద్య పరీక్షలు, ముఖ్యంగా రక్త పరీక్షలు, ఎక్స్రే సేవలు నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వైద్యం కోసం వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.ఆసుపత్రిలో అవసరమైన మౌలిక వసతులు, వైద్య పరికరాలు, మందులు తదితర సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే సంజయ్ తెలిపారు. రోగులకు అందుతున్న సేవల విషయంలో నిరక్ష్యం వహిస్తే సహించేది లేదని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా నిరంతరం పర్యవేక్షిస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ నాయకులు ఆకుల ప్రవీణ్, జావిద్ కిషోర్, మొరపు తేజ తదితరులున్నారు.

## జలసరి పనులు వేగవంతంగా నిర్వహించాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఎలినినో ప్రభావ నేపథ్యంలో గంభీరావుపేట మండలంలో తలపెట్టిన జలసరి పనులు వేగవంతంగా నిర్వహించాలని మండల అభివృద్ధి అధికారి అనుముల రాజేందర్ సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బోర్ వెల్ రీఛార్జి పిట్స్ సందర్శించి, జలసరి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎల్ నినో ప్రభావము ఉన్నందున గ్రామాల్లో బోర్ వెల్ రీఛార్జి పిట్స్, ఫామ్ పాండ్సు, ఫిష్ పాండ్స్, పనులను ఎక్కువ లేబర్ ని పెట్టి పనులు వేగవంతంగా నడిపించాలని కోరారు. సమావేశంలో ఏపీవో అరుణ, ఏపీఎం జయసుధ,



టెక్నికల్ అసిస్టెంట్స్ భార్గవాచారి, శ్రీ వాణి, నవీన్, సీసీలు సురేందర్, లావణ్య, వనిత, క్షేత్ర సహాయకులు శంకర్, దేవయ్య, రాజం, మహేష్, అనిల్, విజయ్, ఎల్లయ్య లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

మెట్పల్లి వార్త



## ఆలయ అభివృద్ధికి ఎంపీ నిధులు

మెట్పల్లి డివిజన్, ప్రభాతవార్త:



మెట్పల్లి పట్టణంలోని బోయవాడ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి ఎంపీ ధర్మపురి అరవింద్ నిధుల నుంచి రూ.2 లక్షలు మంజూరయ్యాయి.ఈ మేరకు శనివారం ఆలయ పాలకవర్గ సభ్యులకు మంజూరు ప్రొసీడింగ్ పత్రాన్ని బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అనూప్‌రావు, పట్టణ అధ్యక్షుడు ధోనికెల నవీన్ అందజేశారు. ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించిన ఎంపీ ధర్మపురి అరవింద్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి జుంగుల అనిల్ గౌడ్, బత్తుల జగదీశ్వర్, కలికోట శ్రీకాంత్, మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బొడ్ల ఆనంద్, పట్టణ ఉపాధ్యక్షుడు లోలపు అనిల్, భోగ దత్తు, కౌన్సిలర్లు ధర్మపురి వేణుగోపాల్, కోయల్కర్ లింగేశ్వర్, ఐటీ సెల్ కన్వీనర్ పాసికంటి శ్రీనివాస్, రాంపల్లి రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎశమేని గణేష్‌కు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ సన్మానం

మెట్పల్లి డివిజన్, ప్రభాతవార్త:



ఇటీవల జరిగిన ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా మహాసభల్లో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎశమేని గణేష్, సంయుక్త కార్యదర్శి ఎండి ఉస్మాన్, కౌన్సిల్ సభ్యుడు కాతా వినయ్‌లను శనివారం మెట్పల్లి పట్టణం లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ..ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎశమేని గణేష్ నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా కార్మికుల సమస్యల పరిష్కారానికి మరింత బలంగా కృషి చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.నూతనంగా ఎన్నికైన నాయకులకు మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,ఆకుల ప్రవీణ్,మొరపు చిరంజీవి,వాజీద్ ,మాజీ కౌన్సిలర్, బంగారుకాళ్లకిషోర్,జియా,ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత టెక్స్ టైల్ కో ఆర్డినేషన్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



సిరిసిల్ల లో ఈ నెల 23న జరిగే అఖిలభారత టెక్స్ టైల్ కో ఆర్డినేషన్ కమిటీ సమావేశానికి పవర్లూమ్ అనుబంధ కార్మికులు హాజరై,విజయవంతం చేయాలని కరపత్రాలను సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి తో కలిసి జిల్లా కార్యదర్శి కోడం రమణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కుడికియాల కనకయ్య,మూషం శంకర్,కోడం వేణు,అవధూత హరిదాస్,సామల నరసయ్య,బొద్దుల నరేందర్,గోవిందు లక్ష్మణ్, అన్నల్దాస్ గంగాధర్,అంబదాసు,రామ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు..

# సమన్వయంతో భూముల రీసర్వే పూర్తి చేయాలి

- భూ భారతి, సాదాబైనామా, ఎస్ఐఆర్ పై ప్రత్యేక దృష్టి సారించాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష

**సిరిసిల్ల బ్యూరో,ఆగస్టు 22,ప్రభాతవార్త:**



జిల్లాలో భూముల రీ సర్వే ప్రక్రియను రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.భూముల రీసర్వే ప్రక్రియ, భూ భారతి, సాదాబైనామా, ఎస్ ఐ ఆర్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం సమీక్ష నిర్వహించారు. భూముల రీ సర్వే ప్రక్రియ,వివిధ అంశాలపై తహసీల్దార్లు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికా రులను అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఇప్పటికే సర్వే చేసిన గ్రామాల రికార్డులు సంబంధిత తహసీల్దార్లకు అందజేయాలని ఆదేశించారు. భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పక్కాగా సేకరించాలని, లక్ష్యం నిర్దేశించుకుని, రీ సర్వే పూర్తి పారదర్శకతతో చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో సర్వే చేసే ముందు ఆయా భూముల సర్వే నంబర్ల వివరాలు జీపీఓలు, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శుల ద్వారా భూముల సమాచారం చేరవేయాలని తెలిపారు. గ్రామ సరిహద్దుల రీ సర్వే, ఇతర పనులను తహసీల్దార్లు



క్షేత్రస్థాయిలో నిత్యం పరిశీలించాలని సూచించారు. గ్రామ సరిహద్దుల రీ సర్వే చేసేప్పుడు అటవీ శాఖ అధికారులు పాల్గొనేలా చూడాలని ఆదేశించారు. సర్వే పూర్తి వివరాలు క్షేత్రస్థాయి, రికార్డులలో పరిశీలించిన తర్వాత మిగతా ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల గుర్తింపు, పరిరక్షణ పక్కాగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి తహసీల్దార్ తమ పరిధిలోని కార్యాలయ సిబ్బంది, సర్వే అధికారులతో భూముల రీ సర్వే, భూ భారతి, సాదాబైనామా,ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని తెలిపారు. కుల, ఆదాయ, ఇతర ధృవీకరణ పత్రాలు నిర్ణీత సమయంలో జారీ చేయాలని సూచించారు. ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కింద జిల్లాలో నో మ్యాపింగ్ ఓటర్లు, అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. షెడ్యూల్ రూపొందించి.ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్,కలెక్టరేట్ పర్యవేక్షకులు,ఆయా మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలి

- దొంగతనాల నివారణకు ప్రత్యేక కార్యచరణ రూపొందించాలి
- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే
- గంభీరావుపేట పోలీస్ స్టేషన్ తనిఖీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా జవాబుదారీతనంతో పోలీసు అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అధికారులను ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారము గంభీరావుపేట మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ను తనిఖీ చేశారు. పోలీస్ సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు.వారు ప్రదర్శించిన ఫుట్‌డ్రిల్, లాఠీ డ్రిల్ను పరిశీలించి అభినందించారు. అనంతరం స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, పెట్రోలింగ్ నిర్వహణ, రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించారు. ప్రజలకు అందిస్తున్న పోలీసు సేవలపై ఆరా తీసి, కేసుల విచారణలో త్వరగతిన దర్యాప్తు, సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత దృక్పథం అవసరమని తెలిపారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించారు. పోలీస్ స్టేషన్లలో డేటా నమోదు, దర్యాప్తు ప్రక్రియలో పారదర్శకత, నేరాల నియంత్రణలో సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించేందుకు సీసీటీఎన్ఎస్ లో అందుబాటులోకి



వస్తున్న అధునాతన సాంకేతిక పద్ధతులను సిబ్బంది అందిపుచ్చుకోవాలని కోరారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిరంతరం సైబర్ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.దొంగతనాల నివారణ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని దొంగతనం కేసుల ఛేదనపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, నేరస్తులను పట్టుకోవడంలో అవసరమైతే ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని కేసులను చేదించాలన్నారు. రికవరీ శాతం పెంచి బాధితులకు వారి సొత్తును తిరిగి అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.స్టేషన్ పరిధిలో గ్రామాల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేయాలని,డయల్-112కు ఫోన్ రాగానే పెట్రోలింగ్, బ్లూ కోల్ట్ సిబ్బంది సంఘటనా స్థలానికి వేగంగా చేరుకుని బాధితులకు తక్షణ సహాయం అందించాలని సూచించారు. స్టేషన్ పరిధిలో అనుమానితులు, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతర నిఘా ఉంచి తరచూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై కఠినంగా వ్యవహరిస్తు, ప్రత్యేక నిఘా కొనసాగించాలన్నారు. యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ శ్రీకాంత్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి

- జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



పరిసరాలను పరిశుభ్రత పాటించాలని జిల్లా ఎస్పీ మహేష్ బిగితే అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన పరిశుభ్రత, వనమహోత్సవ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పాల్గొని పోలీస్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. పరిసరాల్లోని చెత్త, పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు.అనంతరం . పచ్చదనం పెంపొందించేందుకు వివిధ రకాల మొక్కలను నాటారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా, పచ్చదనంతో ఆహ్లాదకరమైన వాతావరణంగా తీర్చిదిద్దడం ద్వారా పోలీస్ సిబ్బందితో పాటు



కార్యాలయానికి వచ్చే ప్రజలకు సైతం మంచి వాతావరణం కల్పించవచ్చని తెలిపారు.మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఆర్.ఐ లు మధుకర్, సురేష్, రమేష్, సి.ఐ లు మొగిలి, మధుకర్, ఎస్.ఐ లు కిరణ్ కుమార్, ఆర్.ఎస్.ఐ లు రాజు, శ్రవణ్ , సాయికిరణ్, దిలీప్,రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

# జలసిరి పనులు పరిశీలన

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:**



విబిజి రామ్ జీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాల పెంపుదల,నీటి సంరక్షణ లక్ష్యంగా చేపట్టిన జలసిరి కార్యక్రమం పనులను శనివారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) అధికారి లక్ష్మీనారాయణ పరిశీలించారు.తంగళ్లపల్లి మండలం దేశాయిపల్లి గ్రామంలో జలసిరి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న ఫారం పండ్ పనులను ఆయన క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం వల్ల తలెత్తే కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం జలసిరి కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా భూగర్భ జలాల మట్టాలను పెంచడం, వ్యవసాయానికి నీటి లభ్యతను మెరుగుపరచడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీడీ నరసింహులు,డిఏఓ అష్టల్ బేగం,ఎంపీడీవో రమేష్,ఏపీవో,జేఈ రాజనర్సయ్య, ఏపీ సంజీవ్ కుమార్,సర్పంచ్ కంకణాల రజిత రమేష్,ఉపసర్పంచ్ సిరిసిల్ల సురేష్,వార్డు సభ్యులు, బీజేపీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్‌రావు, మండల కార్యదర్శిసలీం, టిఏ సుష్మ,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజాబహదూర్ వెంకటరామిరెడ్డి విగ్రహ ఆవిష్కరణ

**ముస్తాబాద్ ప్రభాతవార్త:**



మహిళల విద్య కోసం, సమాజ సేవాకోసం,విశేష కృషి చేసిన రాజాబహదూర్ వెంకట రామిరెడ్డి విగ్రహ ఆవిష్కరణ ను శనివారం ముస్తాబాద్ లో మండల రెడ్డి సంఘం అధ్యక్షులు కుంబాల మల్లారెడ్డి ఆధ్వర్యములో రాజాబహా దూర్ వెంకటరామిరెడ్డి విగ్రహాన్ని బిఆర్ఎస్ నాయకులు తాటిపత్రి జీవన్ రెడ్డి ఆవిష్కరించారు.అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు.ఎఎంఆర్ గార్డెన్ లో నిర్వహించిన సభలో ముఖ్య అతిథులు జీవన్ రెడ్డి మాట్లాడుతూ కలిసి వుంటే కలదు సుఖం అనే నానుడి నేడు ప్రతి ఒక్కరు ఆచరిస్తే సాధించనిది ఎది వుండదని పేర్కొన్నారు.సమాజములో ఎవరికి ఆపద వచ్చినా ముందుడేది రెడ్డి సామాజిక వర్గమేనని అన్నారు.రెడ్డిలకు అత్యంత ప్రాధాన్యత వుందని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసింది రెడ్డి సామాజిక వర్గమేనని కొనియాడారు.ముస్తాబాద్ మండలములో వివిధ గ్రామాల నుండి విచ్చేసిన రెడ్డి సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమములో ముస్తాబాద్ గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి,ఉప సర్పంచ్ విజయ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల బాల్ రెడ్డి,ఆత్మ కమిటీ చైర్మన్ కొండము రాజిరెడ్డి,రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు గుండారపు కృష్ణరెడ్డి,మండల సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ ఎమ్మల్యే మోహన్ రెడ్డి,నరసింహ రెడ్డి, శ్రీనివాస రెడ్డి,కొండల్ రెడ్డి,మంద బాల్‌రెడ్డి,వెంకట్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,కేకే మహేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల అల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా ఆరెంజ్ కార్నివల్

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



విద్యార్థులలో చదువుతో పాటు సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాల పట్ల అవగాహన పెంచి, వారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల నిర్వాహకులు అన్నారు. జగిత్యాల పట్టణంలోని శివ వీధిలో గల అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో పాఠ్యాంశ ప్రణాళికలో భాగంగా నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులకు నిర్వహించిన "ఆరెంజ్ కార్నివల్" (ఆరెంజ్ డే) ఉత్సవాలు ఎంతో ఉత్సాహభరితంగా సాగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రతినిధులు మాట్లాడుతూ.. ఆరెంజ్ రంగుకు ప్రత్యేక స్థానం ఉందని, అది ఉత్సాహం, ఆనందం, శక్తి మరియు సృజనాత్మకతకు సంకేతమని పేర్కొన్నారు. చిన్నతనంలోనే వర్ణాల ప్రాముఖ్యతను తెలియజేసేందుకు వివిధ రకాల ఆరెంజ్ రంగు వస్తువులను ప్రదర్శించి, పిల్లల చేత వాటి పేర్లను చెప్పించారు. ఆరెంజ్ రంగు విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, ధైర్యం, చైతన్యాన్ని నింపడంతో పాటు సానుకూల ఆలోచనలు, చురుకుదనాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. పాఠ్యాంశ ప్రణాళికలో భాగంగా పిల్లల సమగ్ర వికాసానికి ఇలాంటి అనేక సృజనాత్మక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.కార్నివల్ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని ఆరెంజ్ రంగు వస్తువులతో ఎంతో సుందరంగా అలంకరించారు. చిన్నారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ ఎల్. రమణ

సారంగాపూర్, ప్రభాత వార్త

సారంగాపూర్ మండలంలోని శనివారం రంగంపేట, ఒడ్డెర కాలనీకి చెందిన రెండు కుటుంబాలను ఎమ్మెల్సీ ఎల్. రమణ పరామర్శించారు. ఇటీవల గల్ఫ్ దేశమైన దుబాయ్‌లో ప్రమాదవశాత్తు మృతి చెందిన అలకుంట రాజు కుటుంబ సభ్యులను, అలాగే గుండెపోటుతో మృతి చెందిన మద్దెల అనంతరావు కుటుంబ సభ్యులను ఈరోజు ఆయన కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారికి ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్సీ ఎల్. రమణ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు తేలు రాజు, అనంతుల గంగారెడ్డి, మాజీ పాక్స్ చైర్మన్ సాగి సత్యంరావు, బోదాసు రామానుజం, బాపి రాజు సర్పంచ్ ఆకుల రమేష్, ఉప సర్పంచ్ చల్ల మల్లేశం, మాజీ సర్పంచ్ వెంకటేష్, గడ్డం లక్ష్మీపతి, వొళ్ళెం మల్లేశం, కాసు రాజం, చిర్ర గంగరాజు, పల్లెపు శ్రీను, పల్లెపు భీమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల మరమ్మతులకు

### నిధుల మంజూరుకై ఎమ్మెల్సీ ఎల్.రమణకు విన్నపం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో శితిలావస్థకు చేరిన పురాతన దేవాలయాల పునర్నిర్మాణానికి,మరమ్మతులకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని కోరుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్.రమణకు జాబితాపూర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కందుల లాస్య శేఖర్ గౌడ్ శనివారం ఎమ్మెల్సీని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి గ్రామంలోని సమస్యను వివరించి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రాచీన శివాలయం హనుమాన్ దేవాలయం ప్రస్తుతం తీవ్ర శిధిలావస్థకు చేరుకున్నాయని, ధూపదీప నైవేద్యాలకు,భక్తుల పూజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.ఆలయాల సంరక్షణ దృష్ట్యా వెంటనే స్పందించి మరమ్మతుల కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.వినతిపత్రంపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ ఎల్.రమణ మాట్లాడుతూ గ్రామాల్లోని దేవాలయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని,శివాలయం,హనుమాన్ ఆలయాల మరమ్మతులకు త్వరలోనే అవసరమైన నిధులు మంజూరు చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చిత్తారి శ్రీనివాస్,కందుల శేఖర్ గౌడ్,దయ్యాల మల్లారెడ్డి, బలుసాని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ తాటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లీడ్ ఇండియా ఫౌం డేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఒక్కరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం,ఎంఈఓ మూలాస గంగాధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి లీడ్ ఇండియా స్టేట్ ట్రైనింగ్ మేనేజర్ తాడూరి శ్రీనివాస్ ఆచార్య పర్యవేక్షకులుగా వ్యవహరించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ ఆచార్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవితంలో లక్ష్య సాధన,మానసిక అభివృద్ధి,మానవతా విలువల ప్రాముఖ్యతను వివరించారు. సరైన పద్ధతిలో ఎలా చదవాలి,ఎలా రాయాలి పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి అనుసరించాల్సిన మెళకువలతో పాటు పలు జీవిత నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ అమ్మనాన్నలు, గురువుల పట్ల గౌరవ మర్యాదలతో నడుచుకోవాలని సూచించారు. శిక్షణలో భాగంగా విద్యార్థులచే వారి తల్లిదండ్రులకు పాదపూజ చేయించడం అందరినీ ఆకట్టుకుంది. ఈ శిక్షణతో విద్యార్థుల్లో విద్యా నైపుణ్యాభివృద్ధి, మానవతా విలువలు పెరుగుతాయని ఎంఈఓ మూలాస గంగాధర్ హర్షం వ్యక్తం చేశారు. సంస్కారవంతమైన విద్యతో పాటు తల్లిదండ్రులకు పాదపూజ చేయించడం అత్యంత ప్రశంసనీయమైన విషయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కూరగాయల చంద్రశేఖర్,లతీఫ్, గంగారం,శ్రీకాంత్,సవిత,సునీత,దేవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకట్రా మారెడ్డి జయంతి వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాజ బహదూర్ వెంకట రామారెడ్డి జయంతి వేడుకలు రెడ్డి జన సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లాలో ఘనంగా నిర్వహించారు దీనికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ బహదూర్ వెంకట్రామిరెడ్డి గతంలో చేసిన అనేక సంఘ సేవ కార్యక్రమాలు, వాటితోపాటు బీద బడుగు బలహీన వర్గాల కోసం తను చేసిన ఆర్థిక సహాయం, రెడ్డిలలో ఆర్థికంగా లేనివారి కోసం చదువు, ఉద్యోగాలలో తన వంతు సహాయ సహకారాలు అనేక సంఘ సేవ కార్యక్రమాలు చేశారని పలువురు కొనియాడారు, తన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరికి కృషి చేయాలని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో రెడ్డి జన సంక్షేమ సంఘం అధ్యక్షులు కొప్పెర వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఉపాధ్యక్షురాలు నాగిరెడ్డి రజిత కోశాధికారి నేరెళ్ల భూమారెడ్డి సంయుక్త కార్యదర్శి ఐలేని ప్రియాంక కార్యవర్గ సభ్యులు సూర జగన్మోహన్ రెడ్డి పడిగెల స్వామి రెడ్డి ఎడమల రాంరెడ్డి సంఘ పెద్దలు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



జగిత్యాల వార్త



# సీనియర్ సిటిజెన్లకు అండగా ఉంటా

-ఎమ్మెల్సీ ఎల్. రమణ

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



సీనియర్ సిటిజెన్లకు అండగా ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ ఎల్. రమణ అన్నారు. శనివారం తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముద్రించిన వృద్ధుల సంరక్షణ చట్టం పిలుపు పుస్తకాలను ఎమ్మెల్సీ ఎల్. రమణ ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ జిల్లా లో నిరాధరణకు గురవుతున్న వృద్ధ తల్లి దండ్రుల కేసుల పరిష్కారం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘాల ప్రతినిధులు చేస్తున్న సేవలను అభినం దించారు.సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లా డుతూ వృద్ధ తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులేనని, నిరాధరణ కు గురవుతున్న వృద్ధులు తమ అసోసియేషన్ ను ఆశ్రయిస్తున్నారని, వారి కొడుకులు, కోడళ్ళను పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తూ పరిష్కరిస్తున్నామని, మారని వారిపై ట్రిబ్యునల్స్ లో ఫిర్యాదు లు చేయిస్తున్నామన్నారు. భాదిత వృద్ధులు తమ అసోసియేషన్ ను సంప్రదిస్తే వారికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు..ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సీ. హన్మంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పూసాల అశోక్ రావు,బొల్లం విజయ్,కార్యదర్శి గౌరి శెట్టి విశ్వ నాథము, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఎం. డీ. ఇక్బల్, కొక్కు నారాయణ, బ్రహ్మ య్య,సయ్యద్ యూసుఫ్,కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షులు వొజ్జెల బుచ్చి రెడ్డి, ధర్మపురి అధ్యక్షులు కే. గంగాదర్,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ వారి సన్నిధిలోఅలరించిన శాస్త్రీయ నృత్యం

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త:



శ్రీ వరలక్ష్మి శుక్రవారం పర్వదిన సంద ర్భంగా రాత్రి జగిత్యాల జిల్లా కేంద్రంలోనిగోవిందుపల్లి నవ దుర్గా ఆలయం లో అమ్మవారి సన్నిధిలో వేద పండితులు శ్రీమాన్ నంబి నరసింహ చార్యులు మోనిక దంపతుల కుమార్తె మోనిఅభినయించిన శాస్త్రీయ నృత్యం ఆద్యంతం భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు కస్తూరి శ్రీనివాస్, అనుమల్ల చంద్రం,కళాశ్రీ అధినేత గుండేటి రాజు, గురువు భవ్య తదితరులు హర్షం వెలిబుచ్చారు.

## రెడ్డి సంఘం భవనానికి నిధులు ఇవ్వాలని ఎమ్మెల్సీకి వినతి



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామానికి చెందిన రెడ్డి సంఘం సభ్యులు ఎమ్మెల్సీ ఎల్.రమణను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సంద ర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అంద జేశారు.అనంతరం పోరండ్ల గ్రామంలో రెడ్డి సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్సీకి వినతిపత్రం సమర్పించారు.దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ, భవన నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బేతి రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడు రంజిత్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి వంగ మధుకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,పడిగేల గంగారెడ్డి,మహిపాల్ రెడ్డి,సంఘ సభ్యులు,పట్టణ కౌన్సిలర్ తోట హరీష్, బిఆర్ఎస్ నాయకులు దయ్యాల మల్లారెడ్డి,వొళ్ళాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు త్వరితగతిన న్యాయం అందడమే లక్ష్యం

**కరీంనగర్ సీపీ గౌష్ ఆలం**

**కోర్టు డ్యూటీ అధికారులతో పోలీస్ కమిషనర్ సమీక్ష సమావేశం**

**వారెంట్ల అమలుకు 'నాట్‌గ్రిడ్' సాంకేతికత వాడాలని ఆదేశం**

**రాబోయే లోక్ అదాలత్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచన**



**కరీంనగర్ క్రైమ్ ప్రభాతవార్త:**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కోర్టు డ్యూటీ అధికారులతో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు విధులు, పెండింగ్ కేసులు, సమన్లు, వారెంట్ల అమలు, పెండింగ్ ట్రయల్ కేసుల పురోగతి, ఈపెట్టీ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల వివరాలను ఆన్‌లైన్ వ్యవస్థల్లో ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేయడం తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు.

**సమర్థత, సమయపాలన ముఖ్యం**

కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు, వారెంట్లను వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సీపీ సూచించారు. కోర్టు డ్యూటీ అధికారులు తమ పరిధిలోని కేసుల సమాచారాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ విధులు నిర్వహించడంలో సమర్థత, ఖచ్చితత్వం, సమయపాలన పాటించాలని ఆదేశించారు.

# అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఎక్స్‌ప్లోరికా విద్యార్థులు

**కరీంనగర్ ఎడ్యుకేషనల్, ప్రభాతవార్త :**



మే 2026లో నిర్వహించిన కేంబ్రిడ్జ్ ప్రైమరీ చెక్‌పాయింట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జ్యోతినగర్, కరీంనగర్‌ఎక్స్‌ప్లోరికా ప్రీమియం స్కూల్ విద్యార్థులను, ఫలితాలు విడుదలైన సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది.విద్యార్థులు ఇంగ్లీష్, గణితం, సైన్స్ విభాగాల్లో అద్భుతమైన ఫలితాలు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. అంతర్జాతీయ స్థాయిలో ఎక్స్‌ప్లోరికా విద్యార్థులు సాధించిన స్థానాలు:.. సైన్స్ - 30వ స్థానం.. గణితం - 32వ స్థానం.. ఇంగ్లీష్ - 32వ స్థానంమూడు విభాగాల్లోనూ 100 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక సత్కార కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డా. ఈ. ప్రసాద్ రావు విద్యార్థులను ఘనంగా సత్కరించి, వారి అత్యుత్తమ ప్రతిభకు గుర్తింపుగా కేంబ్రిడ్జ్ నుంచి అందిన ధృవపత్రాలను వారికి అందజేశారు.పాఠశాల డైరెక్టర్లు రష్మిత, అనుకర్ రావు, ప్రసూన, వి.యు.ఎం. ప్రసాద్, రాకేష్, ప్రాచి, వినోద్ రావు ప్రిన్సిపాల్ శర్మిష్ఠ విద్యార్థులను అభినందిస్తూ, వారి కృషి, పట్టుదల, ప్రతిభను ప్రశంసించారు. విద్యార్థుల తల్లిదండ్రులను కూడా ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. తమ పిల్లలు అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించి సత్కారం పొందడం పట్ల తల్లిదండ్రులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల విజయానికి పాఠశాల అందిస్తున్న ప్రోత్సాహం, సహకారాన్ని వారు అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అభినందించింది. కేంబ్రిడ్జ్ ప్రైమరీ చెక్‌పాయింట్‌లో సైన్స్‌లో 30వ స్థానం, గణితంలో 32వ స్థానం, ఇంగ్లీష్‌లో 32వ స్థానం సాధించడంతో పాటు, మూడు విభాగాల్లోనూ 100 శాతం ఫలితాలు సాధించడం ఎక్స్‌ప్లోరికా కుటుంబం మొత్తానికి గర్వకారణమైన విషయమని పేర్కొంది.విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి, వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దడమే ఎక్స్‌ప్లోరికా ప్రీమియం స్కూల్ లక్ష్యమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.ఎక్స్‌ప్లోరికా ప్రీమియం స్కూల్ విద్యార్థులు భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి, పాఠశాలకు మరింత కీర్తి తీసుకురావాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది.

# పాడె మోసిన కవ్వంపల్లి సత్యనారాయణ

**-తరలివచ్చిన అశేష జనంతి**



**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సుధాగోని లక్ష్మీనారాయణ గౌడ్ (ఎస్ఎల్ గౌడ్) అంత్యక్రియలు శనివారం ఆయన స్వగ్రామంలో అశ్రునయనాల మధ్య ముగిశాయి. ఆయన అంతిమయాత్రకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం తదితరులు ఎస్ఎల్ గౌడ్ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అంతిమయాత్రలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్వయంగా పాడె మోశారు. అంతిమయాత్రలో చివరి వరకు పాల్గొని ఎస్ఎల్ గౌడ్‌కు కన్నీటితో కడపటి వీడ్కోలు పలికారు.ఈ అంతిమ యాత్రలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే కొండూరు సత్యనారాయణ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారి రమేష్, ధ్యావ శ్రీనివాస్ రెడ్డి, బండారి తిరుపతి, బొడ్డు సునీల్, లింగాల శ్రీనివాస్, డీసీసీ ఉపాధ్యక్షులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, నందగిరి రవీం,ద్రచారి, ప్రధాన కార్యదర్శి ముసుకు ఉపేందర్ రెడ్డి, దావు సంపత్ రెడ్డి, సహకార సంఘాల చైర్మన్లు మోరపల్లి రమణారెడ్డి, గోపు మల్లారెడ్డి, ఒగ్గు దామోదర్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, నాగిశెట్టి రాజయ్య, రొంటాల లక్ష్మారెడ్డి, కీసర సంపత్, గాజుల మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ చెన్నబోయిన రవి, పార్టీ నాయకులు పొట్ట శ్రీనివాస్, పోతుగంటి శ్రీనివాస్, టి.కిరణ్,మేడి అంజయ్య,జె.సంపత్, టి.కొమురయ్య, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, శ్రీగిరి రంగారావు, మామిడి అనిల్ కుమార్, పులి కృష్ణ, మర్రి ఓదెలు యాదవ్, బుధారపు శ్రీనివాస్, కందుల అశోక్ రెడ్డి, నాంపల్లి తిరుపతి, పులి ఆంజనేయులు, పొన్నం సత్యనారాయణ గౌడ్, పొన్నం రవిచంద్ర,మాచర్ల అంజయ్య, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, పోలు రాము, రమేష్, రెడ్డిగాని రాజు,రాములు యాదవ్, మన్మోహన్ రావు, రేవెల్లి రాజలింగం,కొరివి అరుణ్ కుమార్, బుర్ర శ్రీధర్ గౌడ్ తోపాటు వివిధ గ్రామాల్లో సర్పంచులు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అద్భుతమైన గుండె చికిత్స ఈసీఎంఓ

**ప్రతి వ్యక్తి గుండె పరీక్షలు చేయించుకోవాలి**

**ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా.దామోదర్ రెడ్డి గౌని**



**కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త:**ప్రాణాంతక గుండె సమస్యలకు చికిత్స చేయడంలో ఈసీఎంఓ ఒక అద్భుతమైన పరికరాలతో కూడిన అద్భుతమైన వైద్య విధానమని హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ యశోద ఆసుపత్రి కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ దామోదర్ రెడ్డి గౌని తెలిపారు. శనివారం పట్టణంలోని యశోద మెడికల్ సెంటర్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రసవ సమయంలో పెరిపార్టమ్ కార్డియో మయోపతి అనే తీవ్రమైన గుండె వైఫల్యానికి గురైన 23 సంవత్సరాల వయసు గల మహిళకు ఎక్స్‌ట్రా కార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేషన్ (ఈసీఎంఓ) అనే అత్యాధునిక సాంకేతికత వైద్య విధానంలో తన స్వీయ పర్యవేక్షణలో వైద్య బృందంతో చికిత్స చేసి ఆమె ప్రాణాలు కాపాడారని ఆయన వివరించారు. మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన సదరు మహిళకు తన రెండవ ప్రసవ సమయంలో గుండె పనితీరు దెబ్బతినే స్థాయిలో తీవ్రమైన సమస్య తలెత్తిందని, రక్తపోటు (బీపీ) చాలా తక్కువకు పడిపోయిందనే సమాచారం అందుకున్న వెంటనే ఆమెను వారి జిల్లా నుండి యశోద హైటెక్ సిటీ ఆసుపత్రికి తరలించామన్నారు. ఆమె యశోద ఆసుపత్రికి చేరుకున్నప్పుడు మూత్రపిండాలు స్పందిం చకుండా మూత్ర విసర్జన ఆగిపోయిందని, ఊపిరితిత్తులు, మెదడుకు తగినంత ఆక్సిజన్ అందలేదని అన్నారు. ప్రాణాలను కాపాడటానికి అవసరమైన ఆక్సిజన్ మార్పిడి, రక్త సరఫరాను మహిళతో పాటు శిశువును కూడా కాపారని తెలిపారు. మధుమేహం, ఫిట్స్ (మూర్ఛ), తక్కువ రక్తపోటు ఉన్న మహిళలు గర్భధారణ సమయంలో ఈసీజీ, టూడీ ఎకో పరీక్షలు చేయించుకోవాలని, 30 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం గుండె పరీక్షలు చేయించుకోవాలని సలహా ఇచ్చారు.

కరీంనగర్ వార్త

# సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**పేద ప్రజల పక్షపాతిగా పోరాడి, కార్మికుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహోన్నతమైన కమ్యూనిస్టు యోధుడు, మేధావి సురవరం సుధాకర్ రెడ్డి ఆశయాలను, లక్ష్యాలను కొనసాగించాలని సిపిఐ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.శనివారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ, సురవరం సుధాకర్ రెడ్డి కుటుంబమంతా కమ్యూనిస్టు భావజాలం, అభ్యుదయ భావాలతో నిండి ఉందని తెలిపారు. ఆయన పెద్దనాన్న సురవరం ప్రతాప రెడ్డి నిజాం కాలంలో గోల్కొండ పత్రికను స్థాపించారని, సాయుధ పోరాట సమయంలో ఆయన కుటుంబం పోరాటంలో ఉందన్నారు. ఆ వారసత్వాన్ని సుధాకర్ రెడ్డి పుణికిపుచ్చుకున్నారని కొనియాడారు. విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్ నాయకునిగా ప్రస్థానం ప్రారంభించి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా, ఆ తర్వాత జాతీయ ప్రధాన కార్యదర్శిగా అంచెలంచెలుగా ఎదిగారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్, టేకుమల్ల సమ్మయ్య, న్యాలపట్ల రాజు, సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి గడిపే మల్లేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, పైడిపల్లి రాజు, బామండ్లపెల్లి యుగేందర్, మచ్చ రమేష్, దుడ్డేల సమ్మయ్య, బోనగిరి మహేందర్, బూడిద సదాశివ, పిట్టల శ్రీనివాస్, నాయకులు నునావత్ శ్రీనివాస్, అల్లేపు రాజు, సదానందం,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:**

మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకలను కరీంనగర్‌లోని కళాభారతిలో చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జీవితంలో తొలిసారిగా ఒక నటుడి జన్మదిన వేడుకల్లో పాల్గొంటున్నానని, అది చిరంజీవి పుట్టినరోజు కావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. నటనపై ఆసక్తి ఉన్న యువతను ప్రోత్సహించేలా కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. 70 ఏళ్ల దాటినా యువకుడిలా ఉత్సాహంతో చిత్రాల్లో నటిస్తూ ప్రజల మనసులు గెలుచుకుంటున్నారని చిరంజీవిని కొనియాడారు. రాజకీయాల్లోనూ సేవలందించిన ఆయన తిరిగి సినీ రంగంలోకి వచ్చి మంచి సందేశాత్మక చిత్రాలను అందిస్తున్నారని అన్నారు. చిరంజీవి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. మెగాస్టార్ చిరంజీవి హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్, ఫ్రెండ్స్ కల్చరల్ అకాడమీ, ఏజీ బ్యూటీ హబ్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పలు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అభిమాన సంఘం ప్రతినిధులు సొల్లు అజయ్ వర్మ, మిలీనియం శ్రీనివాస్, మిడిదొడ్డి కపిల్ మాధవ్, తంగళ్ల జంగం, కెమెరామెన్ రవి, కేదార్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.



# అక్షర యోధుల కన్నెర్ర.. ప్రజాస్వామ్య స్తంభంపై కక్షసాధింపు తగదు

- హుజురాబాద్‌లో మిన్నంటిన జర్నలిస్టుల అర్ధనగ్న నిరసన
- 7వ రోజుకు చేరిన రిలే దీక్షలు..
- విలేకరుల న్యాయపోరాటానికి బిసి జేఏసి సంపూర్ణ సంఘీభావం

జమ్మికుంట / హుజురాబాద్, ప్రభాతవార్త:





అర్హులైన పాత్రికేయులకు ఇళ్ల స్థలాల కేటాయింపులో న్యాయం చేయాలని, న్యాయస్థానంలో దాఖలు చేసిన అక్రమ పిటిషన్లను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో జర్నలిస్టులు చేపట్టిన ఆందోళన తీవ్రరూపం దాల్చింది. శనివారంతో ఏడో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షల సందర్భంగా విలేకరులు చొక్కాలు విప్పి అర్ధనగ్న ప్రదర్శనతో వినూత్నంగా నిరసన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు గూడూరు స్వామిరెడ్డి అనుసరిస్తున్న నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా నినదిస్తూ చౌరస్తాను హోరెత్తించారు. జర్నలిస్టుల సంక్షేమానికి మోకాలడ్డుతూ కోర్టులో వేసిన పిటిషన్‌ను బేషరతుగా ఉపసంహరించుకోవాలని, కుట్రపూరిత రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు. సమాజ హితం కోసం నిరంతరం పనిచేసే పాత్రికేయుల హక్కులను కాలరాస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని స్పష్టం చేశారు.

**కలం ఆగ్రహిస్తే ఏ శక్తి తట్టుకోలేదు: చందుపట్ల జనార్ధన్**

దీక్షా శిబిరాన్ని సందర్శించి పూర్తి మద్దతు ప్రకటించిన బిసి జేఏసి గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ... నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే విలేకరులు తమ కనీస హక్కుల కోసం నడిరోడ్డుపై బైఠాయించాల్సి రావడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటన్నారు. సమాజానికి దిక్సూచిలా నిలిచే కలం యోధుల గళాన్ని అణచివేయడం ఎవరి వల్లా కాదని హెచ్చరించారు.రచ్చకెక్కి విమర్శలు చేసుకోవడం మాని, బాధ్యతాయుతమైన అధికారిక వేదికలపై చర్చించి సమస్యకు తక్షణ ముగింపు పలకాలని సూచించారు. గతంలో తీవ్ర వివాదాస్పదమైన డంపింగ్ యార్డు సమస్యను ప్రజాప్రతినిధులు సమష్టిగా ఎలాగైతే పరిష్కరించారో, అదే చిత్తశుద్ధితో నియోజకవర్గ నాయకులు చొరవ చూపి జర్నలిస్టుల స్థలాల వివాదాన్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్థలాల కేటాయింపులో ఎలాంటి సాంకేతిక సమస్యలున్నా సరిదిద్దుకోవడానికి జర్నలిస్టులే సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. జర్నలిస్టుల న్యాయమైన పోరాటం ఫలించేంత వరకు బీసీ జేఏసీ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

**తరలివచ్చిన ప్రజా సంఘాల నేతలు....** ఈ నిరసన కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి వీరస్వామి, మండల కార్యదర్శి కోయల్ కార్ దుర్గాజి, ప్రొఫెసర్ తడకమళ్ళ శేఖర్, బిసి జేఏసి అధ్యక్షులు సందెల వెంకన్న, నాయకులు ఇప్పకాయల సాగర్, మామునూరి ప్రవీణ్, దేవస్థానం ప్రియదర్శిని, సంఘం సత్యనారాయణ, పంజాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని జర్నలిస్టులకు మద్దతు తెలిపారు. స్థానిక విలేకరులు భారీ సంఖ్యలో దీక్షలో పాల్గొన్నారు.

# గ్రామాల్లో సమస్యలు తీరుస్తాం..గడ గడపకు అభివృద్ధి,పథకాలు అందజేస్తా

- సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రణవ్

వీణవంక, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ఇంటింటి కి వెళ్లి అందించి,అభివృద్ధి ,సంక్షేమ పథకాలతో పాటు గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానాని కాంగ్రెస్ హుజురాబాద్ నియోజక వర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు.శనివారం వీణవంక మండలము లోని బేతిగల్, వల్భాపూర్, నర్సింగాపూర్,వీణ వంక,నర్సింగాపూర్,హిమ్మత్ నగర్, శ్రీరాముల పేట,చల్లూరు,ఎలబాక,ఘనముక్కుల,మల్లన్నపల్లి తో పాటు 18 గ్రామాల్లో ని వారు వివిధ కారణాలతో అనారోగ్యాలతో బాధపడుతూ చికిత్స నిమిత్తం ఖర్చుల కోసం ముఖ్య మంత్రి సహానిధికి దరఖాస్తుచేసుకోగా ,పైగ్రామాల లో 51 మందికి 90 లక్షల పై చిలుకు మంజూరీ కాగా దీనికి ముఖ్య అతిథిగా హాజరై స్వయంగా ఆయా గ్రామాల నేతల తో కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.చెక్కులు అందుకుంటున్న క్రమములో లబ్ధిదారులు ఆపద, కష్ట సమయాలలో మమ్మల్ని ఆదుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలుపుతూ తమ సంతోషాన్ని తెలుపుతున్నారని అన్నాడు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వావినీల సత్యనారాయణ,మండల



కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్, సీనియర్ నేతలు కర్ర భగవాన్ రెడ్డి,సాహెబ్ హుస్సేన్, గంగాడి తిరుపతి రెడ్డి,సర్పంచుల ఫోరం అధ్యక్ష, ప్రధానకార్యదర్శి గిల్లు శ్రీనివాస్,జడల శ్రీకాంత్,మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య,డైరెక్టర్ సునీల్ ,విండో డైరెక్టర్ సమ్మీ రెడ్డి, నేతలు చొక్కారావు, మందారపు నరేష్, కుర్మిండ్ల తిరుపతి, గెల్లు కొమురయ్య,మిరియాల సమ్మిరెడ్డి సర్పంచ్‌లు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, మహేష్ లతో పాటు వివిధ గ్రామాల నేతలు,కార్య కర్తలు పాల్గొన్నారు.

## పట్టు పరిశ్రమతో రైతులకు నిరంతర ఆదాయం

హుజురాబాద్ టౌన్,ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వ మేరా రేశం మేరా అభిమాన్ 2.0 కార్యక్రమంలో భాగంగా సింగాపూర్ గ్రామ రైతు వేదికలో పట్టు పరిశ్రమను లాభదాయక వృత్తిగా చేపట్టడంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సింగాపూర్, పరిసర గ్రామాల నుండి 68 మంది రైతులు పాల్గొన్నారు. సదస్సులో కేంద్ర పట్టు పరిశ్రమ బోర్డు శాస్త్రవేత్త డి. డాక్టర్ గులాబ్ ఖాన్ మాట్లాడుతూ... నూతన మల్బరీ రకాలు (ఏజీబీ8, జీ2, జీ4, ఎస్134), అధిక దిగుబడినిచ్చే సంకర జాతి పట్టు పురుగులు (టీటీ21 టీటీ54, ఎంవీ1 ఎస్8) సాగు చేయడం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. పట్టు పరిశ్రమ శాఖ జిల్లా నోడల్ అధికారి బానోత్ వెంకన్న మాట్లాడుతూ... ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని సమగ్ర వ్యవసాయంలో పట్టు సాగును చేపట్టాలని



కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మా డైరెక్టర్ చత్రు నాయక్, వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త డాక్టర్ మధుకర్ రావు, సహాయ వ్యవసాయ సంచాలకులు జి. సునీత, వ్యవసాయ అధికారి భూమిరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారిణి సౌమ్య, ఆత్మా వనరుల ప్రతినిధి ప్రవంతి, రైతులు పాల్గొన్నారు.

## నియోజక వర్గ ఇంచార్జికి...సర్పంచ్ వినతి

వీణవంక, ప్రభాతవార్త:

వీణవంక మండలము బేతిగల్ గ్రామానికి హుజురాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఒడితల ప్రణవ్ శనివారం ఇంటింటికి సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధి దారులకు అందజేసేందుకు రాగా గ్రామ సర్పంచ్ చొప్పరి సారమ్మ సారయ్య లు ఆయన మర్యాద పూర్వకంగా కలికి బేతిగల్ నుండి పోతిరెడ్డి పేట వరకు నూతన రోడ్డు ను బేతిగల్ నుండి ఆముదాలపల్లి వరకు రోడ్డు,బేతిగల్ నుండి మా చెరువు వద్ద గల కల్వర్టుకు నిధులు మంజూరు చేయించాలని కోరగా సానుకూలంగా స్పందించారు.



హుజూరాబాద్ వార్త



## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ, బస్టాండ్ లో కేక్ కటింగ్

కమలాపూర్ , ప్రభాతవార్త:



పద్మవిభూషణ్ మెగాస్టార్ కొణిదెల చిరంజీవి 71వ జన్మదిన వేడుకలను కమలాపూర్ లో ఘనంగా నిర్వహించారు.కమలాపూర్ మండల ఆంజనేయపుత్ర ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి అభిమానులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మొదటగా హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రిని అభిమానులు సందర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం కమలాపూర్ బస్ స్టాండ్ ప్రాంగణంలో మెగాస్టార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మెగాస్టార్ పుట్టినరోజు కేక్ ను భారీగా కట్ చేసి అభిమానులు ఒకరికొకరు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా "మెగాస్టార్ చిరంజీవికి జై" అంటూ నినాదాలతో ఆ ప్రాంగణం మార్మోగింది.ఈ వేడుకలు మండల అధ్యక్షుడు గట్టు నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మెగాస్టార్ చిరంజీవి కేవలం వెండి తెరపైనే కాదు, నిజ జీవితంలో కూడా ఎంతో మందికి ఆదర్శం. సినీ రంగంలో తిరుగులేని స్థానం సంపాదించడంతో పాటు రక్తదానం, కంటి దానం లాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. అలాంటి మహానుభావుడి పుట్టినరోజును సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం మాకు చాలా గర్వంగా ఉంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో అభిమానులు పుల్ల శ్రీనివాస్, కటుకూరి దేవేందర్ రెడ్డి, వెనిశెట్టి శివకుమార్, నూక రమేష్, కాటం తిరుపతి, బాగాది రాజేందర్, వెంగళ రాము, మొగిలిచర్ల రాంబాబు, కాల్వ కుమార్ తదితర అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నారాయణపూర్ ముంపు గ్రామ ప్రజలపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- రామడుగు మండల బిఆర్ఎస్ మండలఅధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి

రామడుగు, ప్రభాతవార్త:

నారాయణపూర్ గ్రామప్రజల న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్న వారిపై పోలీసులు అక్రమ కేసులు పెట్టడం, లాఠీచార్జ్ చేయడం సరికాదని రామడుగు మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి ఒక ప్రకటన లో పేర్కొన్నారు.పోలీసుల లాఠీచార్జ్‌లో షహీనా అనే మహిళ కాలు విరిగిందని,మరో మహిళ స్పృహకోల్పోయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ఆయన పేర్కొన్నారు. నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటిస్తామని గతంలో ఇచ్చిన హామీని ఎమ్మెల్యే సత్యం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలపై కేసులు పెట్టడం, పోలీసులతో లాఠీచార్జ్ చేయించడం ద్వారా సమస్య పరిష్కారం కాదన్నారు.మా మీద ఎన్ని కేసులు పెట్టినా, జైలుకు పంపినా ప్రజల కోసం పోరాడేందుకు సిద్ధంగా ఉన్నారని, నారాయణపూర్ ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. సమస్య పరిష్కారం కాకపోతే కలెక్టరేట్, ముఖ్యమంత్రి నివాసం, ఎమ్మెల్యే నివాసం ముట్టడికి కూడా వెనుకాడబోమని, న్యాయమైన డిమాండ్ నెరవేరే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆ గ్రామ ప్రజల పక్షాన, బిఆర్ఎస్ పార్టీ వారి వెంట ఉంటుందని హెచ్చరించారు.

# తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగవద్దు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
### త్షాగునీటి పనుల పురోగతిపై కలెక్టరేట్‌లో ఉన్నతాధికారుల సమీక్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. శనివారం ఐడీఓసీలో తాగునీటి సరఫరా మరియు నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి అవసరాలను ముందుగానే గుర్తించి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో ప్రతిపాదించిన పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అనుమతులు త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఏర్పడే లీకేజీలు, చిన్నపాటి మరమ్మతులను పెండింగ్‌లో ఉంచకుండా



తక్షణమే పరిష్కరించాలని ఎంపీడీవోలకు సూచించారు. తాగునీటి ఎద్దడి రాకుండా అధికారులు నిఘా ఉంచాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో జెడ్పీ సీఈఓ నరేందర్, మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ గంగాధర్ శ్రీనివాస్, అదనపు డీఆర్‌డీఏ అధికారి రవీందర్, వివిధ మండలాల ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సిఎం కష్టంతో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి పదవి అనుభవిస్తూ విమర్శలా ?

### కూతురు చేసిన వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదని
### మంత్రి కొండా సురేఖ మాట్లాడటం విడ్డూరం
### మంత్రి వర్గంలో స్థానం కల్పిస్తే ముఖ్యమంత్రిపైనే
### విమర్శలకు దిగడం సరికాదు
### రాష్ట్ర ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** కాంగ్రెస్ శ్రేణుల త్యాగాలు, సిఎం రేవంత్ రెడ్డి పోరాటాల ఫలితంగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో కీలకమైన మంత్రి పదవిని అనుభవిస్తూ ముఖ్యమంత్రిపైనే విమర్శలకు దిగడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తీవ్రంగా ఆక్షేపించారు. శనివారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద సహచర శాసనసభ్యులతో కలిసి ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కూతురు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలతో తనకు ఎలాంటి సంబంధం లేదని మంత్రి కొండ సురేఖ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. బి ఆర్ ఎస్ పాలనపై రేవంత్ రెడ్డి చేసిన నిరంతర పోరాటాలు, కాంగ్రెస్ కార్యకర్తలు అనుభవించిన జైలు జీవితాల ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ నేడు రాష్ట్రంలో



అధికారంలోకి వచ్చిందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పార్టీలో ఎంతోమంది సీనియర్లు, అర్హులైన నాయకులు ఉన్నప్పటికీ కొండ సురేఖను గౌరవించి మంత్రి వర్గంలో స్థానం కల్పిస్తే, ఆమె కుటుంబం సొంత ప్రభుత్వంపైనే, ముఖ్యమంత్రిపైనే విమర్శలకు దిగడం కాంగ్రెస్ కార్యకర్తల మనసులను తీవ్రంగా గాయపరుస్తోందన్నారు. పిల్లలు చేసే పనులకు తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని, అలాంటప్పుడు సొంత ఇంట్లోనే ఉంటున్న కూతురు సీఎంపై విమర్శలు చేస్తుంటే కొండ సురేఖ ఎందుకు ఖండించడం లేదని నిలదీశారు. సొంత పార్టీ మరియు ప్రభుత్వంపై బురద జల్లే రాజకీయాన్ని ఎవరూ సహించరని స్పష్టం చేశారు. ఇప్పటికైనా కొండ సురేఖ తన వైఖరిని మార్చుకుని ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు. ఈ విలేఖరుల సమావేశంలో ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, రామచంద్రూ నాయక్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హరిపురంలో రేషన్ కార్డుల పంపిణీ నిలిపివే

ఓదెల,ప్రభాతవార్త:

ప్రభుత్వం చేపట్టిన రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో కార్డులపై గ్రామం పేరు, పిన్‌కోడ్ వివరాలు తప్పుగా ముద్రించడంతో పంపిణీని తాత్కాలికంగా నిలిపివేశారు ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో లబ్ధిదారులకు పంపిణీకి చేయడానికి వచ్చిన రేషన్ స్మార్ట్ కార్డుల్లో 'హరిపురం'కు బదులుగా 'ఓదెల' పేరు ముద్రించడాన్ని గుర్తించిన గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్, తప్పులున్న కార్డులను గ్రామస్తులకు పంపిణీ చేయకుండా తిరస్కరించారు.గ్రామ సర్పంచ్ ఈ విషయాన్ని తహసిల్దార్ వనజా నాయక్ దృష్టికి తీసుకెళ్లగా, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తప్పులను సరిచేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారని వారన్నారు సరైన వివరాలతో కార్డులు అందే వరకు పంపిణీ కార్యక్రమాన్ని నిలిపివేసినట్లు సర్పంచ్ తెలిపారు.

# ప్రభుత్వాన్ని ప్రశ్నించడం పౌరుల రాజ్యాంగ హక్కు

### సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నగేష్ డిమాండ్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, ప్రజా సమస్యలపై నిరసన వ్యక్తం చేయడం పౌరుల హక్కు అని సమతా సైనిక దళ్ (ఎస్ఎస్డీ) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మార్షల్ దుర్గం నగేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ చేసిన దిమాగీ నక్సల్స్ వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలపై ఆందోళన కలిగించేలా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే వారిని, ఉద్యోగాలు కోరే వారిని, ధరల పెరుగుదలపై గళమెత్తే వారిని నక్సల్ మనస్తత్వంతో పోల్చడం సమంజసం కాదన్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా నిరసనకారులను దేశద్రోహులుగా చిత్రీకరించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. ప్రధాని వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి మార్కండేయ కట్జూ స్పందించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రభుత్వ లోపాలను ప్రశ్నించే పౌరులను దిమాగీ నక్సల్స్‌గా అభివర్ణించడం మానుకుని రాజ్యాంగం కల్పించిన హక్కులను గౌరవించాలని డిమాండ్ చేశారు.




# మడకలో మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండలం మడక గ్రామంలో ఇటీవల మృతి చెందిన కడారి లక్ష్మారెడ్డి కుటుంబాన్ని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పరామర్శించారు. మృతుడి కుమారుడు నిరంజన్ రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, మాజీ ఎంపీటీసీ నోముల పద్మావతి ఇంద్రారెడ్డి, పల్నాటి దేవేందర్ రెడ్డి, సదాశివరెడ్డి, రౌతు జలపతి, ఆవుల రవీందర్, గోషిక లింగమూర్తి, సొదరి రమేష్, తుడి సంపత్, బీరవేణి రవి, రమేష్, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యమే లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరం

### -మర్కజ్ మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పవిత్ర మిలాద్ ఉన్ నబీ పర్వదినం సందర్భంగా పెద్దపల్లి పట్టణంలో ప్రజల ఆరోగ్యం, సేవా దృక్పథంలో మర్కజ్ మిలాద్ కమిటీ ప్రెసిడెంట్ ఎం.డి. రఫీయుల్లాఖాన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక ఎంబీ గార్డెన్‌లో శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఈ వైద్య శిబిరాన్ని చేపట్టారు. కమిటీ తరపున ప్రతి ఏటా ఈ విధమైన ఉచిత సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నేడు ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండపాక ప్రవీణ్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ కే నరేష్, మస్రత్, మాజీ కౌన్సిలర్ తబ్రోజ్, మర్కజ్ మిలాద్ కమిటీ సెక్రెటరీ సయ్యద్ సల్హాఉద్దీన్ పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త



# రెండు ప్రాణాల కోసం 'భగవతీ' చేయూత

### దాతలు స్పందించాలని విజ్ఞప్తి



**ఎస్టీపీసీ,ప్రభాతవార్త:** రాజీవ్ రహదారిపై బైక్‌పై వెళ్తున్న పినకాశి సతీష్ కుటుంబాన్ని లారీ ఢీకొనడంతో భార్య స్వప్న, కుమారుడు వికీ తీవ్రంగా గాయపడ్డారు. స్వప్న కుడికాలు నుజ్జునుజ్జు కావడంతో తొలగించాల్సి వచ్చింది. పక్కటెముకలు విరిగి ఊపిరితిత్తులకు గాయాలయ్యాయి. ఆరేళ్ల వికీ కుడికాలు, కుడిచేయి తీవ్రంగా దెబ్బతిన్నాయి. కరీంనగర్‌లోని రేణి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి సుమారు పదిహేను లక్షల రూపాయలు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు.లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్న సతీష్‌ది నిరుపేద కుటుంబం కావడంతో దాతల సాయం కోసం ఎదురుచూస్తున్నారు. విషయం తెలుసుకున్న శ్రీ భగవతీ హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు శనివారం ఆసుపత్రికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి ముప్పై వేల రూపాయల చెక్కును అందించారు. ట్రస్ట్ అధ్యక్షుడు కంకటి రవిగౌడ్ దాతలు స్పందించి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.సహాయం చేయదలచిన వారు ఫోన్ పే ద్వారా:9502691082నంబర్ ద్వారా పంపించగలరని అన్నారు.ఈకార్యక్రమంలో పైడ సాయి, జూల విజయ్, భూక్యా రవినాయక్, కాంతల రామచంద్రారెడ్డి, సురారపు బాలకృష్ణ పాల్గొన్నారు.

# రాగినేడు నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో శివలింగ పునఃప్రతిష్ఠాపన

### చైర్మన్ పోతురాజుల భూమయ్య

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాగినేడు స్వయంభూ నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో శివలింగ పునఃప్రతిష్ఠాపన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు చైర్మన్ పోతురాజుల భూమయ్య తెలిపారు. ఆగష్టు 26 బుధవారం రోజున ఉదయం 9.00 గంటలకు శ్రవణా నక్షత్రయుక్త కన్యా లగ్న సుముహూర్తమున ఈ కార్యక్రమం జరగనుంది. తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వపు చైర్మన్ కోలేటి దామోదర్ స్వయ ప్రయాసలకు ఓర్చి ఆలయం నిర్మాణం గావించారని తెలిపారు. పుష్పగిరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యాశంకర భారతీ మహాస్వామి నిర్ణయించిన సుముహూర్తము మేరకు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకుల బ్రహ్మత్వమున ఈ మహోత్సవం నిర్వహించబడుతుంది. అలాగే నూతనంగా ఏర్పాటు చేసిన కాలభైరవ స్వామి, ఆంజనేయస్వామి, చండీశ్వర స్వామి విగ్రహాల ప్రతిష్ఠాపన కూడా జరగనుంది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సోమ కుమార్, ఉప సర్పంచ్ గుమ్మడి సోనివిజయ్, ప్రధాన అర్చకులు పనగంటి రాజేశ్వర్ శర్మ, ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద కుటుంబానికి రూ.32,000 ఆర్థిక సాయం

### మానవతను చాటుకున్న గాయత్రి విద్యాసంస్థల విద్యార్థులు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిరుపేద కుటుంబానికి గాయత్రి విద్యాసంస్థల విద్యార్థులు మానవత్వంతో ఆర్థిక సాయం అందించారు. శనివారం గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ కరీంనగర్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళి, రోడ్డు ప్రమాదంలో గాయపడిన చీకురాయి గ్రామానికి చెందిన పింకాశి సతీష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన భార్య, కుమారుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గాయత్రి విద్యానికేతన్, జూనియర్ కళాశాల, డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థుల నుండి సేకరించిన రూ.32,000 విరాళాలను అల్లెంకి శ్రీనివాస్ చేతుల మీదుగా సతీష్‌కి అందజేశారు. బాధితుల ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నందున దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు.



# చొప్పదండి పోలీస్ స్టేషన్ను ఆకస్మిక తనిఖీ చేసిన సిపి గౌస్ ఆలం

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి పోలీస్ స్టేషన్ ను శనివారం రాత్రి కరీంనగర్ సిపి గౌస్ ఆలం ఆకస్మికతనికి చేశారు.ఈ మేరకు పోలీస్ స్టేషన్లో పరిసరాలను పూర్తిస్థాయిలో పరిశీలించారు.పలుకే సున్ను పట్టుబడిన వాహనాల వివరాలను ఆడిగి తెలుసుకున్నారు.స్టేషన్లో ఉన్న సిబ్బంది వివరాలు తెలుసుకొని, వారికి కేటాయించిన విధులను, బాధ్యతల గురించి వివరాలు తెలుసుకున్నారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, నమోదైన కేసుల వివరాలను సీసీ టి ఎన్ ఎస్ లలో ఎప్పటికప్పుడు నమోదు పరచాలని ఆదేశించారు. తెలంగాణ పోలీసులు సాంకేతికత వినియోగంలో భాగంగా అందుబాటులోకి తెచ్చిన సి.సి.టి.ఎన్.ఎస్2.0,పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టం,ఈ సమన్లు, టీఎస్ సి ఓ పి, హెచ్ ఆర్ ఎం ఎస్, ఈ సాక్ష్య, టెక్ డాటం,ఐఆర్ఎ డి, డిఎ ఆర్ పి ఏ ఎన్, సి ఈ ఐ ఆర్, సైబర్ క్రైమ్ ఆర్థిక, ఆర్థికేతర నేరాల సాఫ్ట్వేర్,సిడిఆర్ తదితర అన్ని అప్లికేషన్లపై పూర్తిస్థాయిలో పట్టు సాధించి, వాటిని రోజువారి విధుల్లో విరివిగా వినియోగించాలని సూచించారు. స్టేషన్కు కేటాయించిన వస్తువులను పరిశీలించడంతోపాటు,బ్లూ కోల్ట్స్ సిబ్బంది ఫోర్ ట్రబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ ను వినియోగిస్తున్న తీరును కమిషనర్ తనిఖీ చేశారు. అనంతరం ఎఫ్ఐఆర్ ఇండక్షన్ పరిశీలించి సైబర్ నేరాలపై వివరాలు తెలుసుకున్నారు.విజిబుల్ పోలిసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని



సూచించారు.చొప్పదండి పోలీస్స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలను సెక్టార్లుగా,సబ్సెక్టార్లుగా విభజించి, ప్రతిప్రాంతానికి గ్రామ పోలీస్ అధికారుల ను కేటాయించాలని స్పష్టం చేశారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లు పై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి,వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించా లని, ప్రతినెల వారికి సంబంధించిన సమాచారాన్ని నమోదు చేయాలని ఆదేశించా రు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసిపి విజయ్ కుమార్, చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్,ఎస్సై నరేష్రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయం చేయమంటే అరెస్టులా.... చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

రామడుగు, ప్రభాతవార్త:



నారాయణపురం గ్రామాన్ని ముంపు గ్రామంలో ప్రకటించి నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తే అరెస్ట్ చేయడమేంటని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవి శంకర్ అన్నారు. నారాయణపుర్ గ్రామస్తులను ప్రధాన రహదారిపై ధర్నాకు దిగిన గ్రామస్తులను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు ఈ క్రమంలో పోలీసులకు గ్రామ ప్రజలకు మధ్య తోపులాట జరిగింది తోపులాటలో పలువురికి స్వల్ప గాయాలు అయినాయి . ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కార్యాలయానికి ముట్టడించేందుకు గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో బయలుదేరడంతో వారిని అడ్డుకునే ప్రయత్నం చేసి చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకి రవి శంకర్ తో పాటు నారాయణపూర్ గ్రామ చెందిన పలువురిని రామడుగు పోలీస్ స్టేషన్ కి తరలించారు . అనంతరం రామడుగు పోలీస్ స్టేషన్ నారాయణపూర్ గ్రామ ప్రజలు ముట్టడించడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం ప్రజలను కన్నా బిడ్డల్లాగా చూసుకుంటా అన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నారాయణపూర్ గ్రామ ప్రజలపై కేసులు పెట్టడం విడ్డూరమని విమర్శించారు. నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంలో ప్రకటించాలని నారాయణపూర్ గ్రామ మహిళలతో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడి గ్రామంలో చేస్తున్నటువంటి దీక్షను విరమింపజేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరికి గ్రామానికి చెందిన వారిని తీసుకువెళ్లి వారి సమస్యను పరిష్కరించాలని కోరారు.

# విద్యార్థులకు స్కూల్ యూనిఫాం లను సకాలంలో అందించాలి

డి ఆర్ డి ఓ రఘువరన్

మల్యాల ,ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ జతలను నాణ్యత ప్రమాణాలు పాటించి సకాలంలో కుట్టించి అందజేయాలని జగిత్యాల డిఆర్డిఓ రఘువరన్ అన్నారు, శనివారం ఆయన మల్యాల లోని సెర్ప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్కూల్ యూనిఫామ్ కటింగ్ సెంటర్ ను సందర్శించారు, ఈ సందర్భంగా మహిళ టైలర్లతో మాట్లాడుతూ సరైన నాణ్యత ప్రమాణాలు పాటించి పాఠశాల విద్యార్థు లకు యూనిఫ్లా లను సరఫరా చేయాలన్నారు, కార్యక్రమంలో ఏపీఎం దేవరాజ్, ఏపీఓ శ్రీనివాస్, ఐకెపి సిబ్బంది దేవయ్య, కృష్ణమోహన్ ,మల్లేశం, గంగారాం, అశోక్ పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని యువకుడు మృతి

ముస్తాబాద్, ప్రభాతవార్త:

ఉరి వేసుకుని యువకుడు మృతి చెందిన ఘటన ముస్తాబాద్ మండలము తుర్కపల్లి గ్రామములో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారంఎల్లారెడ్డిపేట మండలం బండలింగం పల్లి గ్రామానికి చెందిన బాలలక్ష్మి,దేవయ్య దంపతుల కుమారుడు కొడిముంజ ఆదిత్య (17) శనివారం సాయంత్రం తుర్కపల్లె గ్రామములో ఉరివేసుకుని మృతి చెందాడు.ఆదిత్య మృతితో గ్రామములో విషాద ఛాయలు అలుముకున్నాయి.మృతికి గల కారణాలు ఇంకా తెలియాల్సి వుంది.ఈ సంఘటన పై పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తుల సందడి

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండలంలో శ్రావణమాసం శనివారం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆల్నయ తొ పాటు పలు గ్రామాలలో ఆంజనేయస్వామి ఆలయాలలో భక్తులు వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు, కొండగట్టు లోని ఆంజనేయ స్వామివారిని ఉమ్మడి కరీంనగర్ ,ఆదిలాబాద్ విజిలెన్స్ ఎస్పి బసవ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం ఈవో సన్మానించారు, కార్యక్రమంలో అవుట్ పోస్ట్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శిగా ముస్తఫా

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శిగా ఇల్లంతకుంట మండ లం జవారిపేట గ్రామానికి చెందిన ముస్తఫా శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు రియాజ్ ఈ విషయాన్ని వెల్లడించారు.ముస్తఫా ఇప్పటివరకు మైనారిటీ సెల్లో చురుకుగా పనిచేస్తూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.తనపై నమ్మకంతో ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ముస్తఫా కృతజ్ఞతలు తెలిపారు.మైనారిటీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.సంస్థను బలోపేతం చేసేందుకు నాయకులు,కార్యకర్తలతో కలిసి పనిచేస్తానన్నారు.ముస్తఫా ఎన్నికపట్ల జవారిపేట గ్రామస్థులు, మైనారిటీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

చొప్పదండి వార్త

# రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించిన ఫుట్బాల్ విజేతలకు సన్మానం

మల్యాల, ప్రభాతవార్త:



ఈనెల 18 నుండి 20 వరకు వరంగల్ లో తెలంగాణ ట్రాన్స్ కో, డిస్కం ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్ సర్కిల్ ఫుట్ బాల్ టోర్నమెంట్ లో నిజామాబాద్ జట్టుపై కరీంనగర్ జట్టు విజయం సాధించింది, ఈ టోర్నమెంట్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి పాల్గొని అత్యంత ప్రతిభ తో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం లో విజయం సాధించిన జట్టు లోని మల్యాల విద్యుత్ సబ్ డివిజన్ సబ్ ఇంజనీర్ జగదీశ్వర్, లైన్మెన్ శేఖర్ రెడ్డి, ఏ ఈ వినీత్ రెడ్డి లను శనివారం జగిత్యాల విద్యుత్ భవన్ లో ఎన్పీడీసీఎల్ సూపరిండెంట్ సుదర్శనం ఘనంగా సన్మానించారు, కార్యక్రమంలో డి ఈ గంగారం, ఏడి వరుణ్ కుమార్, ఎస్ ఏ ఓ శ్రీనివాస్ పాల్గొన్నారు,

# ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలి

మల్యాల ,ప్రభాతవార్త;



రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మండలాల్లో మండల విద్యాధికారి పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయసంఘం రాష్ట్ర కార్యదర్శి బోనగిరి దేవయ్య కోరారు. శనివారం మల్యాల మండలంలోని మ్యాడంపల్లి,తక్కలపల్లి,తాటిపల్లి,మల్యాల,నూకపల్లి,రామన్నపేట, రాంపూర్, ఓబులాపూర్ లోని ప్రభుత్వ పాఠశాలల్లో సంఘ సభ్యత్వాన్ని నమోదు కార్యక్రమం నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ, రాష్ట్రంలో ఖాళీగా ఎంఈఓ ఉన్న పోస్టులను ఆ మండలంలో పనిచేస్తున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులను ఇన్చార్జిలుగా నియమించి పనిచేస్తున్నారని దీనివల్ల రాష్ట్రంలోని 600 పాఠశాలలకు పర్యవేక్షణ లోపం ఏర్పడుతోందన్నారు, అంతేకాకుండా ప్రమోషన్ లు లేక ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ఉమ్మడి సర్వీసు నిబంధనల సమస్య పరిష్కరించి వెంటనే ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని ఆయన కోరారు,పెండింగ్ డిఏలు విడుదల చేసి పిఆర్సి అమలు చేయాలని ,సిపిఎస్ రద్దు ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలన్నారు, ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా నాయకులు కట్ట రామకృష్ణ, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముమ్మడి హరికృష్ణ, ఎర్రం వెంకటేశ్వర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జలసిరి కార్యక్రమంతో నీటి సంరక్షణ పనులు చేపట్టాలి

-డి ఆర్ డి ఓ రఘువరన్

**మల్యాల, ప్రభాతవార్త:** ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకుగాను



వ్యవసాయ భూములో నీటి సంరక్షణతో పాటు ప్రజలు ఇంటింటా ఇంకుడు గుంతల ను ఏర్పాటు చేసుకొని నీటి వనరులను పెంపొందించు కోవాలని డిఆర్డిఓ రఘువం శన్ అన్నారు, శనివారం మల్యాల తోపాటు మానాల లో విబిజిరామ్ జి పథకంలో భాగంగా నీటి సంరక్షణ కు అమలు చేస్తున్నఖి జలసిరిఖి పనులను ఆయన పరిశీలించారు, ప్రతి రైతు తమ వ్యవసాయ క్షేత్రంలో పంట కుంట, ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి గ్రామానికి ఒక ఊట కుంట చేపట్టాలని ఆయన సూచించారు, జలసిరి కార్యక్రమం పై గ్రామాలలో విస్తృతంగా అవగాహన కల్పించి నీటి సంరక్షణ పనులను చేపట్టాలన్నారు,కార్యక్రమంలో మల్యాల ఎంపీడీవో స్వాతి, ఏపీఓ శ్రీనివాస్, ఈసీ మనోజ్ ,టెక్నికల్ అసిస్టెంట్ జలపతి, లావణ్య, మల్యాల ఈ వో శ్రీకాంత్ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# వాణిజ్య పంటల సాగుతో అధిక లాభాలు పొందవచ్చు

– జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ కుమార్

**బోయిన్‌పల్లి ,ప్రభాతవార్త :**

వాణిజ్య పంటల సాగుతో రైతులు అధిక దిగుబడులు సాధించడంతో పాటు మెరుగైన లాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్‌కుమార్ అన్నారు. శనివారం బోయినపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న వాణిజ్య పంటలను ఉద్యానవన శాఖ అధికారులు పరిశీలించారు. రత్నంపేట గ్రామంలో విజయ,సత్యం దంపతులు సాగు చేస్తున్న డ్రాగన్ రామన్నపేట గ్రామంలో మిట్టపల్లి కమలాకర్‌రెడ్డి సాగు చేస్తున్న గుమ్మడి, రాజగుమ్మడి పంటలను అధికారులు పరిశీలించారు. అనంతరం దేశాయిపల్లి గ్రామంలో ఒంటెల వీరారెడ్డి సాగు చేస్తున్న టమాట, మునగ పంటలను, మార్లపేట గ్రామంలో భీమ్‌రెడ్డి, నరసింహారెడ్డి సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్‌కుమార్, వ్యవసాయ అధికారి ప్రణీత రైతులతో పంటల సాగు విధానాలపై చర్చించారు. అధిక దిగుబడులు సాధించేందుకు నాణ్యమైన విత్తనాలు, సమతుల్య ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం, తెగుళ్లు-కీటకాల నివారణ చర్యలను సకాలంలో



చేపట్టాలని సూచించారు. పంటల పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉద్యానవన శాఖ అధికారుల సూచనలు పాటించాలని రైతులకు తెలిపారు. వాణిజ్య పంటలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్నందున శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపడితే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించి రైతులు మెరుగైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, సూచనలు అందించేందుకు ఉద్యానవన శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# బీడీ కార్మికులకు కొత్త పెన్షన్ ఎందుకు లేదు?

–చేయూతలో చోటు కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది కార్మికులు

**వేములవాడ రూరల్, ప్రభాత వార్త:**

తెలంగాణ ప్రభుత్వం కొత్తగా మంజూరు చేస్తున్న చేయూత సామాజిక భద్రతా పెన్షన్ల ప్రక్రియలో బీడీ కార్మికులకు అవకాశం కల్పించక పోవడంతో ఆ వర్గంలో తీవ్ర నిరాశ వ్యక్తమవు తోంది. ఆగస్టు 15 నుంచి కొత్త పెన్షన్ల ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ,బీడీ కార్మికులను కొత్తగా అర్హులుగా పరిగణించకపోవడంతో సంవత్సరాలు గా బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న పేద కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి.



**బీడీ కార్మికులకు పెన్షన్ అవసరం** : బీడీ చుట్టడం ద్వారా వచ్చే ఆదాయం చాలా తక్కువగా ఉండటంతో అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా వయసు పైబడిన మహిళా కార్మికులు, అనారోగ్య సమస్యలతో పని చేయలేని వారు, కుటుంబానికి ఆదాయ వనరులు తగ్గిపోయిన సందర్భాల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి వారికి ప్రభుత్వం అందించే సామాజిక భద్రతా పెన్షన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కార్మికులు చెబుతున్నారు.

**పాత పెన్షన్లు కొనసాగుతున్నా** : ఇప్పటికే పెన్షన్ పొందుతున్న అర్హత కలిగిన బీడీ కార్మికులకు సంబంధించి పెన్షన్లు కొనసాగుతున్నప్పటికీ,కొత్తగా అర్హత సాధించిన వారు మాత్రం పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారు. వయసు, పని సామర్థం, కుటుంబ పరిస్థితులు వంటి అంశాల ఆధారంగా అర్హత ఉన్నప్పటికీ కొత్త జాబితాలో తమకు అవకాశం లేకపోవడం అన్యాయమని పలువురు కార్మికులు వాపోతున్నారు.

**ప్రభుత్వం పునరాలోచించాలని డిమాండ్:** బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల్లో ఎక్కువ మంది పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారేనని కార్మిక సంఘాల ప్రతినిధులు పేర్కొంటున్నారు.ఎన్నో సంవత్సరాలుగా బీడీ పని చేసిన వారికి వృద్ధాప్యంలో సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావించాలని వారు కోరుతున్నారు.కొత్తగా మంజూరు చేస్తున్న చేయూత పెన్షన్లలో బీడీ కార్మికులకు కూడా అవకాశం కల్పించాలని, అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఈ అంశాన్ని పరిశీలించి ప్రత్యేకంగా బీడీ కార్మికుల కోసం పెన్షన్ మంజూరు చేసే అవకాశం కల్పిస్తే వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని అంటున్నారు.

**దరఖాస్తుదారుల్లో అయోమయం:** కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చా? అర్హత ఏమిటి? తమకు పెన్షన్ ఎందుకు వర్తించడం లేదు? అనే విషయాలపై పలువురు బీడీ కార్మికుల్లో స్పష్టత లేకపోవడంతో అయోమయం నెలకొంది. అధికారులు గ్రామాల వారీగా అర్హతలు, ప్రభుత్వ మార్గదర్శకాలను స్పష్టంగా తెలియజేయాలని వారు కోరుతున్నారు.బీడీ కార్మికుల సమస్యను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, అర్హులైన ప్రతి కార్మికుడికి సామాజిక భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

# పంట నష్టపోయిన రైతులకు పరిహారాం అందించాలి

– బీజేపీ ఆధ్వర్యంలో రాస్తారోకో

**ప్రభాతవార్త, కోనరావుపేట:**

గత రెండేళ్లుగా కురిసిన అకాల వర్షాల వల్ల మరిమడ్ల, శివంగళపల్లి, వెంకట్రావుపేట,వట్టిమల్ల, వివిధ గ్రామాల రైతులు తీవ్రంగా నష్టపోయారని ఇంతవరకు నష్టపరిహారం అందలేదని కోనరావుపేట మండలం నిమ్మపెల్లి క్రాస్ రోడ్ వద్ద భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ, ఆధ్వర్యంలో రాష్ట్ర రోకో నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.ఆ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా స్థానిక అధికారులతో సమగ్ర సర్వే, చేయించి నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారని. అప్పటి నుండి బీజేపీ ఆధ్వర్యంలో తహసిల్దారుకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించిన ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో రోడ్డుపైకి వచ్చి రాస్తారోకో నిర్వహించామని తెలిపారు .అలాగే హమాలీలకు, కూలీలకు చెల్లించాల్సిన బకాయిలను కూడా ఇంతవరకు విడుదల చేయ పోవడం ప్రభుత్వ నిరక్ష్యానికి నిదర్శనమనీ అన్నారు.ప్రభుత్వం రైతులకు నేరుగా చెల్లించాల్సిన నిధులను మధ్యలోనే తొక్కిపెట్టి కాలయాపన చేస్తుంటే, అన్నదాతల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో స్పష్టంగా అర్థమవుతోంది.అన్నారు.రైతు ఏడ్చిన రాజ్యం ఏనాడూ బాగుపడలేదనీ ప్రభుత్వం ఇప్పటికైనా నష్టపోయిన రైతన్నలకు తక్షణమే పూర్తిస్థాయి నష్టపరిహారం విడుదల చేయాలని డిమాండ్



చేశారు.అలాగే ఆనాడు హడావిడిగా మరిమడ్ల గ్రామాన్ని సందర్శించి రైతులకు అండగా ఉంటామని వాగ్దానాలు చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఆయనపై ఎంతైనా ఉందని గుర్తుచేశారు.అన్నదాతల కడుపు కొడుతూ కాలం గడుపుతామంటే బీజేపీ చూస్తూ ఊరుకోమని ప్రభుత్వం వెంటనే మేల్కొని పరిహారం చెల్లించకపోతే, రాబోయే రోజుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేసి ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు భైరగుని సురేష్ గౌడ్, ఎక్కలదేవి జలందర్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు ఎడ్ల సుధాకర్, చింతల పరశురాములు, చీకటి మధు, మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు తీగల జయశ్రీ, సోషల్ మీడియా మండల కన్వీనర్ లంబ వేణు, నాయకులు తీగల రవీందర్ గౌడ్, చల్ల జితేందర్ రెడ్డి, కడర్ల వికాస్, అరె రేణుక,బూత్ అధ్యక్షులు దుర్గ శంకర్, పొన్నం మహేష్, చౌటుపల్లి వెంకటి, పిల్లి వెంకటేష్, వేల్పుల మైపాల్, సుదగొని సాయి కృష్ణ, జిన్నా రమేష్, జెట్టి విజయ్, భాను, అజయ్, నాయకులు కార్యకర్తలు తదిరులు పాల్గొన్నారు .

## రైతులు ఎరువుల కోసం యాప్ లోనే బుక్ చేయాలి

**-మండల వ్యవసాయ అధికారి ప్రణీత రెడ్డి**

**బోయిన్‌పల్లి,ప్రభాత వార్త:**

బోయిన్ పల్లి మండల వ్యవసాయ అధికారి ప్రణీత రెడ్డి మాట్లాడుతూ రైతులు యూరియా మరియు అన్ని రకాల ఎరువుల బుకింగ్ తప్పనిసరిగా సెంట్రల్ యాప్ ద్వారానే చేయాలని రైతులకు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఎరువుల విక్రయాల కోసం రూపొందించిన సెంట్రల్ ఫెర్టిలైజర్ సేల్స్ యాప్ నేటి నుండి అమల్లోకి రానుందని పేర్కొన్నారు.

వేములవాడ వార్త

## తడగొండ లో జోగినిపల్లి శ్రీనివాస రావుకు ఘన నివాళి

**బోయిన్ పల్లి, ప్రభాతవార్త;**



బోయిన్‌పల్లి మండలం లోని తడగొండ గ్రామంలో జోగిని పల్లి శ్రీనివాస్ రావు కు బి ఆర్ ఎస్ శ్రేణులు ఘన నివాళులు అర్పించారు. ఈ మాజీ సర్పంచ్ చిందం రమేష్ మాట్లాడుతూ మంచి తనానికి మారుపేరు శ్రీనివాసరావు అని అన్నారు. గ్రామ అభివృద్ధికి ఎంతో గాను కృషి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

– యువతను ప్రభుత్వాలు ప్రోత్సహించాలి

– మాజీ ఉపసర్పంచ్ అనుమల్ల చంద్రమోళి

**బోయిన్‌పల్లి, ప్రభాతవార్త:**

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని మాజీ ఉపసర్పంచ్ అనుమల్ల చంద్రమోళి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ దేశానికి యువతే వెన్నుముక అని యువత అన్ని రంగాలలో ముందుకు వెళ్లేందుకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి అని మహనీయుల స్ఫూర్తి తో ఎంచుకున్న లక్ష్యాల దిశగా పని చేయాలని కోరారు.గ్రామీణ నిరుపేద యువతకు ప్రభుత్వాలు మరిన్ని నూతన పథకాలు ప్రవేశపెట్టి ముందుకు వెళ్లేలా ప్రోత్సాహం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో అను మల్ల మిత్రమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : ఐల శివరాం

**బోయిన్‌పల్లి ,ప్రభాతవార్త:**

బోయిన్ పల్లి మండలంలో సామాజిక సేవకులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఐల శివరాం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ తోనే భవిష్యత్తులో



మనుగడ సాధ్యమని చెట్లను విపరీతం గా నరికి వేయడం వల్ల వాతావరణ దెబ్బ తింటుందని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు యువకులు పర్యావరణ పరిరక్షణ కోసం నిరంతరం పాటుపడాలని కోరారు. భవిష్యత్తులో వాతావరణ మార్పులకు పర్యావరణమే దోహదపడుతుందని అటువంటి పర్యావరణాన్ని రక్షించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు యువకులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులపై దాడులు జరుగుతే సహించేది లేదు

–వార్డు సభ్యుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతాం

– వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్

**బోయిన్‌పల్లి ప్రభాతవార్త :** బోయిన్ పల్లి మండలం



లో వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ వార్డు సభ్యులపై తెలంగాణ రాష్ట్రంలో కొన్ని గ్రామ పంచాయతీలలో దాడులు జరిగాయని దీనిపై ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో వార్డు సభ్యులు తమ వార్డు సమస్యలపై గల ఎత్తితే కొంతమంది కుట్రపూరితంగా దాడులు చేస్తూ అవమాన పరుస్తున్నారని వీటి పై తెలంగాణ వార్డు సభ్యుల సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. దాడులను ఎట్టి పరిస్థితులలో సహించబోమని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విజ్ఞానాన్ని, మానసిక వికాసాన్ని అందించేందుకే విహార యాత్రలు

ప్రధానోపాధ్యాయుడు మోసం శ్రీనివాస్

సందరెల్లి పురాతన ఆలయాలు, తాడిచర్ల ఓపెన్ కాస్ట్‌ను సందర్శించిన మంథని విద్యార్థులు



**ముత్తారం, ప్రభాతవార్త:** విద్యార్థులకు విజ్ఞానాన్ని, మానసిక వికాసాన్ని అందించేందుకే విహార యాత్రలు ఎంతో దోహదపడతాయని ప్రధానోపాధ్యాయుడు మోసం శ్రీనివాస్ తెలిపారు. శనివారం ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సందరెల్లి కాకతీయుల నాటి పురాతన ఆలయాలను, జయశంకర్ భూపాలపల్లి జిల్లా తాడిచర్ల ఓపెన్ కాస్ట్‌ను మంథని జడ్పిహెచ్ ఎస్ బాయ్స్ పాఠశాలకు చెందిన 6 నుంచి 10వ తరగతి చదువుతున్న 100 మంది విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా పురాతన ఆలయాల చరిత్రను విద్యార్థులకు వివరించారు. అక్కడి నుంచి తాడిచర్ల ఓపెన్ కాస్ట్‌లో ఉన్న ఎ ఎం ఆర్ కంపెనీ ఆలయాలకు వెళ్లి సందర్శించారు. అంతేగాకుండా ఓపెన్ కాస్ట్‌లో బొగ్గు ఉత్పత్తి ప్రక్రియపై అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక మానేరు వాగు తీరాన విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆహ్లాదవాతావరణంలో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి. కొమురయ్య, బి. వినీత, పి. ఉమా సుందరి, బి. శంకర్, ఎం. స్రవంతి, ఎస్. శ్రీనివాస్, టి. శారద, వై. నంద కుమార్, కే. శ్రీనివాస్, ఏ. రాజేందర్, ఏ. మాధురి, ఎస్. వీరేష్, విద్యార్థులు పాల్గొన్నారు

# రేపు మంథనిలో అత్యాధునిక సెంట్రలైజ్డ్ కిచెన్ ప్రారంభం

రోజుకు 40వేల మంది విద్యార్థులకు అల్పాహారం సరఫరా

19 మండలాల పాఠశాలలకు టిఫిన్స్

హాజరుకానున్న రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు



**మంథని ప్రభాతవార్త:** పెద్దపల్లి భూపాలపల్లి జిల్లా పరిధిలోని 19 మండలాల ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా ప్రతిరోజు టిఫిన్స్ అందించే కార్యక్రమాన్ని రేపు మంథనిలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించనున్నారు. అక్షయపాత్ర సింగరేణి సంస్థ సిఎస్సార్ నిధుల ద్వారా నిర్వహించే ఈ కార్యక్రమం మంథని పట్టణంలోని గంగాపురి గ్రామ శివారులోని మార్కెట్ కమిటీ గోదాంలో నిర్వహించనున్నారు. ఆగస్టు 24, సోమవారం నుండి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో పెద్దపల్లి భూపాలపల్లి జిల్లా పరిధిలోని 19 మండలాలకు చెందిన 40,052 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు లబ్ధి పొందనున్నారు. వీటిలో 694 ప్రభుత్వ పాఠశాలలు, 17 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. రెండు జిల్లాల పరిధిలోని పెద్దపల్లి జిల్లాలో మంథని, పెద్దపల్లి, సుల్తానాబాద్, ఓదెల, జూలపల్లి, ఎలిగేడు, ధర్మారం, రామగుండం, అంతర్గాం, పాలకుర్తి, కాల్వ శ్రీరాంపూర్, కమాన్‌పూర్, రామగిరి, ముత్తారం.భూపాలపల్లి జిల్లాలో కాటారం, మహదేవపూర్, మల్హర్‌రావు,మహాముత్తారం, పలిమెల మండలాలు ఉన్నాయి.

# పార్థీనియం కలుపు మొక్కల శాశ్వత నిర్మూలనకు చర్యలు చేపట్టాలి

వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ టి. వినోద్ కుమార్



ముత్తారం - ప్రభాతవార్త:

ఖమ్మంపల్లి రైతు వేదికలో పార్థీనియం నిర్మూలనపై రైతు అవగాహన సదస్సు ముత్తారం, ప్రభాతవార్త: రైతులు తమ పొలాల్లో పార్థీనియం కలుపు మొక్కలను పూత రాకముందే తొలగించి శాశ్వతంగా నిర్మూలించాలని కేవికే వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ టి. వినోద్ కుమార్ సూచించారు. శనివారం ముత్తారం మండలం ముత్తారం, ఖమ్మంపల్లి రైతు వేదికలో శ్రీ కొండా లక్ష్మ ణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా, వ్యవసాయ శాఖ పెద్దపల్లి సంయుక్తంగా పార్థీనియం నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించాయి. ఈ సందర్భంగా కేవికే వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ టి. వినోద్ కుమార్ మాట్లాడుతూ పార్థీనియం వల్ల పంటలు, మనుషులు, జంతువులకు కలిగే నష్టాలను వివరించారు. పత్తి, కంది పంటలతో పాటు పొలం గట్లపై ఇది అధికంగా పెరిగి పంట దిగుబడిని 35 శాతం వరకు తగ్గిస్తుందని పేర్కొన్నారు. మనుషుల్లో చర్మ అలెర్జీలు, శ్వాస సమస్యలు, పశువుల్లో పాలు చేదుగా మారే ప్రమాదం ఉందన్నారు. రసాయనికంగా 2, 4డి, గ్లైఫోసేట్ వంటి మందులతో దీనిని నిర్మూలించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సస్యరక్షణ విభాగం డాక్టర్ వెంకన్న, మండల వ్యవసాయ అధికారి జె. అనూష, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యం, పౌష్టికాహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

-సర్పంచ్ పల్లె ప్రతిమ పివీరావు

**రామగిరి ప్రభాతవార్త** విద్యార్థుల ఆరోగ్యం, పౌష్టికాహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పివీరావు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శనివారం అల్పాహారంగా ఉచితంగా ఇడ్లీ, సాంబార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ పల్లె ప్రతిమ పివీరావు విద్యార్థులకు స్వయంగా ఇడ్లీ, సాంబార్ అందజేశారు. పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు చదువుపై ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు గ్రామపంచాయతీ తరఫున కృషి చేస్తామని తెలిపారు. ఇప్పటి నుంచి ప్రతిరోజు అల్పాహారం పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం.ఈశ్వరమ్మ, బి. సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# చెత్త వేసినందుకు రూ.10వేలు జరిమానా

**మంథని ప్రభాతవార్త :**మంథని మున్సిపాలిటీ పరిధిలోని డంప్ యార్డులో నిబంధనలకు విరుద్ధంగా చెత్త వేసిన వ్యక్తికి మున్సిపల్ అధికారులు శనివారం కమిషనర్ మనోహర్ రూ.10 వేలు జరిమానా విధించారు.మున్సిపల్ పరిధిలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా, నిర్దేశించిన ప్రదేశాల్లోనే చెత్తను వేయాలని అయన సూచించారు. మున్సిపల్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకో వడంతో పాటు జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.పట్టణాన్ని పరి శుభ్రంగా ఉంచేందుకు ప్రజలు మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు.

# మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**ముత్తారం, ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతున్న కాటారం మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ వసంత రెడ్డిని కరీంనగర్‌లోని వారి నివాసంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శనివారం పరామర్శించారు. వసంత రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, ముత్తారం సర్పంచ్ సుదాటి రవీందర్ రావు తదితరులున్నారు.



మంథని వార్త

# రాజ్ బహదూర్ వెంకటరామిరెడ్డి సేవలు మరువలేనివి



**మంథని ప్రభాతవార్త:** రాజ్ బహదూర్ వెంకట్రామిరెడ్డి సేవలు మరువలేనివని మంథని రెడ్డి సంఘం అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన157 జయంతి సందర్భంగా ఈరోజు మంథని రెడ్డి భవన్ ప్రాంగణంలో గల వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ గవర్నమెంట్ లో రాజ్ బహదూర్ వెంకట్రాంరెడ్డి బ్రిటిష్ ప్రభుత్వంలో కొత్వాల్ గా పనిచేసి అనేక అవార్డులు అందుకున్నారని . వీటిలో బ్రిటిష్ ఎంపైర్ ఆర్డర్ అధికారి, రాజ్ బహదూర్ లాంటి అవార్డులు ఉన్నాయన్నారు. అదేవిధంగా ప్రజలకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను ఆకట్టుకున్నారని కొనియాడారు..ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం గౌరవ అధ్యక్షులు మందల సత్యనారాయణ రెడ్డి , కార్యదర్శి ఏలకోరి సత్యనారాయణ రెడ్డి , సహాయ కార్యదర్శి ముసిపట్ల రమణారెడ్డి , ఆర్థిక కార్యదర్శి మూల చంద్రశేఖర్ రెడ్డి కార్యవర్గ సభ్యులు లెక్కల కిషన్ రెడ్డి ,లంబు ప్రభాకర్ రెడ్డి ,మారం సత్యనారాయణ రెడ్డి, రవీందర్ రెడ్డి ప్రభాకర్ , రెడ్డి సంఘం పెద్దలు బయ్యపు మురళీధర్ రెడ్డి , కాంట్రాక్టర్ బెల్లంకొండ రవీందర్ రెడ్డి , లంబు సుధాకర్ రెడ్డి , బెల్లంకొండ భూమి రెడ్డి , చింతల సుధాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, విద్యార్థి నాయకుడు బెజ్జంకి. డిగంబర్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# కాకతీయ హై స్కూల్‌లో నీటి పొదుపుపై అవగాహన

మంథని ప్రభాతవార్త :



మంథని పట్టణంలోని కాకతీయ హై స్కూల్ లో ఎస్.ఎల్.ఎం (స్టూడెంట్ లీడ్ మూవ్మెంట్) కార్యక్రమంలో భాగంగా నీటి పొదుపుపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.లీడ్ కోఆర్డినేటర్ పావని ఆధ్వర్యంలో "నీటిని పొదుపు చేద్దాం భవిష్యత్ తరాలను కాపాడుదాం" అనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులు ర్యాలీ నిర్వహించి నీటి సంరక్షణ ప్రాముఖ్యతను చాటారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నీటి విలువ, నీటిని వృథా చేయకుండా వినియోగించడం, అవసరం లేనప్పుడు కుళాయిలు మూసివేయడం, లీకేజీలను వెంటనే సరిచేయడం, వర్షపు నీటిని ఒడిసిపట్టడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన త్రీడి ఆర్టిస్ట్ డి. శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రతి నీటి చుక్క అమూల్యమైనదని, నీటిని కాపాడితేనే భవిష్యత్తు సురక్షితమని అన్నారు. ఇంటి వద్ద, పాఠశాలలో, పరిసర ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ నీటిని బాధ్యతగా వినియోగించాలని విద్యార్థులకు సూచించారు.పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ నీరు మన జీవనానికి ఆధారమని, నీటి వనరులు రోజురోజుకూ తగ్గిపోతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించడం ఎంతో అవసరమన్నారు. ఎన్ ఎల్ ఎంకార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నీటి పొదుపుపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు పాఠశాలలోనే కాకుండా తమ ఇళ్లలో, పరిసర ప్రాంతాల్లో కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి బలమైన విధానం రూపొందించాలి

తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు

గుమ్మడి కొమురయ్య

వరంగల్ బహిరంగ చర్చా వేదికను జయప్రదం చేయాలని పిలుపు



**పెద్దపల్లి, ప్రభాతవార్త:**తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు, నిరుద్యోగుల సవాళ్లపై ప్రభుత్వం స్పష్టమైన, బలమైన విధానాన్ని రూపొందించాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య డిమాండ్ చేశారు. ఆదివారం హన్మకొండలోని వరంగల్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "బహిరంగ చర్చా వేదిక" కరపత్రాలను శనివారం పెద్దపల్లి స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నేతలతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వేలాది ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిరుద్యోగుల సమస్యలు, ఉద్యోగుల డిమాండ్లపై ప్రభుత్వం సమగ్ర దృష్టి సారించాలని సూచించారు.టిపిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఉద్యోగుల కమిటీ ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్న తరుణంలో, ఈ బహిరంగ చర్చా వేదిక ద్వారా ప్రజాభిప్రాయానికి తగిన ప్రాధాన్యత లభిస్తుందన్నారు. కావున పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, విద్యార్థి, యువజన, మహిళా సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో తరలివచ్చి వరంగల్ సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు కంపల్లి అంజన్న, కె. రాజు, రైతు సంఘం నాయకుడు ముడిమడుగుల మల్లన్న, సామాజిక ఉద్యమకారులు రామిల్ల బాపు, మంచినీళ్ల లింగయ్య పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రిలో విజయవంతంగా యూరాలజీ శస్త్రచికిత్సలు

జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్

ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని పిలుపు



**పెద్దపల్లి,ప్రభాతవార్త:**పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో విజయవంతంగా అరుదైన యూరాలజీ శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ వివరాలను వెల్లడించారు. చందపల్లి గ్రామానికి చెందిన 59 సంవత్సరాల మహిళ మూత్ర విసర్జన సమస్యతో ఆసుపత్రికి రాగా, పరీక్షల్లో ఎడమ కిడ్నీలో రాళ్లు ఉండి అది పూర్తిగా దెబ్బతిన్నట్లు గుర్తించామన్నారు. భవిష్యత్తులో ఇతర ఆరోగ్య సమస్యలు రాకుండా ఆ నాన్ ఫంక్షనల్ కిడ్నీని శస్త్రచికిత్స ద్వారా విజయవంతంగా తొలగించినట్లు పేర్కొన్నారు. అలాగే నిమ్మనపల్లికి చెందిన 46 సంవత్సరాల మహిళకు కిడ్నీలో రాళ్ల నివారణకు నెలకు క్రితం వేసిన స్టెంట్ ను విజయవంతంగా తొలగించినట్లు తెలిపారు. ఈ రెండు శస్త్ర చికిత్సలలో యూరాలజిస్ట్ డాక్టర్ సంతోష్ రెడ్డి, జనరల్ సర్జన్లు డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ రాము, అనస్థీషియా వైద్యులు డాక్టర్ భవాని, డాక్టర్ స్వాతి, డాక్టర్ కృష్ణవేణి పాల్గొన్నారు. విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తి చేసిన వైద్య బృందాన్ని, థియేటర్ సిబ్బందిని డాక్టర్ కె. శ్రీధర్ అభినందించారు.

# భూ వివరాల నమోదులో పారదర్శకత పాటించాలి

అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

నిమ్మనపల్లిలో కొనసాగుతున్న సర్వే పనుల పరిశీలన

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



పునఃసర్వే పనుల్లో ప్రభుత్వ నిర్దేశిత మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు తెలిపారు. శనివారం పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామంలో సాగుతున్న పునఃసర్వే పనులను ఆయన నేరుగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూ వివరాల నమోదులో పూర్తి పారదర్శకత ఉండాలని, ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే గుర్తించి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించుకోవాలన్నారు. పునఃసర్వే ప్రక్రియలో చేపట్టే ప్రతి పనిని నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నిర్దేశిత వ్యవధిలో సర్వే ప్రక్రియ పూర్తయ్యేలా అధికారులు కష్టపడి పనిచేయాలని కోరారు. ఈ పరిశీలనలో జిల్లా సర్వే అధికారి, ఇన్స్‌పెక్టర్ డి. సోమేశ్వర్, తాసిల్దార్లు రాజయ్య, బషీరుద్దీన్, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేసిన పంట నమోదు చేసుకోవాలి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



రైతు తాము వేసిన పంట నమోదు చేసుకోవాలని ఉద్యానవన విస్తరణ అధికారి రాము తెలిపారు మండలం లోని గంగారం గ్రామ పంచాయతీ లో శనివారం పంట నమోదు కార్యక్రమం లో పాల్గొని రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రైతులు తప్పకుండా మీరు యే పంట వేశారో సర్వే నెంబర్ ప్రకారం పంట వివరాలు నమోదు చేసుకోవాలని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయిల్ ఫామ్ తోటల్లో అంతర పంటల ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని అన్నారు. పూల తోటలు కూరగాయల సాగు పప్పు దినుసు పంటలు అంతరపంటలుగా వేసుకోవచ్చు అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారుఈ కార్యక్రమంలో ఏఈఓ సతీష్, కూరగాయలుపసుపు ,పూలతోటల రైతులు పాల్గొన్నారు.

# ప్రకృతి సంరక్షణ, ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యం

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

గనుల ప్రభావిత ప్రాంతాల అభివృద్ధిపై మైన్ క్లోజర్ కమిటీ సమీక్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** గనుల ప్రభావిత ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానిక ప్రజలకు మెరుగైన జీవనోపాధి అవకాశాలు పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. శనివారం ఐడీఓసీలో మైన్ క్లోజర్ నిధుల వినియోగంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఎకో టూరిజం అభివృద్ధి, జంతుజాల సంరక్షణ, నీటి వనరుల నిర్వహణకు ప్రాధాన్యతనిస్తూ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పారిశుధ్య కార్యక్రమాలకు మైన్ క్లోజర్ నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఆదేశించారు. చేపటే ప్రతి కార్యక్రమానికి స్పష్టమైన కార్యాచరణ రూపొందించి నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలన్నారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇన్చార్జ్ డిపిఓ శ్రీమాల, సింగరేణి ఆర్‌జి 1, ఆర్‌జి 2, ఆర్‌జి 3 ప్రతినిధులు, జిల్లా ఉపాధి అధికారి రాజశేఖర్, సూపరింటెండెంట్ శ్రీధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త

## నృసింహాలయంలో విజిలెన్స్ ఎస్పీ పూజలు

ధర్మపురి,ప్రభాతవార్త:



లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానాన్ని విజిలెన్స్ సూపరిం టెండెంట్ ఆఫ్ పోలీస్ బస్వా రెడ్డి శని వారం సతీష్ సమేతంగా దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనం అందించారు. దేవస్థానం సూపరిం టెండెంట్ అల్వాల శ్రీనివాస్ స్వామివారి శేష వస్త్రంతో పాటు స్వామివారి చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై (2 )రవీందర్, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త.



ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి తల్లి కట్కం గంగమ్మ శుక్రవారం రాత్రి గుండెపోటుతో మరణించగా,మృతురాలి కుటుంబ సభ్యులను రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. నాగలక్ష్మి తో పాటు ఆమె సోదరులను పరామర్శించి, మరణించిన తమ తల్లి ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి కోరారు.

## కరీంనగర్ జిల్లా పోలీసు సంఘం నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

కరీంనగర్ జిల్లా పోలీసు సంఘం నూతన కార్యవర్గ సభ్యులను కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా సన్మానించారు.పోలీసు సిబ్బంది సంక్షేమమే ధ్యేయంగా నూతనంగా ఏర్పాటైన జిల్లా పోలీసు సంఘం అధ్యక్షుడు ఏ. సతీష్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు శైలజ (పీసీ), ఎం.డి. అష్వల్ (పీసీ) ఇతర కార్యవర్గం కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సీఐ నిరంజన్ రెడ్డి నూతన కార్యవర్గానికి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. పోలీసు శాఖలో రాత్రింబవళ్లు శ్రమిస్తున్న సిబ్బంది సంక్షేమం కోసం ఈ సంఘం నిరంతరం కృషి చేయాలని ఆయన కోరారు. ముఖ్యంగా సిబ్బందికి మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా చూడటం, వారి పిల్లల విద్యాపరమైన సమస్యలను పరిష్కరించడం, ఇతర సంక్షేమ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వంతో సంప్రదించి తగిన పరిష్కారం చూపాలని పిలుపునిచ్చారు. పోలీసు సంఘం చేపటే ప్రతీ సంక్షేమ కార్యక్రమానికి తన పూర్తి సహకారం, మద్దతు ఎల్లప్పుడూ ఉంటాయని సీఐ భరోసా ఇచ్చారు.

అనంతరం కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరూ కలిసి నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.



# కేసుల విచారణలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

❖పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

❖కోర్టు డ్యూటీ, లైజనింగ్ అధికారులతో సమీక్షా సమావేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:





కేసుల దర్యాప్తు, చార్జిషీట్ దాఖలు, కోర్టు విచారణ, సాక్షుల హాజరు వంటి ప్రతి అంశంలోనూ అధికారులు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తెలిపారు. శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ప్రాంగణంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కోర్టు డ్యూటీ, కోర్టు లైజనింగ్ పోలీస్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ నేరస్తులకు శిక్షలు పడడంలో కోర్టు డ్యూటీ, కోర్టు లైజనింగ్ పోలీస్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. చార్జిషీట్ దాఖలుకు ముందే కోర్టు డ్యూటీ అధికారులు కేసు డైరీ ఫైల్‌తో పాటు సంబంధిత పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించాలని సూచించారు. విచారణకు వచ్చే ముఖ్యమైన కేసులను ముందుగానే గుర్తించి, సంబంధిత ఎస్‌హెచ్‌ఓలకు సమాచారం అందిస్తూ, సాక్షు లను ట్రయల్‌కు ముందే సమగ్రంగా బ్రీఫింగ్ చేయాలని తెలిపారు. ఏపీపీలు, పీపీలు, కోర్టు లైజనింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ సాక్షులను విచారణ సమయంలో కోర్టులో హాజరుపరచాలని స్పష్టం చేశారు. సమన్లు, వారెంట్లు, ఇతర వివరాలను ఎప్పటి కప్పుడు సీసీటీఎన్ఎస్‌లో నమోదు చేసి నవీకరించాలని, తీర్పు కాపీలు అందిన వెంటనే వాటిని సిస్టమ్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. కోర్టు రికార్డులు, పోలీస్ స్టేషన్ రికార్డుల్లోని నాన్‌బెయిలబుల్ వారెంట్ల సంఖ్య ఒకే విధంగా ఉండేలా ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని చెప్పారు. సంచలనాత్మక కేసుల విచారణ షెడ్యూల్‌ను ఉన్నతాధికారులకు ముందుగానే తెలియజేయాలని, సాక్షులు, నిందితుల హాజరుకు అవసరమైన చోట ఈ సమన్లు జారీ చేయాలని మేజిస్ట్రేట్లను కోరాలని సూచించారు. ఈసంతకం చేసిన ఎఫ్ఐఆర్‌లను స్వీకరించేలా మేజిస్ట్రేట్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. దర్యాప్తు ప్రారంభం నుంచి తీర్పు వరకు నిర్ణీత కాలపరిమితిని పాటిస్తూ బాధ్యతాయుతంగా పనిచేయాలని, నిందితులకు తప్పనిసరిగా శిక్ష పడేలా పకడ్బందీ సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టాలని తెలిపారు. అవినీతికి తావులేకుండా నిజాయితీ, పారదర్శకతతో పనిచేయాలని స్పష్టం చేశారు. అనంతరం పలు కేసుల్లో నిందితులకు శిక్షలు పడడంలో కీలక పాత్ర పోషించిన కోర్టు డ్యూటీ, లైజనింగ్ సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ కె.శ్రీనివాస్, వర్టికల్ ఇన్‌చార్జి, తాండూర్ సీఐ దేవయ్య, లైజనింగ్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ కిరణ్, సీసీఆర్‌బీ ఇన్స్పెక్టర్లు అనిల్ కుమార్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, ఎస్ఐ వినీత, ఐటీ కోర్ ఎస్ఐ సంతోష్, సీసీ సందీప్, కోర్టు డ్యూటీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం రాజన్న ఆలయ నిర్మాణ పనులు చేపట్టాలి

● కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల బ్యూరో , ఆగస్టు 22, ప్రభాతవార్త



వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (వీ టీఏడీఏ) ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వేములవాడ పట్టణంలో వీటీఏడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి, నిత్యాన్నదాన సత్రం నిర్మాణం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ శనివారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులను ప్రణాళిక ప్రకారం చేపట్టి, వేగవంతంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు జరిగిన పురోగతిని అధికారులను అడిగి జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని, నిర్మాణ ప్రక్రియలో జాప్యం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిత్యాన్నదాన సత్రం నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టాలన్నారు. ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసేందుకు మరింత మంది కూలీల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్ గడువులోగా ప్రణాళిక ప్రకారం వేగవంతంగా పనులు పూర్తి చేసేలా చూడాలని, సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వర్ రెడ్డి, ఎస్ఈ భీమ్లా నాయక్, ఆలయ ఈవో రమాదేవి, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, మోతిలాల్ స్థపతి, సూర్యనారాయణ మూర్తి, తదితరులు ఉన్నారు.

# కార్పొరేషన్‌పై వాచ్‌డాగ్ నిఘా

-అభివృద్ధి పనులు, టౌన్‌ప్లానింగ్‌పై నిఘా

-22ఏ భూముల సమస్యకు త్వరలో పరిష్కారం

-వెలిచాల రాజేందర్‌రావు

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:



కరీంనగర్ నగరపాలక సంస్థలో అవినీతికి అడ్డుకట్ట వేయడంతో పాటు పారదర్శక పాలన అందించేందుకు జెన్ జీ విజిలెన్స్ వాచ్‌డాగ్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు తెలిపారు. 40 నుండి 50 మందితో ఏర్పాటు చేయనున్న కమిటీలో యువ లాయర్లు, ఆర్టీఐ కార్యకర్తలు, ఐటీ ప్రొఫెషనల్స్‌తో పాటు ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న యువతను భాగస్వామ్యం చేస్తామన్నారు. శనివారం కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి, ఇంజనీరింగ్ పనుల వివరాలను ఆర్టీఐ ద్వారా సేకరించి క్షేత్రస్థాయిలో తనిఖీ చేస్తామని చెప్పారు. పనుల మంజూరు, నిధుల కేటాయింపు, టెండర్ విలువ, నాణ్యత, బిల్లుల చెల్లింపులను పరిశీలిస్తామన్నారు. టౌన్‌ప్లానింగ్ అనుమతులు, సాంక్షన్డ్ ప్లాన్లు, నిర్మాణాల్లో డివియేషన్లపైనా ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. ప్రజలు నేరుగా ఫిర్యాదు చేసేలా వాచ్‌డాగ్ సభ్యుల ఫోన్ నంబర్లను ప్రధాన చౌరస్తాల్లో హోర్డింగుల ద్వారా ప్రదర్శిస్తామని, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తామని చెప్పారు. కార్పొరేషన్‌లో 'క్లీనింగ్ ఆపరేషన్' చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలిగించే వ్యవహారాలను గుర్తిస్తామన్నారు.22ఏ సమస్యపై చర్యలురేకుర్తి, విద్యానగర్, కొత్తపల్లి ప్రాంతాల్లో సుమారు వెయ్యి ఎకరాల భూములు 22ఏ జాబితాలో ఉన్నాయని రాజేందర్‌రావు తెలిపారు. సమస్య పరిష్కారంపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ చిత్రా మిశ్రాతో చర్చించామని, సీసీఎల్ఏ స్థాయిలో చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. త్వరలో బాధితులకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న, కాంగ్రెస్ కార్పొరేటర్లు గుమ్మడి రాజకుమార్, భాస్కర్ నాయక్, ఆకుల నందిని ఉదయ్, 22ఏ భూ బాధితుల ఐక్యవేదిక అధ్యక్షుడు పాషా మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బేస్‌లైన్ ఫలితాలతో బడి బలోపేతం

■ వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన

■ ఎఫ్ఎల్ఎన్ సామర్థ్యాలపై దృష్టి

■ రామగుండం, మంథనికి ప్రత్యేక కార్యాచరణ

■ అభ్యసన ప్రమాణాలపై నిరంతర పర్యవేక్షణ

గోదావరిఖని, ప్రభాతవార్త:



బేస్‌లైన్2026 ఫలితాలను ఆధారంగా చేసుకుని విద్యార్థుల అభ్యసన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు పాఠశాలల్లో ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానానికి సంబంధించిన సామర్థ్యాలను పెంచడంపై దృష్టి సారించాలని సూచించారు.రామగుండం, మంథని మండలాల ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో శనివారం కలెక్టర్ ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బేస్‌లైన్2026లో నమోదైన ఫలితాలను మండలాల వారీగా పరిశీలించారు.విద్యార్థుల అభ్యసన స్థాయుల్లో లోపాలను గుర్తించి వాటి పరిష్కారానికి పాఠశాల స్థాయిలోనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేకంగా పునశ్చరణ బోధన అందించాలని ఆదేశించారు. ఉపాధ్యాయుల సహాయక బృందాల ద్వారా విద్యార్థుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని తెలిపారు.విద్యార్థుల నమోదు సంఖ్య ఎక్కువగా ఉన్న రామగుండం, మంథని మండలాల్లో అభ్యసన ప్రమాణాలను పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల స్థాయిని అంచనా వేసి, అవసరమైన వారికి తగిన బోధనా పద్ధతులను అమలు చేయాలని తెలిపారు. విద్యార్థులకు విషయాలను సులభంగా అర్థమయ్యేలా బోధించేందుకు బోధనోపకరణాలను సమర్థంగా వినియోగించాలని సూచించారు. పుస్తకంలోని అంశాలను బోధించడంతోపాటు విద్యార్థి ఏ మేరకు నేర్చుకున్నాడనే అంశాన్ని ఉపాధ్యాయులు నిరంతరం పరిశీలించాలని స్పష్టం చేశారు.సమావేశంలో ఏఎంఓ డా. పి.ఎం. షేక్, డీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రాజకీయ కక్షలు మానుకోవాలి

## కొరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే డా. సంజయ్జగిత్యాల: రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత నిరక్ష్యంగా, దారుణంగా వ్యవహరిస్తుందో ప్రస్తుత నీటి పరిస్థితులే నిదర్శనమని కొరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ‘గుంపు మేస్త్రి కాదు.. తెలంగాణ ముంపు మేస్త్రి’’ అని తీవ్రంగా విమర్శించారు.జగిత్యాల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ ఈసారి వర్షపాతం లోటుగా ఉండే అవకాశం ఉందని, 26 జిల్లాల్లో అతి తక్కువ వర్షపాతం నమోదయ్యే పరిస్థితి ఉందని హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇలాంటి హెచ్చరికలు ఉన్నప్పటికీ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టలేదని విమర్శించారు.గత వానాకాలంలో 1.39 కోట్ల ఎకరాలకు పైగా పంటల సాగు జరగగా, ఈసారి సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిందని అన్నారు. ముఖ్యంగా వరి సాగు కూడా భారీగా తగ్గిందని, రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఇరిగేషన్ శాఖ నివేదికలో గోదావరి, కృష్ణా బేసిన్‌లోని రిజర్వాయర్లలో తాగునీటికి సరిపడా నిల్వలు మాత్రమే ఉన్నాయని, రాబోయే రోజుల్లో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంక్షోభం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్న విషయాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించారు. సాగునీటి అవసరాల కోసం నీటి విడుదల నిలిపివేసి, కనీస నీటిమట్టం చేరుకునే వరకు లిఫ్టలను నడపడం లేదని చెప్పడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు.నీళ్లు వస్తే ఎత్తుకుంటాం అనే విధానం కాదు.. నీళ్లు రాకపోయినా రైతులకు నీరు అందించే ముందస్తు ప్రణాళిక ఉండాలి” అని సంజయ్ స్పష్టం చేశారు.



## పిఆర్సి వెంటనే అమలు చేయాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు,పెన్షనర్లు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 206 సంఘాలతో ఏర్పడిన టీజీఈజేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు!! ప్రకటించిన ఉద్యమ కార్యాచరణపై జగిత్యాల జిల్లా సన్నాహక సమావేశం నిర్వహించారు. జిల్లా టీజీఈ జాక్ చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి,జిల్లా కన్వీనర్ కందుకూరి రవి బాబుల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ సంఘాల నాయకులు పాల్గొని ఉద్యమ ప్రణాళికపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యల సాధనకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దశలవారీ పోరాటాలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు.ప్రధానంగా పీఆర్సీ ని వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపు కోసం నెలకు 2,000 కోట్లు కేటాయించాలని కోరారు.ఎంప్లాయీస్ హెల్త్ కార్డుల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను వెంటనే చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అలాగే జీవో నెం. 25ను సవరించి ఉద్యోగులకు న్యాయం చేయాలని, జీవో నెం.190ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీఎన్జీఓ జిల్లా కార్యదర్శి ఊకంటి అమరేందర్ రెడ్డి,కో చైర్మన్లు ఎండి వకీల్,ఆనంద్ రావు,అమర్నాథ్ రెడ్డి, పెన్షనర్ల సంఘం హరి అశోక్ కుమార్, హన్మంత రెడ్డి,ఎస్టియూ భైరం హరికిరణ్,టిఆర్టిఎఫ్ తుంగూరి సురేష్, శ్రీనివాస్ గౌడ్, కె.రవీందర్,గంగ్యా నర్సయ్య,సాహెద్ బాబు,రవీందర్, రాజేశం,సుగుణాకర్,సంపత్,హరి ప్రసాద్,డా.రాజేందర్ రెడ్డి,అశోక్ రాజు, హరీష్,మహిళా నాయకురాళ్లు శైలజ, శ్రావణి,విజయలక్ష్మి మ్మ,అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన టౌన్ ఎస్ఐ మహేష్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త** జగిత్యాల టౌన్ ఎస్ఐ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మహేష్ ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల పట్టణ 29వ వార్డు నాయకులు అరుముల్ల పవన్ గారి బావ మాజీ కౌన్సిలర్ గుమ్ముల నరసింగం అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.

## కాంట్రాక్ట్ పద్ధతిన వైద్య అధ్యాపక ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రభుత్వ వైద్య కళాశాలలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న 69 వైద్య అధ్యాపక పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం 2027 మార్చి 31 వరకు ఈ నియామకాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. మొత్తం ఖాళీలలో 11 ప్రొఫెసర్,29 అసోసియేట్ ప్రొఫెసర్,29 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఉన్నాయి.అర్హత కలిగిన అభ్యర్థులు ఆగస్టు 24న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 05 గంటల వరకు జగిత్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో జరిగే వాక్‌ఇన్ ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు. ఇంటర్వ్యూకు వచ్చే అభ్యర్థులు తమ విద్యా అర్హతలు,అనుభవం,మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ తదితర అసలు ధ్రువపత్రాలను వెంట తీసుకురావాల్సి ఉంటుంది.అర్హతలు,ఎంపిక విధానం తదితర పూర్తి వివరాల కోసం జిఎంసి జగిత్యాల.కం లేదా జగిత్యాల. తెలంగాణ.జిఓవి.ఇన్ వెబ్‌సైట్లను సందర్శించవచ్చని తెలిపారు.ఈ భర్తీ ద్వారా కళాశాలలో బోధనా సిబ్బంది కొరత తీరి వైద్య విద్యార్థులకు మెరుగైన శిక్షణతో పాటు,ప్రజలకు మెరుగైన ఆసుపత్రి సేవలు అందుతాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## పారిశుధ్య కూలీలతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆత్మీయ పలకరింపు.

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్ లో పారిశుధ్య పనులు చేస్తున్న కూలీలను అటుగాబి వెళుతున్న మాజీ మంత్రి బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి జీవన్ రెడ్డి గారు యువజన నాయకుడు తాటిపర్తి ఎం8 రెడ్డి గారు వాహనం నిలిపి, ఆప్యాయంగా పలుకరించారు.కూలీలు జీవన్ రెడ్డి గారి చేతిలో చేయి వేసి ఆత్మీయంగా మాట్లాడారు.ఈ సందర్భంగా కూలీల సాధక బాధకాలు అడిగి తెలుసుకున్నారు.రోజుకు ఎంత కూలి వస్తుంది.. గిట్టుబాటు అవుతుందా..రోజు ఎక్కడి నుండి వస్తున్నారు? మీ పిల్లలు ఎక్కడ చదువుకుంటున్నారు అంటూ ఆప్యాయంగా వివరాలు తెలుసుకున్నారు. నిత్యం మురికి కాలువలు శుభ్రం చేసేందుకు చల్లల్ నుండి వస్తున్నామని, కూలీ గిట్టుబాటు కావడంలేదని జీవన్ రెడ్డి ఎదుట వాపోయారు.తమ ఇళ్ల నుండి పిల్లలు చదువుకునే బడి దూరంగా ఉందని, నిత్యం ఆటోలో వెళుతున్నారని, ప్రతినెల ఆటో కిరాయి భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.జీవన్ రెడ్డి గారు కూలీలతో మీ ప్రాంతంలోని పాఠశాలను వేరే ప్రాంతానికి మార్చడం జరిగింది కాబట్టి ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ నుండి ట్రాన్స్పోర్ట్ ఆటో చార్జీలు ఇప్పించే విదంగా చొరవ తీసుకుంటానని అన్నారు పిల్లల వివరాలు ఇవ్వాలని, పాఠశాల వెళ్ళేందుకు రవాణా ఛార్జీలు ఇప్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.గతంలో తాను ఒడ్డెర కాలనీ లో ఏర్పాటు చేసిన పాఠశాలను మూసివేశారు.ఒడ్డెర కాలనీ నుండి జాతీయ రహదారి దాటి ఎస్సీ కాలనీ పాఠశాలకు వెళ్లేందుకు సుమారు రెండు కిలోమీటర్లు ఆటోల్లో వెళ్లాల్సి వస్తుంది. నిత్యం ఆటోల్లో వెళ్తుండడంతో నిరుపేదల పై భారం పడుతోంది.గ్రామ సర్పంచ్ జున్ను రాజేందర్ కు ఫోన్ చేసి, విద్యార్థుల వివరాలు జాబితా సిద్ధం చేయాలని తెలిపారు జిల్లా కలెక్టర్ గారికి జిల్లా విద్యాధికారి కి సమర్పించి పిల్లల తల్లిదండ్రుల పైన భారం పడకుండా చొరవ తీసుకుందాం అన్నారుప్రభుత్వపరంగా రవాణా భత్యం పథకం ద్వారా విద్యార్థులకు ఆటో ఛార్జీలు చెల్లించేలా కృషి చేస్తామని కులీలకు భరోసా ఇచ్చారు.

## డబుల్ బెడ్రూం కాలనీ సమస్యలపై మహాధర్నా తోనే దిగివచ్చిన ప్రభుత్వం

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త,



జగిత్యాల నూకపెల్లి అర్బన్ డబుల్ బెడ్రూం కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న 15 ప్రధాన సమస్యల పరిష్కారం కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ జాక్ ఆధ్వర్యంలో మహాధర్న చేయడంతోనే ప్రభుత్వం దిగి వచ్చిందని జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మనల కిషన్ పేర్కొన్నారు. జగిత్యాల ప్రెస్ క్లబ్‌లో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మానాల కిషన్ మాట్లాడుతూ గత 20 రోజుల క్రితం స్థానిక ప్రజలతో కలిసి రాష్ట్ర చైర్మన్ డా. విశారదన్ మహారాజ్ ఆధ్వర్యంలో నూక పెల్లి డబుల్ బెడ్ రూమ్ వద్ద మహాధర్నా నిర్వహించామన్నారు.కాలనీలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలపై జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్పందించకపోవడంతో ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని పేర్కొన్నారుధర్నా ప్రభావంతో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం స్పందించిందని, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తదితరులు కాలనీ సమస్యలపై దృష్టి సారించారని నాయకులు పేర్కొన్నారు. నూకపెల్లి అర్బన్ డబుల్ బెడ్రూం కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం సుమారు రూ.30 కోట్ల నిధులు మంజూరు చేయనున్నట్లు ప్రకటించినట్లు తెలిపారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడం వల్లే ప్రభుత్వ స్థాయిలో స్పందన వచ్చిందని అన్నారు. ఈ నిధుల ప్రకటనను ప్రజా ఉద్యమానికి లభించిన విజయంగా అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఇన్‌చార్జి మ్యడాబోయినీ రాజారాం, శివ మహారాజ్, తిరుపతి, ఉపేంద్ర, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులతో మరింత సులభంగా రేషన్ సేవలు

సర్పంచ్ లు పల్లె ప్రతిమ, కొండవేన దివ్య, తాండ్ర యమున

రామగిరి ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు రేషన్ సేవలు మరింత సులభంగా, పారదర్శకంగా అందనున్నాయని రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పివీరావు, నాగ పెల్లి సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్, జల్లారం గ్రామ సర్పంచ్ తాండ్రయమున శ్రీనివాస్ అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్, నాగ పెల్లి, జల్లారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ లు పల్లె ప్రతిమ, కొండవేన దివ్య, తాండ్ర యమునా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో మొత్తం 940 స్మార్ట్ రేషన్ కార్డులు, నాగ పెల్లి గ్రామపంచాయతీ 870 స్మార్ట్ రేషన్ కార్డ్ లు జల్లారం గ్రామపంచాతీలో 490 స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరైనట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాన్ని అర్హులైన కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు భాద్రపు ప్రవళిక , గాధవేన రమేష్, యాసం సతీష్, జిపిఓ లు వెంకటేశ్వర్లు, శివ, వెంకటేష్ సెక్రటరీ లు గంగుల సంతోష్, స్వప్న, ఎండి నజ్మా,వార్డ్ సభ్యులు పబ్బ స్రవంతి, జక్కుల వద్మ,బత్తిని ప్రశాంత్, పున్నం మని తేజ, నరసయ్య ,చంద్రయ్య, శివ, అజయ్, నాయకులు చందుపట్ల ప్రతాప్ రెడ్డి, రేషన్ డీలర్ లక్ష్మి మ్మ, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, జూల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం, పౌష్టికాహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

సర్పంచ్ పల్లె ప్రతిమ పివీరావు



రామగిరి ప్రభాతవార్త

విద్యార్థుల ఆరోగ్యం, పౌష్టికాహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పివీరావు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శనివారం అల్పాహారంగా ఉచితంగా ఇడ్లీ, సాంబార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ పల్లె ప్రతిమ పివీరావు విద్యార్థులకు స్వయంగా ఇడ్లీ, సాంబార్ అందజేశారు. పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు చదువుపై ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు గ్రామపంచాయతీ తరఫున కృషి చేస్తామని తెలిపారు. ఇప్పటి నుంచి ప్రతిరోజు అల్పాహారం పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం.ఈశ్వరమ్మ, బి. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## డీఅడిక్షన్ కేంద్రాల నిర్వహణకు స్వచ్ఛంద సంస్థల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** 2026..27 ఆర్థిక సంవత్సరానికి జిల్లా డీఅడిక్షన్ కేంద్రాల ఏర్పాటు, నిర్వహణకు అర్హత కలిగిన స్వచ్ఛంద సంస్థల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న జాతీయ మాదకద్రవ్య డిమాండ్ తగ్గింపు కార్యాచరణ పథకం కింద ఈ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని నియంత్రించడం, బాధితులకు చికిత్స, పునరావాసం, అవగాహన కల్పించేందుకు ఎన్జీవోలు ముందుకు రావాలని కోరారు. అర్హత గల సంస్థలు ఈఅనుదాన్ పోర్టల్ ద్వారా నేరుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులు సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఇతర వివరాల కోసం పెద్దపల్లిలోని జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయంలో నేరుగా లేదా 9440852495 ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

## అభివృద్ధి చూసి ఓర్వలేకే మంత్రిపై అసత్యపు ఆరోపణలు

### విమర్శించేటప్పుడు ఆత్మ విమర్శ చేసుకోవాలి

### మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్



**రామగిరి ప్రభాతవార్త** అభివృద్ధి ప్రదాత నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్న మంత్రి శ్రీధర్‌బాబును విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే మధుకు లేదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. శనివారం రామగిరి మండలం బేగంపేట్ ఎక్స్ రోడ్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న పటేల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పుట్ట మధు వ్యాఖ్యలపై తొట్ల తిరుపతి యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.గట్టు వామన్‌రావు దంపతుల హత్యకేసుకు సంబంధించి సీబీఐ విచారణకు హాజరైన పుట్ట మధు కంగుతిన్నారని, తన రాజకీయ ఉనికి కోల్పోతాననే ఫ్రస్టేషన్‌లోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు.వందల కోట్ల రూపాయల నిధులతో శ్రీధర్‌బాబు మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే, ఆ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే పుట్ట మధు మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు.గతంలో ఒక విధంగా మాట్లాడిన పుట్ట మధు.. ఇప్పుడు మళ్లీ మరోలా వ్యవహరిస్తూ తమ నాయకుడిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు.నిరుద్యోగ నిర్మూలనే లక్ష్యంగా రోజుకు 20 గంటలు శ్రమిస్తూ, పరిశ్రమలు, పెట్టుబడులను తెలంగాణకు తీసుకురావడానికి కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబును విమర్శించే స్థాయి, వారికి లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం శ్రీధర్‌బాబు పనితీరును మెచ్చుకుంటుంటే, దానిని జీర్ణించుకోలేక పుట్ట మధు అక్కసు వెళ్లగక్కుతున్నారని ఆరోపించారు.గతంలో ఒక్కసారి అధికారం ఇస్తే మంథని ప్రాంతాన్ని ఇసుక, మట్టి మాఫియాలకు అడ్డాగా మార్చి, హత్యలు, అలజడులతో ప్రాంతాన్ని అల్లకల్లోలం చేసిన ఘనత తమదేనని ఆరోపించారు.40 ఏళ్లుగా కాంగ్రెస్ కుటుంబాన్ని మంథని ప్రజలు ఎందుకు ఆదరిస్తున్నారో తమరు ఆత్మవిమర్శ చేసుకోవాలని ఆయన సూచించారు.శ్రీపాదరావు, శ్రీధర్‌బాబు కుటుంబానికి మంథని ప్రజలు పదేపదే ఎందుకు పట్టం కడుతున్నారో ప్రజల తీర్పే సమాధానమని అన్నారు.ఇకనైనా పద్ధతి మార్చుకుని నోరు అదుపులో పెట్టుకోవాలని, లేదంటే పుట్ట మధు వ్యాఖ్యలకు ప్రజలే తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే, మాజీ జెడ్పీ చైర్మన్ అనే గౌరవ పదవులను కించపరిచేలా మాట్లాడటం మానుకోవాలని సూచించారు.మంథని నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, శ్రీధర్‌బాబు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని కాంగ్రెస్ శ్రేణులంతా ఆయన వెంటే నడుస్తారని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉప అధ్యక్షులు ఎల్లే రామ్మూర్తి, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్,మండల బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్, సుంద్దిల్ల,లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ సత్యనారాయణ గౌడ్ సర్పంచ్ లు చిందం,మహేష్ రొడ్డ మోనిక కుమార్, ఇల్లందుల సంజీవ్, కొండవేణి దివ్య సుధాకర్, కాలేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కాటం సత్యం, మాజీ సర్పంచ్ లు తీగల సమ్మయ్య, ఎరుకల బాబురావు,పెద్దపల్లి జిల్లా యూత్ నాయకుడు గొరై నరేష్ యాదవ్, ఉప సర్పంచ్ కావేటి మల్లేశ్వరి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు జాగరి రజిత, విజకాంగ్రెస్ నాయకులు, మట్ట రాజు,బర్ల శ్రీకాంత్ ,నరేష్ యాదవ్, స్టాలిన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ఉత్సవాలకుఅదనపు కలెక్టర్‌కు ఆహ్వాన పత్రం అందజేత

### రామగిరి ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణ శ్రీ కి ఆది వరహస్వామి ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ శనివారం ఆహ్వాన పత్రం అందజేశారు. ఈనెల 23 నుండి 26వ తేదీ వరకు కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివార స్వామి జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ ఉత్సవాలకు తప్పకుండా హాజరు కావాలని అరుణశ్రీని దామోదర్ కోరగా ఆమె సుముఖంగా స్వామివారి దర్శనానికి తప్పకుండా వస్తానని అన్నారు. ఆయన వెంట ఈవో కొసనకాంతరెడ్డి డైరెక్టర్ చాట్ల రాయమల్లు ఉన్నారు.

## ప్రభుత్వాన్ని ప్రశ్నించడం పౌరుల రాజ్యాంగ హక్కు

### సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నగేష్ డిమాండ్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:**ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, ప్రజా సమస్యలపై నిరసన వ్యక్తం చేయడం పౌరుల హక్కు అని సమతా సైనిక దళ్ (ఎస్ఎస్డీ) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మార్వల్ దుర్గం నగేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ చేసిన దిమాగీ నక్సల్స్ వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలపై ఆందోళన కలిగించేలా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే వారిని, ఉద్యోగాలు కోరే వారిని, ధరల పెరుగుదలపై గళమెత్తే వారిని నక్సల్ మనస్తత్వంతో పోల్చడం సమంజసం కాదన్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా నిరసనకారులను దేశద్రోహులుగా చిత్రీకరించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. ప్రధాని వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి మార్కండేయ కట్జూ స్పందించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రభుత్వ లోపాలను ప్రశ్నించే పౌరులను దిమాగీ నక్సల్స్‌గా అభివర్ణించడం మానుకుని రాజ్యాంగం కల్పించిన హక్కులను గౌరవించాలని డిమాండ్ చేశారు.

## శ్రీ వరలక్ష్మీ వ్రతం సందర్భంగా గొడిసెల రాజేశం గౌడ్ దంపతుల ప్రత్యేక పూజలు

### జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



శ్రీ వరలక్ష్మీ వ్రతం పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ సీనియర్ మంత్రివర్యులు, మాజీ తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గొడిసెల రాజేశం గౌడ్ నివాసంలో శ్రీ వరలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా గొడిసెల రాజేశం గౌడ్ దంపతులు అమ్మవారికి విశేష పూజలు, కుంకుమార్చనలు నిర్వహించి, కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో వ్రతాన్ని ఆచరించారు. అనంతరం వ్రతానికి హాజరైన మహిళలకు సంప్రదాయబద్ధంగా వాయనం, పసుపు, కుంకుమ, ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా గొడిసెల రాజేశం గౌడ్ మాట్లాడుతూ, శ్రీ వరలక్ష్మీ అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రతి ఇంటా సుఖశాంతులు, సౌభాగ్యం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.శ్రీ వరలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, సిరిసంపదలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## మొక్కలను పంపిణీ చేసిన సర్పంచ్ జంగం అంజయ్య

### బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లోని దుండ్ర పల్లి గ్రామంలో పండ్ల మొక్కలను గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ జంగం అంజయ్య ఆధ్వర్యంలో పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జంగమయ్య మాట్లాడుతూ గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత ఉండాలని చెట్టు మనకు జీవనాధారం కనుక అందరూ చెట్లు పెంచాలని పంపిణీ చేసినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గ్రామ పాలకవర్గ సభ్యులు , ప్రజలు పాల్గొన్నారు.

## ప్యాక్స్ చైర్మన్‌ను సన్మానించిన రెడ్డి సంఘం సభ్యులు

### ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఇల్లంతకుంట ప్యాక్స్ చైర్మన్ ఉట్కూరి వెంకటరమణారెడ్డితో పాటు డైరెక్టర్లను శనివారం రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు సన్మానించారు.ఈ సందర్భంగా చైర్మన్ వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ నిరంతరం రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు కంకణాల శ్రీనివాసరెడ్డి,మండల అధ్యక్షుడు గడ్డం రవీందర్ రెడ్డి,చిట్టి కృష్ణారెడ్డి,కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,కంది శ్రీనివాస్ రెడ్డి,కంది రాజిరెడ్డి,కట్ట నరసింహ రెడ్డి, సింగిరెడ్డి ఎల్లారెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.



## అదుపుతప్పి బోల్తా పడ్డ కారు

### -నలుగురికి తీవ్ర గాయాలు

### -మహిళా మృతి





చందుర్తి, ప్రభాతవా చందుర్తి మండలం లింగంపేట గ్రామ శివారులో శనివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ఓ కుటుంబం కారులో చందుర్తి లో నిర్వహించే హల్ది వేడుకలకు వెళ్తుండగా లింగంపేట గ్రామ శివారులో గల పెద్దమ్మ ఆలయ మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి కందకంలోకి దూసుకెళ్లిన సంఘటనలో ఓ మహిళ మృతి చెందగా ముగ్గురు తీవ్రంగా గాయపడగా,ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారు.స్థానికుల కథనం ప్రకారం రుద్రంగి మండల కేంద్రానికి చెందిన షాదుల్లా కుటుంబ సభ్యులు కారులో చందుర్తిలో వివాహ వేడుకలకు వెళ్తున్నారు. లింగంపేట గ్రామ శివారులోని పెద్దమ్మ ఆలయ సమీపంలో గల మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి కందుకంలోకి దూసుకెళ్లింది. ప్రమాదంలో ఓ చిన్నారి తో సహా నలుగురికి తీవ్ర గాయాలవ్వడంతో 108 సహాయంతో వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఈ సంఘటనలో హసీనా (38)అనే మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది.నమీనా, షాదుల్లా, మీనహా,హసీనా,తీవ్రంగా గాయపడ్డారు.నమీనా పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్ లోని ఓ ఆసుపత్రికి తరలించారు.సంఘటన స్థలానికి చేరుకున్న చందుర్తి ఎస్ఐ రమేష్ విచారణ జరుపుతున్నారు,

## ఎరువులు యాప్ లోనే బుక్ చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి దుర్గారాజు



**చందుర్తి : ప్రభాతవార్త** రైతులు ఎరువులను సెంట్రల్ ఫర్టిలైజర్ యాప్ లోని బుక్ చేసుకోవాలని చందుర్తి వ్యవసాయ అధికారి దుర్గారాజు అన్నారు. చందుర్తి రైతు వేదికలో రైతులకు.ఎరువుల డీలర్లు. వ్యవసాయ కళాశాల విద్యార్థులకు సెంట్రల్ ఫెర్టిలైజర్ యాప్ పైన శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి దుర్గారాజు మాట్లాడుతూ రైతులు ఎరువులను స్మార్ట్ ఫోన్లలో సెంట్రల్ ఫెర్టిలైజర్ యాప్ లో బుక్ చేసుకోవాలన్నారు. ఇందుకోసం వ్యవసాయ విస్తీర్ణ అధికారుల సహాయం కూడా పొందవచ్చన్నారు. ఇప్పటినుండి యూరియా. ఇతర ఎరువులు ఈ యాప్ ద్వారానే రైతులకు అందివ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ వి కే వేములవాడ శాస్త్రవేత్త సాయికుమార్. వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రవీణ్, శారద, శ్వేత. వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు,

## జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శిగా ముస్తఫా

### ఇల్లంతకుంట, ప్రభాతవార్త

జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శిగా ఇల్లంతకుంట మండలం జవారిపేట గ్రామానికి చెందిన ముస్తఫా శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు రియాజ్ ఈ విషయాన్ని వెల్లడించారు.ముస్తఫా ఇప్పటివరకు మైనారిటీ సెల్‌లో చురుకుగా పనిచేస్తూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.తనపై నమ్మకంతో ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ముస్తఫా కృతజ్ఞతలు తెలిపారు.మైనారిటీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.సంస్థను బలోపేతం చేసేందుకు నాయకులు,కార్యకర్తలతో కలిసి పనిచేస్తానన్నారు.ముస్తఫా ఎన్నిక పట్ల జవారిపేట గ్రామస్థులు,మైనారిటీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



# నారాయణపూర్ ముంపు గ్రామ ప్రజలపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

అక్కెనపెల్లి కరుణాకర్ మాజీ సర్పంచుల జె ఏ సి రాష్ట్ర అధ్యక్షులు

**బోయిన్‌పల్లి, ప్రభాతవార్త :**



నారాయణపూర్ గ్రామ ప్రజల న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్న వారిపై పోలీసులు అక్రమ కేసులు పెట్టడం, లాఠీచార్జ్ చేయడం సరికాదని మాజీ సర్పంచుల జాక్ రాష్ట్రఅధ్యక్షులు అక్కెనపెల్లి కరుణాకర్ అన్నారు.పోలీసుల లాఠీచార్జ్‌లో షహీనా అనే మహిళ కాలు విరిగిందని, మరో మహిళ స్పృహకోల్పోయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ఆయన పేర్కొన్నారు. నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటిస్తామని గతంలో ఇచ్చిన హామీని ఎమ్మెల్యే సత్యం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజలపై కేసులుపెట్టడం, పోలీసులతో లాఠీచార్జ్ చేయించడం ద్వారా సమస్య పరిష్కారం కాదన్నారు.మా మీద ఎన్ని కేసులు పెట్టినా,జైలుకు పంపినా ప్రజలకోసం పోరాడేందుకు సిద్ధంగా ఉన్నారని, నారాయణపూర్ ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి"అక్కెన పల్లి కరుణాకర్ అన్నారు. ఎమ్మెల్యే సత్యం చొరవ తీసుకుని నారాయణపూర్ ప్రజల ప్రతినిధులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వద్దకు తీసుకెళ్లి సమస్యపరిష్కారానికి కృషి చేయాలని కోరారు.సమస్య పరిష్కారం కాకపోతే కలెక్టరేట్, ముఖ్యమంత్రి నివాసం, ఎమ్మెల్యే నివాసం ముట్టడికి కూడా వెనుకాడబోమని, న్యాయమైన డిమాండ్ నెరవేరే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని నారాయణపూర్ గ్రామ ప్రజల పక్షాన వారి వెంట ఉంటమని హెచ్చరించారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి : కాంగ్రెస్ నేత కేకే మహేందర్‌రెడ్డి

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:**



తంగళ్ళపల్లి మండలం ఓబులాపూర్ గ్రామంలో సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్‌రెడ్డి మహిళా సంఘం భవనానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళల సాధికారతే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పలు సంక్షేమ,స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తుందని అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందనీ పేర్కొన్నారు.మహిళలు ఆర్థికంగా,సామాజికంగా ఎదగాలనే ఉద్దేశంతో స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజల బతుకులు బాగుపడలేదని, పావలా వడ్డీకి సంబంధించిన పైసలను కూడా దోచుకున్నారు అని అన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాల్జేసి రాష్ట్రంపై ఆర్థిక భారం మోపింది అని తెలిపారు.చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లకు బాటలు వేసిన ఘనత దివంగత రాజీవ్ గాంధీ ది అని స్పష్టం చేశారు.గత బిఆర్ఎస్ సర్కార్ అంత్యోదయ కార్డుల విధానానికి స్వస్తి పలికితే, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు అందించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు.అనంతరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత కొత్త రవి గౌడ్ కొడుకు వివాహం ఇటీవల జరుగగా నూతన వదువరులను కేకే మహేందర్‌రెడ్డి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు మునిగేలా రాజు,సర్పంచులు పర్శయ్య,రచన,మోర లక్ష్మీరాజం,మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ నేరెళ్ళ నర్సింగం, ఏపీఎం చంద్రయ్య, ఉపసర్పంచ్ కొత్త సంతోష్,నాయకులు కొత్తరవి,పూర్మని లింగారెడ్డి,లింగాల భూపతి, జూపల్లి రాజేశ్వర్‌రావు, మందాటి తిరుపతి యాదవ్, చరణ్ యాదవ్,పొన్నాల పర్శరాములు,ఇట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కృష్ణ రెడ్డి, వెంకన్న,గుగ్గిళ్ళ భరత్, గానది కిషన్, గట్టు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో దోమల బెడద.. పట్టించుకోని అధికారులు

- ఫాగింగ్ ఊసే లేదు.. నిల్వ నీటిపై చర్యలు కరవు
- మురుగు కాలువల్లో పేరుకుపోతున్న చెత్తాచెదారం
- దోమలతో గ్రామస్థుల అవస్థలు..
- వ్యాధుల భయం పంచాయతీ అధికారులు స్పందించాలని ప్రజల విజ్ఞప్తి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**

వర్షాకాలం కావడంతో పల్లెల్లో దోమల బెడద రోజురోజుకు పెరుగుతోంది. మండలంలోని 35 గ్రామాల్లో దోమల నివారణకు పంచాయతీ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వర్షాలకు వీధుల్లో, ఖాళీ ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండటంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. మురుగు కాలువలు చెత్తాచెదారంతో నిండిపోవడంతో పారిశుద్ధం అధ్వానంగా మారింది.సాయంత్రం వేళ దోమల తీవ్రత మరింత పెరుగుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఇళ్లలో దోమతెరలు, కాయిల్స్ వంటివి వినియోగించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.గ్రామాల్లో ఎక్కడా ఫాగింగ్ నిర్వహించడం లేదని పలువురు పేర్కొంటున్నారు.నిల్వ నీటిలో లార్వా నివారణకు ఆయిల్‌బాల్స్ వేయడం వంటి చర్యలు కూడా కనిపించడం లేదని అంటున్నారు.మురుగు కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం,పారిశుద్ధ్య పనులు చేపట్టడంలోనూ నిరక్ష్యం నెలకొంది. దీంతో దోమల ఉధృతి మరింత పెరుగుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వ్యాధుల భయందోమల బెడదతో మలేరియా,డెంగీ,చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికే పలువురు జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు.వర్షాకాలం ప్రారంభం నుంచే ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. గ్రామాల్లో ఫాగింగ్ యంత్రాలు ఉన్నప్పటికీ వాటిని వినియోగంలోకి తీసుకురావడం లేదని ఆరోపిస్తున్నారు.కొన్ని పంచాయతీల్లో నిధుల కొరత కారణంగా పారిశుద్ధ్య పనులు చేపట్టడం కష్టంగా మారిందని తెలుస్తోంది.అయితే ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు కోరుతున్నారు.చర్యలు చేపట్టాలిమురుగు కాలువలను శుభ్రం చేసి,నిల్వ నీటిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.వారానికోసారి ఖచ్చితంగా డ్రైడే నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచిస్తున్నారు. అవసరమైన చోట్ల బ్లీచింగ్,ఆయిల్‌బాల్స్ వినియోగించాలని కోరుతున్నారు.ప్రతి గ్రామంలో క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి పంచాయతీలకు అవసరమైన నిధులు, మందులు సమకూర్చాలని కోరుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి దోమల నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎస్సీసెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ముస్తాబాద్, ప్రభాతవార్త:**



మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా ఇటీవలే నియమితులైన కాంపెల్లి శ్రీనివాస్ ను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా కాంపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విఫ్ అది శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ జిల్లాఅధ్యక్షులు సంగీతంశ్రీనివాస్,నియోజక వర్గఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పండుగ ప్రదీప్,కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ గూడెం గ్రామశాఖ అధ్యక్షులు సడిమెల బాలయ్య,గంగదారి రమేష్,కొప్పు రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓబులాపూర్ లో కుల సంఘాల భవనాలకు శంకుస్థాపనలు

**మల్యాల,ప్రభాతవార్త:**



మల్యాల మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో నిర్మించ తలపెట్టిన రజక, మాల కమ్యూనిటీ అంబేద్కర్ యువజన భవన నిర్మాణ పనులకు శనివారం కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు, అలాగే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా నిర్మించిన వంటగది భవనాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రారంభించారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఓబులాపూర్ సర్పంచ్ గ్యాదం కుమార్, ఉపసర్పంచ్ పొన్నం మల్లేశం గౌడ్, మాజీ సర్పంచ్లు గుగ్గిల తిరుపతి, బండి రవి గౌడ్, మొండయ్య , మాజీ ఎంపిటిసి రజిత శేఖర్ ,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగరపు తిరుపతి, మల్యాల, నూక పల్లి పోతారం సింగిల్ విండో చైర్మన్లు రామలింగారెడ్డి, సతీష్ రెడ్డి, గంగాధర్, ఫోరమ్ అధ్యక్షులు శ్రీనివాస్, సర్పంచులు ఆదిరెడ్డి, శ్వేత అంజిరెడ్డి, తిరుపతి రెడ్డి, విజయ్, హనుమంతు, ఓబులాపూర్ కు చెందిన నాయకులు గడ్డం నరసింహారెడ్డి బండి శంకర్ గౌడ్, రమేష్, అనిల్, రాజు, రాజన్న ,లోకేష్, జల, మహేష్ రజిత ,అంజయ్య తదితరులు పాల్గొన్నారు .

# ఆశీరెడ్డి పల్లె పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు

**చందుర్తి : ప్రభాతవార్త**



జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని చందుర్తి మండలం ఆశీ రెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మోడల్ రాకెట్‌ను తయారు చేసి ప్రదర్శించారు. అంతరిక్ష విజ్ఞానం, రాకెట్ ప్రయోగాలపై విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సంపతి రమేష్ మాట్లాడుతూ భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సాధించిన విజయాలు, చంద్రయాన్3 విజయంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వివిధ రంగాల్లో ఉపగ్రహాల ఉపయోగాలను వివరించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు పరిశోధన, సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అర్చిత, మోనిక , విద్యార్థులు పాల్గొన్నారు.

# దుండ్ర పల్లి లో పండ్ల మొక్కల పంపిణీ మొక్కలను పంపిణీ

**బోయిన్ పల్లి ప్రభాత వార్త**



బోయిన్ పల్లి మండలం లోని దుండ్ర పల్లి గ్రామంలో పండ్ల మొక్కలను గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ జంగం అంజయ్య ఆధ్వర్యంలో పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జంగమయ్య మాట్లాడుతూ గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత ఉండాలని చెట్టు మనకు జీవనాధారం కనుక అందరూ చెట్లు పెంచాలని పంపిణీ చేసినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గ్రామ పాలకవర్గ సభ్యులు , ప్రజలు పాల్గొన్నారు.

# వేద పండితుడు.. ప్రసాదాచార్యులు అస్తమయం.. జమ్మికుంటలో విషాదం..

## జమ్మికుంట నుండి విలాసాగర్ వరకు చీమల దండులా.. జనం అయ్యా.. మన ఊరి ఇడిచి వెళ్లిపోతున్నావా..?

**జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:**



ఆయన.. జగమెరిగిన బ్రాహ్మణుడు కుల, మతాలకు అతీతుడు.. అన్ని వర్గాల ప్రజలకు పురోహితం చేయడం.. తన కుటుంబాన్ని సాదుకోవడం, సమాజ శ్రేయస్సు కోసం ఆలయాల జీర్ణోద్ధరణ కోసం.. నిజమైన నిరుపేదలకు తనవంతుగా సహకారం చేయడం అంత వరకు మాత్రమే అయనకు తెలుసు.. వేలాది పెళ్లిళ్లు చేసిన, శుభా, అశుభాకార్యక్రమాలు చేసిన ఇచ్చిన కాడికి తీసుకోవడమే.. ఆయన వృత్తి ధర్మం. చేయిచావి అడిగేది లేదు.. ఎవరికి బారం కాకుడదు అనే సామాజిక జీవనం గడిపిన వేద పండితుడు అనారోగ్యంతో శుక్రవారం రాత్రి సముద్రాల ప్రసాదాచార్యులు (45) అస్తమించడం జమ్మికుంట పట్టణంతో పాటు ఆయన స్వగ్రామం విలాసాగర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

**పూర్తి వివరాల్లోకి వెళ్తే..** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన సముద్రాల లోకాచార్యుల పెద్దకుమారుడైన ప్రసాదాచార్యులు తన 7వ యేట నుండి తన తండ్రి వద్ద, మేనమామల వద్ద వేదాలను నేర్చుకుని సుమారు పాతిక మండలాల పరిధిలో జగమెరిగిన బ్రాహ్మణుడిగా వాసికెక్కారు. పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్, ఓదెల, సుల్తానాబాద్ మండలాలతో పాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మొగుళ్లపల్లి, చిట్యాల మండలాల పరిధిలో, ఇటు హుజురాబాద్ పాత తాలూకా పరిధిలో ఈ బ్రాహ్మణుడు సుపరిచితుడు. 20 సంవత్సరాల క్రితం జమ్మికుంట పట్టణానికి వచ్చి పట్టణ ప్రజల సహకారంతో కరీంనగర్ జల్లాలోనే అతిపెద్ద పొడవైన పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం ప్రజల విరాళాలతో నిర్మాణం చేసి ఆలయ ప్రతిష్టగావించారు.పట్టణ నడిఒడ్డున ఉన్న హౌసింగ్ బోర్డు కాలనీలో ఆనాడు ప్రజల రెండు కోట్ల రూపాయల విరాళాలతో నిర్మించిన శ్రీ లక్ష్మిగణపతి శిరిడి సాయిబాబా దేవాలయాలు ఆయన పరోహితంలోనే ఈ ప్రాంతంలో వెలుగు వెలుగుతున్నాయి. ఆయన సోదరునితో పాటు ఆయన మేన అల్లుళ్లు, దగ్గరి బంధువులు సుమారు అరడజన్ మంది బ్రాహ్మణులతో ఈ ప్రాంతంలోని ఆలయాలలో దీప, దూప, నైవేద్యాలను అందిస్తూ ఆరు కుటుంబాలు జీవిస్తున్నాయి. ఇదంత హైందేవ సాంప్రదాయంలోని హిందు ధర్మాన్ని కాపాడడం కోసం ఇంతకాలంగా ప్రసాదాచార్యులు చేసిన కృషి అని, పట్టణ ప్రముఖులు, మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్‌కుమార్, మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, ప్రముఖ వ్యాపారులు బచ్చు వీరలింగం, బచ్చు భాస్కర్, ముక్క శివకుమార్, చంద విశ్వానాథం, ముక్క జితేందర్ గుప్తా, సిరిమల్లె



జయేందర్ గురస్వామిలు ఆవేదన వ్యక్తం చేసారు. అనేక మంది ప్రముఖులు విలాసాగర్ గ్రామానికి వెళ్లి పుష్పాగుచ్చాలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రసాదాచార్యులు అస్తమించారన్న మరణ వార్త జమ్మికుంట పట్టణంతో పాటు పరిసర మండలాల పరిధిలో ఆయన స్వగ్రామం విలాసాగర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఉదయం 6గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు వేలాది మంది ప్రజలు ఆయన కడసారి చూపు కోసం చీమల దండులా విలాసాగర్ వెళ్లి పూలదండలు వేసి నివాళులు అర్పించుకున్నారు. అశేషంగా తరలివచ్చిన ఆ గ్రామ ప్రజలు అయ్యా.. మన ఊరి విడిచి వెళ్లిపోతున్నావా..? మా అందరితో నీబంధం తెగిపోయిందా..? అంటూ కన్నీరు మున్నీరుగా విలపించారు. అనేక ప్రాంతాల నుండి వందల సంఖ్యలో బ్రాహ్మణులు తరలివచ్చారు. జమ్మికుంట పట్టణం నుండి వందల సంఖ్యలో మహిళలు సైతం బ్రాహ్మణుడు కడసారి చూపుకోసం విలాసాగర్ తరలిరావడం ఆయన వృత్తికి ఉన్న గురుతర బాధ్యతను, ఆయన మంచితనాన్ని ప్రజలు గుర్తించారు... గుర్తు చేసుకుంటూనే ఉంటారు.

**2013లో.. ప్రసాదాచార్యులు తెలంగాణపై స్పీచ్‌కు ఫిదా అయిన.. ఈటల**

తెలంగాణ ఉద్యమం ఉర్రుతలు ఊగుతున్న వేళ హుజురాబాద్ శాసనసభ్యునిగా మాజీ మంత్రి ఈటల రాజేందర్ జమ్మికుంటలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ప్రసాదాచార్యులు మాట్లాడిన తెలంగాణ ఆవశ్యకతపై ఆయన మాట్లాడిన తీరు, ఆ భాష, ఆ పదజాలం సబికులను చప్పట్లు కొట్టించడమే కాకుండా ఆయన ఏకదాటిగా మాట్లాడిన భాష తీరుతెన్నులకు ఆనాడు మాజీ మంత్రి ఈటల రాజేందర్ ఫిదా అయ్యారు. ఈ అయ్యాగారు ఎవరు..? ఏ ఆలయంలో పనిచేస్తారు..? అంటూ దగ్గరకు తీసుకుని ఆయన వివరాలను స్వయంగా సేకరించుకున్నారు. ఇలాంటి మేధావులు మనకు అవసరం.. ఆయన పొరాట పటిమతీరు తెలంగాణ రాష్ట్రానికి ఇంతకాలంగా జరిగిన అన్యాయంపై ఆయనకు ఉన్న అవగాహనకు ఈటల రాజేందర్ చేతులెత్తి నమస్కరించారు. అంటే ఈటల రాజేందరే.. పెద్ద వక్త అలాంటిది ఆయన ఎదుట ప్రసాదాచార్యులు మాట్లాడిన తీరు ఎంత గొప్పదో.. జనం నేటికి మర్చిపోలేదు.

# కౌశిక్ రెడ్డి అబద్ధపు ప్రచారాలు మానుకో.....నియోజక వర్గ ఇంచార్జి ప్రణవ్

**వీణవంక, ప్రభాతవార్త:**



హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని కాంగ్రెస్ హుజురాబాద్ నియోజక వర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమములో భాగంగ శనివారం మండలములోని దేశాయి పల్లి లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డబ్బులు బెడ్ రూమ్ ల ఇళ్ళ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధి తో ఉందని,మంత్రులు, ఎమ్మెల్సీలు ,విప్ గా ఉన్నా కూడా చేయలేని పనిని ఇంచార్జిగా చేసి చూపెట్టామని, వాటి మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయించమన్నారు. అబద్దాలు ప్రచారాలు చేయడములో కౌశిక్ రెడ్డి ముందుంటా డని,ఇప్పటికే లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేయడం జరిగిందన్నారు.పేదల మీద చిత్త శుద్ధి ఉంటే ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో లబ్ధిదారులకు ఇండ్లు ఎందుకు పంచలేదో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశాడు.విదేశీ పర్యటనకు ముఖ్యమంత్రిని ఆపడం బిజెపి కుట్ర.. తెలంగాణలో చదువుతున్న విద్యార్థుల విద్యా ప్రమాణాలను



పెంపొందించాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు వెళ్తే దానికి అనుమతి ఇవ్వక పోవడం బిజెపి రాజకీయ కుట్రగా అభివర్ణించారని హుజురాబాద్ నియోజక వర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఆరోపించారు.ముఖ్యమంత్రి హోదాలో విద్యాశాఖ మంత్రిగా అక్కడి విద్యా సంస్థలను సందర్శించి,విద్యార్థులకు ఇప్పుడు అందిస్తున్న విద్యతో పాటు ఇంకా మెరుగైన మౌలిక వసతులు అందించేలా కృషి చేస్తే,తెలంగాణ విద్యా సంస్థ దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తుందని భయముతో ఆపేశారని, ఇది బిజెపి పార్టీకి తగదని హెచ్చరించారు.ఇలాంటి కుట్రకు భయపడేది లేదని,విద్యార్థుల భవిష్యతు కోసం పాటు పడతామని తెలిపారు.ఈ సమావేశములో జిల్లా ప్రధాన కార్యదర్శి వావినీల సత్యనారాయణ,మండల పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి,సీనియర్ నేతలు కర్ర భగవాన్ రెడ్డి, సాహెబ్ హుస్సేన్, గంగాడి తిరుపతి రెడ్డి సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి జడల శ్రీకాంత్,మాజీ సర్పంచులు చిన్నాల ఐలయ్య,వీరయ్య,అనూష సతీష్,డైరెక్టర్ శ్రీపతి రెడ్డి,నేతలు నల్ల కొండాల్ రెడ్డి, మోటము శ్రీనివాస్,నాగిడి రాంరెడ్డి, మేకల రవీందర్ రెడ్డితో తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణతో ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆగదు

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చెట్ పల్లి లక్ష్ మణ్**

**మెట్ పల్లి డివిజన్/ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:**

ప్రజాసంక్షేమమే ఇక ఎమ్మార్పీఎస్, లక్ష్యం ఎస్సీ, వర్గీకరణ సాధించిన అంతమాత్రాన ఎమ్మార్పీఎస్ ఉద్యమం ముగియదని ఇకపై సమాజంలోని మ అణగారిన వర్గాల సంక్షేమ సంక్షేమం వారిసమస్యల పరిష్కారమే ఉద్యమ ప్రధాన లక్ష్యమని ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ,రాష్ట్ర నాయకులు చెట్టు పెళ్లి లక్ష్మణ్ మాదిగ, జిల్లా మాజీ అధ్యక్షులు దుమాల గంగారం మాదిగ లు అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లోని అంబేద్కర్ మాదిగ సంక్షేమ భవన్ లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎంఎస్, నూతన మండల కమిటీ ఎన్నికల సమావేశానికి ముఖ్య అతిథులుగా చెట్టుపెళ్లి లక్ష్మణ్, దుమాల గంగారం మాదిగలు హాజరయ్యారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**



మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో శనివారం లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.గ్రామ సర్పంచ్ నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి పీఏసీఎస్ చైర్మన్ ఊటుకూరి వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.స్మార్ట్ రేషన్ కార్డులతో కుటుంబాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు .ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్డుల ద్వారా రేషన్ సరుకుల పంపిణీలో మరింత పారదర్శకత ఉంటుందన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు,గ్రామ ఉపసర్పంచ్ అవినాష్ పాల్గొన్నారు.లబ్ధిదారులు,గ్రామస్థులు తదితరులు హాజరయ్యారు.

# సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనను అడ్డుకోవడం అమానుషం

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బత్తుల నరేష్**

**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:**



తెలంగాణ విద్యా విధానాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను కేంద్ర విదేశాంగ శాఖ అనుమతి నిరాకరించి అడ్డుకోవడం అత్యంత అమానుషమని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, కౌన్సిలర్ బత్తుల నరేష్ మండిపడ్డారు. శనివారం జువాడి భవన్ లో మాట్లాడుతూ తెలంగాణ విద్యావ్యవస్థ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పోటీపడేలా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి లండన్‌లోని ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీతో చారిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకున్నారని, అక్కడి ప్రతినిధులను రాష్ట్రానికి ఆహ్వానించారని ఆయన గుర్తుచేశారు. అయితే, అంతర్జాతీయ మేటి యూనివర్సిటీలను పరిశీలించేందుకు అమెరికా వెళ్లకుండా సీఎం పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడం తెలంగాణ విద్యా రంగానికి తీరని అన్యాయం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని దళిత, బహుజన విద్యార్థులు ప్రపంచ స్థాయి అత్యున్నత విశ్వవిద్యాలయాల్లో విద్యనభ్యసించి పట్టాలు పొందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఇప్పటికే పలు ప్రముఖ విద్యాసంస్థలకు నిలయమైన హైదరాబాద్‌ను ఖిగ్లోబల్ నాలెడ్జ్ హబ్‌ఖిగా మార్చడమే సీఎం రేవంత్ రెడ్డి ఆశయమని నరేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి జెట్టి లక్ష్ మణ్, మెట్‌పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగిటి రాజేందర్, వంగ వేణు, 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వాల్గొండ అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు.

**మల్లాపూర్ ప్రభాతవార్త:**

మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గ్రామంలో శీలం వఖుల అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో శనివారం సామూహిక శ్రీమంతాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని సుమారు పది మంది గర్భిణులు ఈ కార్యక్రమంలో పాల్గొని, సంప్రదాయబద్ధంగా శ్రీమంతాల వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా గర్భిణులకు పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణ, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే శిశువు ఆరోగ్యకరంగా జన్మించే అవకాశం ఉంటుందని, గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకుంటూ వైద్య సిబ్బంది సూచనలు పాటించాలని సూచించారు.కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సరిత,అలాగే ఏ యన్ ఎం సుశీల,ఆశా కార్యకర్తలు పద్మ, సరితతో పాటు గ్రామస్తులు పాల్గొని గర్భిణులకు శుభాకాంక్షలు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం మరియు పోషణపై నిరంతరం అవగాహన కల్పించడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు.